సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 25 ఆగస్టు 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 305
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం విదియ ఉ.11.38 వరకు, ఉత్తరా తె.3.59 వరకు వర్జ్యం మ.10.12 నుంచి 11.54 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.31 నుంచి 1.22 వరకు తిరిగి మ. 3.04 నుంచి 3.55 వరకు

# త్వరలో 6జీ
# రాబోతోంది

● ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి భారత్ సిద్ధం ● ఇందుకు రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ మా మంత్రం ● ప్రపంచపు 3వ అతిపెద్ద ఆర్థికశక్తిగా మారటం ఖాయం ● 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరణ ● పరిశోధనాభివృద్ధిలో పెట్టుబడులు పెంచాలి ● త్వరలోనే 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎగుమతి ● ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్‌లో మాట్లాడిన ప్రధాని మోడీ


6 లో

*రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ మంత్రంతో ఆర్థిక మందగమనాన్ని అధిగమించేందుకు ప్రపంచానికి సహాయపడగల స్థితిలో భారత్ ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్‌లో మాట్లాడిన మోడీ భారత్ త్వరలో ప్రపంచపు 3వ అతిపెద్ద ఆర్థికశక్తిగా మారి 2047 నాటికి అభివృఎద్ధి చెందిన దేశంగా అవతరించనుందని చెప్పారు. సంస్కరణలు తమ ప్రభుత్వానికి నిబద్ధత, నమ్మకంతో కూడిన విషయమన్న ఆయన దీపావళికి ముందు జీఎస్టీ సంస్కరణలు పూర్తి చేసి ధరలను తగ్గిస్తామన్నారు.*

### ఎయిర్ డ్రాప్ టెస్ట్
## విజయవంతం


6 లో

● పారాచూట్ ఆధారిత వేగాన్ని తగ్గించే వ్యవస్థపై ప్రయోగం ● వ్యోమగాముల సురక్షిత ల్యాండింగ్‌కు ఈ పరీక్ష కీలకం ● ఇస్రో, డీఆర్‌డీఓ, వైమానిక, నౌకాదళాల సమన్వయంతో పరీక్ష

### ఓట్ల చోరీ తరువాత
## అధికార చోరీ


6 లో

● విపక్ష ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చడమే బీజేపీ లక్ష్యం ● అందుకు 130వ రాజ్యాంగ సవరణ బిల్లు ● కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

### అత్యంత సంపన్న సీఎంగా
## చంద్రబాబు నాయుడు

● చివరలో మమతాబెనర్జీ, ఈ ర్యాంకుల గోలేంటి? ● ఏడిఆర్ తాజా నివేదిక పలు విషయాలను వెల్లడి

*ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా తన స్థానాన్ని నిలుపుకున్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.931 కోట్లకు పైగా ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ సీఎం పెమా ఖండు రూ.332 కోట్ల ఆస్తులతో రెండవ స్థానంలో ఉన్నారు.*


6 లో

### అంతరిక్షం నుంచి అందమైన
## భారత్‌ను చూసా

● హిందూ మహాసముద్ర మార్గంలో భారతావని రాత్రి వేళ అద్భుతంగా కనిపించింది ● హైదరాబాద్ సూర్యోదయాన్ని 16 సార్లు వీక్షించా ● యాక్సియం- 4 మిషన్ అనుభూతిని వివరించిన శుభాంశు శుక్లా

*అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత్ చాలా అందంగా కనిపించిందని భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా చెప్పారు. ప్రపంచంలోని ప్రత్యేక స్థానంలో, విశిష్ట ఆకారంలో ఉన్నందు వల్లే మన దేశం అలా కనిపించి ఉండొచ్చన్నారు. తాను భారతీయుడిని అయినందున ఈ మాట చెప్పడం లేదని, ఐఎస్ఎస్‌లోని ఏ వ్యోమగామిని అడిగినా ఈ విషయాన్నే చెబుతారని ఆయన పేర్కొన్నారు.*


6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు
## మంచి ఉదాహరణ

బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి


2 లో

కృత్రిమ మేధస్సు బయోడిజైన్కు మంచి ఉదాహరణ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ లో జరుగుతున్న బయోడిజైన్ ఇన్నవేషన్ సమ్మిట్ 2025 (ఆసియా–పసిఫిక్) సదస్సు కు ఆదివారం నాడు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. దేనినైనా మనం రూపొందిస్తే దాని ప్రయోజనం , పనితీరు, రూపం ప్రాథమిక అంశాలుగా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. దేవుడు గొప్ప డిజైనర్ అని, ప్రకృతి ఉత్తమ గురువు అని సీఎం రేవంత్ అన్నారు. మనం మంచి విద్యార్థులమా లేదా అన్నదే ప్రశ్న అని పేర్కొంటూ లైఫ్ సైన్సెస్లో, వైద్యంలో, ప్రకృతి ఉత్తమ గురువు అని వ్యాఖ్యానించారు.

### యూరియాపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలను
## ఖండిస్తున్నాం

11 ఏళ్ళుగా లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా?


3 లో

రాష్ట్రంలో యూరియా కొరతపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తే వాస్తవాలు దాచి ఉల్టా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

### సురవరం మృతి
## తెలంగాణకు తీరని లోటు



● పేదల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్ రెడ్డి ● సురవరం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన సీఎం రేవంత్

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. మఖ్దూం భవన్‌కు వెళ్లి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు.

## అంతా ఇంతే!




మన ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల్లో మనకు ఏదైనా రహస్య పొత్తు ఉందంటావా

### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో
## నందమూరి బాలకృష్ణ

● 50 ఏళ్లుగా హీరోగా కొనసాగుతున్న నటుడిగా గుర్తింపు ● తండ్రి ఘనతపై కుమార్తె నారా బ్రాహ్మణి హర్షం ● తెరపై ఐకాన్, బయట కరుణామయుడైన నాయకుడంటూ ప్రశంస ● మీరు మా గర్వకారణం అంటూ బ్రాహ్మణి ఎమోషనల్ పోస్ట్


2 లో

*లండన్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే, యుఎస్ఎ, కెనడా, స్విట్జర్లాండ్, ఇండియా మరియు యుఎఇలలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంస్థ, వారి అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవాలలో ఒకదాన్ని నట సింహం నందమూరి బాలకృష్ణకి ప్రదానం చేస్తున్నారు - భారతీయ సినిమాలో అత్యంత ఘనమైన ఆయన వారసత్వం ఇప్పుడు గోల్డ్ ఎడిషన్‌లో నమోదు అవుతుంది.*

## మేము హక్కుదారులం

● స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పార్టీ పరంగా వద్దు - చట్టపరంగా ఇవ్వాలి ● 18 బీసీ సంఘాల సమావేశం డిమాండ్


7 లో

## తెలంగాణలో దొంగ ఓట్లు

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన కామెంట్స్!

కరీంనగర్ జిల్లా మరోసారి రాజకీయ వ్యాఖ్యలతో మార్మోగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తన రెండో విడత జనహిత పాదయాత్ర మన కోసం, మన భవిష్యత్తు కోసం అనే యాత్రను కరీంనగర్ నుంచి ప్రారంభించారు.


2 లో

### సెప్టెంబర్ తొలి వారంలో
## 'స్థానిక' షెడ్యూలు!

● 29న మంత్రివర్గ సమావేశంలో ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకునే వీలు ● కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో మూడు ప్రత్యామ్నాయాలపై చర్చ ● భట్టి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు


2 లో

*స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబరు మొదటి వారంలో షెడ్యూలు వచ్చే అవకాశం ఉంది. ఈ నెల 29న మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి.. అందులో తుది నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించే వీలుంది. దీని ఆధారంగా ఎన్నికల సంఘం సెప్టెంబరు మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి నెలాఖరులోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో మూడు ప్రత్యామ్నాయాలపై చర్చించారు.*



సమయానికి కొలమానం సంవత్సరాలు గడిచిపోవడం కాదు. ఆ కాలంలో మనం ఏం చేశాం! ఏలా ఉన్నాం!ఏం సాధించామన్నది ముఖ్యం.
-మహాత్మా గాంధీజీ



ప్రయత్నం చేసి ఓడిపో ........
కానీ ప్రయత్నం చేయడంలో
మాత్రం ఓడిపోవద్దు
-సుభాష్ చంద్రబోస్



సుఖం దుఃఖమనే కిరీటాన్ని ధరించి మానవుని వద్దకు వస్తుంది. సుఖానికి స్వాగతం చెప్పేవాడు, దుఃఖానికి స్వాగతం చెప్పి తీరాల్సిందే.
భగత్ సింగ్

# కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ

**బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కృత్రిమ మేధస్సు బయోడిజైన్కు మంచి ఉదాహరణ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ లో జరుగుతున్న బయోడిజైన్ ఇన్నవేషన్ సమ్మిట్ 2025 ( ఆసియా-పసిఫిక్ ) సదస్సు కు ఆదివారం నాడు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. దేనినైనా మనం రూపొందిస్తే దాని ప్రయోజనం , పనితీరు, రూపం ప్రాథమిక అంశాలుగా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. దేవుడు గొప్ప డిజైనర్ అని, ప్రకృతి ఉత్తమ గురువు అని సీఎం రేవంత్ అన్నారు. మనం మంచి విద్యార్థులమా లేదా అన్నదే ప్రశ్న అని పేర్కొంటూ లైఫ్ సైన్సెస్లో, వైద్యంలో, ప్రకృతి ఉత్తమ గురువు అని వ్యాఖ్యానించారు. మనం ప్రకృతి నుంచి నేర్చుకుంటే, మనం తప్పు చేయమన్నారు. మానవులు కృత్రిమ మెదడును సృష్టించడానికే సహజ మెదడును ఉపయోగించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 అనే ప్రయాణాన్నితాము ప్రారంభించామని, 2034 నాటికి తెలంగాణను %వి%1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకునేందుకు 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గా మారుస్తాంమనీ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ కు కేంద్రం గా ఉందనీ, తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించడంలో వైద్య పరికరాలు, మెడ్టెక్ కీలకమైనవనీ గుర్తించాలన్నారు. ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్ , మెడ్టెక్ వంటి వి హైదరాబాద్ లో అత్యంత కీలకమైనవనీ, అందు కోసం తయారీ రంగం నుంచి ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను మారుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సుల్తాన్పూర్లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్కు ఏర్పాటు చేశామనీ, ఈ పార్క్ లో పరిశోధన , పరీక్ష, తయారీ కోసం ఉత్తమ మౌలిక సదుపాయాలను అందిస్తున్నామని తెలిపారు. ఇక్కడ 60 కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు పనిచేస్తున్నాయనీ, డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్ర చికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్లో పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. స్థానిక స్టార్టప్లు, ఎంఎస్ఎంఈలు గ్లోబల్ కంపెనీలతో పాటు కలిసి పనిచేస్తున్నాయనీ సీఎం రేవంత్ వివరించారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి నీ, ఏఐజీ హాస్పిటల్ ను సీఎ రేవంత్ రెడ్డి అభినందించారు.

చాలా ఏళ్లుగా మన మేథస్సు ని ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగిస్తున్నామనీ ఇప్పుడు మన ప్రజల మంచి కోసం పనిచేయాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఇందు కోసం అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. ముఖ్యంగా డేటా గోప్యత ను పాటిస్తూనే ఇక్కడ ప్రజల వైద్య సహాయం కోసం అవసరమైన డేటా ను అందజేస్తామనీ సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. అంతే కాకుండా స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యా సంస్థలు, రీసెర్చ్ సెంటర్స్ తో అనుసంధానం చేస్తామనీ అయితే, ప్రస్తుతం ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయనీ సీఎం అభిప్రాయపడ్డారు. పన్నులు, యుద్ధాలు, వాణిజ్య పరమైన అడ్డంకులు వంటివి ఎదురవుతున్నాయనీ ఈ సమయంలో ఆవిష్కరణలు చేయడానికి సరైన వేదిక తెలంగాణ అని సీఎం రేంత్ రెడ్డి అన్నారు. మానవాళి ని మరింత ఆరోగ్యంగా మార్చడానికి మనందరం ప్రయత్నం చేద్దామనీ సీఎం పిలుపు నిచ్చారు.

# సురవరం మృతి తెలంగాణకు తీరని లోటు

- పేదల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్ రెడ్డి
- సురవరం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్రెడ్డి పార్థివ దేహానికి సీఎం రేవంత్రెడ్డి నివాళులర్పించారు. మఖ్దూం భవన్కు వెళ్లి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్రెడ్డి అని అన్నారు. రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత అని గుర్తు చేసుకున్నారు. "విద్యార్థి దశ నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం గర్వకారణం. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్పనేతల్లో ఆయన ఒకరు. అధికారం ఉన్నా.. లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదు. సురవరం కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆయన జ్ఞాపకార్థం ప్రభుత్వం ఏదైనా మంచి కార్యక్రమం చేపడుతుంది. దీనిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ఈ ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టింది. సురవరం సుధాకర్రెడ్డి సేవలను అందరూ స్మరించుకునేలా చేస్తాం" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# సెప్టెంబరు తొలి వారంలో 'స్థానిక' షెడ్యూలు!

- 29న మంత్రివర్గ సమావేశంలో ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకునే వీలు
- కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో మూడు ప్రత్యామ్నాయాలపై చర్చ
- భట్టి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్థానిక సంస్థల ఎన్నికలకు సెప్టెంబరు మొదటి వారంలో షెడ్యూలు వచ్చే అవకాశం ఉంది. ఈ నెల 29న మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి.. అందులో తుది నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించే వీలుంది. దీని ఆధారంగా ఎన్నికల సంఘం సెప్టెంబరు మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి నెలాఖరులోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో మూడు ప్రత్యామ్నాయాలపై చర్చించారు. చివరికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఐదుగురితో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు లేదా తరువాత తెచ్చిన ఆర్డినెన్సుకు రాష్ట్రపతి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఇది జరిగే అవకాశం తక్కువగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించేలా నిర్ణయం తీసుకొని ఎన్నికలకు వెళ్లడం దాదాపు ఖరారైనట్లేనని పార్టీ వర్గాల సమాచారం. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మూడు ప్రత్యామ్నాయాలను ముందుంచినట్లు తెలిసింది. బిల్లుకు, ఆర్డినెన్సుకు ఆమోదం లభించే అవకాశం కనిపించనందున కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించి ఎన్నికలకు వెళ్లడం, రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ ఇచ్చి ఎన్నికలకు వెళ్లడం లేదా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేవరకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేయడం అనే ప్రతిపాదనలు కమిటీ ముందు ఉంచారని... జీఓ ఇస్తే ఎవరు కోర్టుకు వెళ్లినా ఆగిపోయే అవకాశం ఉందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేవరకు ఆగాలంటే స్థానిక సంస్థలకు నిధుల సమస్య, పాలకవర్గాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. దీనిపై మంత్రులు, ముఖ్య నాయకులు తమ అభిప్రాయాలు చెప్పినట్లు తెలిసింది. మంత్రులతో కమిటీని ఏర్పాటు చేయాలని...

ఈ కమిటీ 26లోగా నివేదిక ఇవ్వాలని, ఆ తర్వాత న్యాయ సలహా కూడా తీసుకొని 29న మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి వచ్చారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో మంత్రులు శ్రీధర్బాబు, ఉత్తమ్కుమార్రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్కలను సభ్యులుగా నియమించినట్లు తెలిసింది. 29న మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకొన్న తరువాత... కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకొంటే... ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. ఇప్పటికే ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసుకొని ఉన్నందున మొదటి వారంలో షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో

**బీసీ రిజర్వేషన్లపై మంత్రుల కసరత్తు**



తెలంగాణ బ్యూరో ప్రతినిది : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై మంత్రుల కమిటీ ఆదివారం సాయంత్రం ప్రజాభవన్ లో ప్రత్యేకంగా సమావేశమై కసరత్తు చేసింది . రాష్ట్రంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన చేపట్టామని ఈ విషయంపై ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం కూడా చేశారని తెలిపింది. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఓబీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినట్లు మంత్రుల కమిటీ తెలిపింది. సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వేలో వచ్చిన ఎంపిరికల్ డాటాను శాసనసభలో ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో పెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపామని తెలిపింది.ఆ బిల్లు గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్ళిందని ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద 5 నెలలుగా పెండింగ్ లో ఉందని వివరించింది. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని వివరించింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి న్యాయపరమైన వివాదాలు ఏర్పడకుండా సలహా ఇవ్వాల్సిందిగా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి అభిప్రాయం కోరారనీ ఇదే అంశంపై సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఢిల్లీలో ప్రముఖ న్యాయ కోవిదుల అభిప్రాయం సైతం తీసుకోవాలని మంత్రుల కమిటీ నిర్ణయించిందని పేర్కొంది.ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కమిటీ సభ్యుడైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కి తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

# ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను పరిష్కరిస్తాం

- గత ప్రభుత్వ విధానాల వల్లే ఆర్థిక సమస్యలు.. ఉద్యోగులు అర్థం చేసుకోవాలి
- ఎస్టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభలో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్లే ఆర్థిక సమస్యలు తలెత్తాయని..ఉద్యోగులు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అబిడ్స్లోని స్టాన్లీ స్కూల్లో ఎస్టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పర్వత్ రెడ్డి దంపతులను మంత్రి సీతక్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పర్వత్ రెడ్డి గారు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పటికీ ఉద్యమకారుడిగా కూడా పేరుపొందారని, ఆయన జీవితం ఉపాధ్యాయులందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రంలో తొలి ఉపాధ్యాయ సంఘంగా ఏర్పడిన ఎస్టీయూ ప్రభుత్వ విద్య బలోపేతం కోసం కృషి చేసిందని, ఎందరో మహనీయులు ఈ సంఘం ద్వారా సమాజానికి సేవలందించారని గుర్తుచేశారు. మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడా ఈ సంఘ సదస్సులకు హాజరయ్యారని తెలిపారు. ఎన్నో కష్టాలు ఎదురైనా ఉపాధ్యాయులు..విద్యా సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారని ఆమె అన్నారు. ఉపాధ్యాయ వృత్తి కంటే గొప్ప వృత్తి మరొకటి లేదని, భారతదేశ భవిష్యత్తును నిర్మించే పవిత్ర వృత్తి ఇదేనని సీతక్క పేర్కొన్నారు. పర్వత్ రెడ్డి విద్య బోధనలో ఎప్పుడూ రాజీ పడలేదని, విలువలతో కూడిన విద్యనే అందించారని తెలిపారు. ఆయన పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, సమాజ సేవలో మాత్రం కొనసాగుతారని మంత్రి అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం సీఎం ఇప్పటికే సంఘాలతో సమావేశం అయ్యారని సీతక్క స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల విధానాల కారణంగా ఆర్థిక సమస్యలు తలెత్తాయని, అందువల్ల కొంత ఆలస్యం జరుగుతున్నా సమస్యలను పరిష్కరించడానికి కృషి జరుగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందలేదని, బదిలీలు పదోన్నతులు లేక ఉపాధ్యాయులు నష్టపోయారని, ఆ నష్టాన్ని పూరించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థి, కార్మికులు కర్షకులు కలిసి ఏర్పాటు చేసుకున్న ప్రజా ప్రభుత్వం ఆయా వర్గాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ కోదండరాం తో కలిసి ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. తమ రాష్ట్ర అధ్యక్షుడి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సీతక్కను ఎస్టియుటిఎస్ నాయకులు, టీచర్లు ఘనంగా సన్మానించారు.

# ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్‌కు

**హాజరైన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



సూర్య తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఢిల్లీ అసెంబ్లీ భవనంలో జరిగే రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదివారం నాడు ప్రారంభించారు. 29 రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతో పాటు ఆరు రాష్ట్రాల శాసన మండళ్ల ఛైర్మన్లు, డిప్యూటీ ఛైర్మన్లు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , తెలంగాణ లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, అధికారులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.1925 ఆగస్టు 24న సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ స్పీకర్ గా ఎన్నికైన విఠల్ భాయ్ పటేల్ స్మారకార్థం పోస్టల్ స్టాంప్ ను ఈ సందర్భంగా విడుదల చేసి, దేశంలో శాసనసభల చరిత్రను తెలియజేసే ఎగ్జిబిషను అమిత్ షా ప్రారంభించారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో నందమూరి బాలకృష్ణ పేరు

- భారతీయ సినిమాలో 50 సంవత్సరాలు హీరోగా గుర్తింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లండన్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే, యుఎస్ఏ, కెనడా, స్విట్జర్లాండ్, ఇండియా మరియు యుఎఇలలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంస్థ, వారి అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవాలలో ఒకదాన్ని నట సింహం నందమూరి బాలకృష్ణకి ప్రదానం చేస్తున్నారు – భారతీయ సినిమాలో అత్యంత ఘనమైన ఆయన వారసత్వం ఇప్పుడు గోల్డ్ ఎడిషన్‌లో నమోదు అవుతుంది. ఈ ప్రత్యేక గుర్తింపు బాలకృష్ణ అపూర్వమైన సినిమా జైత్రయాత్ర కి అత్యంత గౌరవప్రదమైన ఘనతగా నిలుస్తుంది – 50 ఘనమైన సంవత్సరాలు ప్రముఖ హీరోగా కొనసాగిన అద్భుతమైన మైలురాయి, ఇది ప్రపంచ సినిమాలో కూడా అత్యంత అరుదైన సంఘటన గా నిలుస్తుంది. తన కెరీర్ అంతటా, బాలకృష్ణ తన తండ్రి, లెజెండరీ నందమూరి తారక రామారావు శాశ్వత వారసత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా, టాలీవుడ్‌లో తన ఆల్ రౌండర్ ప్రతిభతో, శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్ మరియు తన కళపట్ల అవిరామమైన నిబద్ధతతో తనదైన గుర్తింపును సాధించుకున్నారు. ఆయన ప్రయాణం ఉత్సాహం, క్రమశిక్షణ మరియు శాశ్వత కళాత్మకతకు సాక్ష్యం, ఇది అన్నితరాల సినిమా ప్రేమికులను వారికి అభిమాన పాత్రులను చేసింది. అందరు కళాకారులలాగానే, బాలకృష్ణ గారి మార్గంలో అనేక సవాళ్లు ఎదుర్కొన్నారు, కానీ ఆయన స్థిరత్వం, ధైర్యం మరియు విభిన్న పాత్రలతో నిరంతర ప్రయోగాలు ఎప్పటికప్పుడు మారుతున్న పరిశ్రమలో ఆయనను విజేతగా నిలిపాయి. ఆయన గౌరవాల జాబితాకు బాలకృష్ణ గారు గతంలో సినిమా మరియు సమాజానికి చేసిన సేవలకు భారతదేశం యొక్క అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ భూషణ్‌తో సత్కరించబడ్డారు. అంతేకాకుండా, ఆయన విమర్శకులచే ప్రశంసించబడిన మరియు వాణిజ్యపరంగా విజయవంతమైన చిత్రం భగవంత్ కేసరి ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డును గెలుచుకుంది. బాలకృష్ణ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అద్భుతమైన హ్యాట్రిక్ విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించారు, ప్రజల విశ్వాసం మరియు ప్రేమను మరోసారి గెలుచుకున్నారు. ఆయన అవిరామ నిబద్ధత మరియు డైనమిక్ లీడర్‌షిప్‌తో, హిందూపుర్‌ను మార్చడమే కాకుండా దానిని ఆదర్శ నియోజకవర్గంగా రూపొందించారు. అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలలో బెంచ్‌మార్క్‌లను సృష్టించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సిఇఓ సంతోష్ శుక్లా గారు జారీ చేసిన అధికారిక ప్రశంసలో, బాలకృష్ణ గారి ఐదు దశాబ్దాల సినిమా సేవలను మిలియన్ల మందికి స్ఫూర్తిగా ప్రశంసించారు – ఇది భారతీయ సినిమాలో గోల్డెన్ బెంచ్‌మార్క్‌ను స్థాపించిన వారసత్వం. సంప్రదాయాలలో లోతుగా పాతుకుపోయి ఉండి నిరంతరం తనను తాను పునర్నిర్మించుకునే ఆయన సామర్థ్యం, ప్రముఖ నటుడి ప్రయాణాన్ని మాత్రమే కాకుండా తరాలను కలిపే సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. కానీ బాలకృష్ణ గొప్పతనం సిల్వర్ స్క్రీన్‌కు మించి విస్తరించింది. గత 15 సంవత్సరాలుగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్‌గా, ఆయన పబ్లిక్ సర్వీస్‌ను ఒక ఉదాత్త మిషన్‌గా నిరూపించారు – జీవితాలను మార్చడం, ఆశను అందించడం మరియు అత్యంత అవసరమైన వారికి కరుణామయ ఆరోగ్య సేవలు చేరువ చేయడం.. కళాత్మక ప్రతిభ మరియు మానవతావాద లీడర్‌షిప్ యొక్క ఈ అరుదైన కలయిక, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గర్వంగా నిలబడే స్థిరత్వం, అంకితభావం మరియు సామాజిక ఉద్ధరణ యొక్క గొప్పతనాన్ని నిరూపిస్తుంది. నట సింహం నందమూరి బాలకృష్ణ గోల్డ్ ఎడిషన్‌లో చేరిక ఒక గుర్తింపు కంటే ఎక్కువ – ఇది అర్ధ శతాబ్దానికి పైగా స్టార్‌డమ్‌ను పునర్నిర్వచించిన ఐకానిక్ నటుడి ప్రపంచవ్యాప్త ఉత్సవం. ఆయన ఆరోగ్య సేవలు మరియు సామాజిక కారణాలకు చాంపియన్ అయిన కరుణామయ నాయకుడు మరియు తరాలను స్ఫూర్తిపరిచే సాంస్కృతిక రాయబారి. ఈ గౌరవంతో, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అసాధారణ సాధనలలో అద్భుత మైలురాళ్లను మాత్రమే కాకుండా వ్యక్తులను నిజమైన లెజెండ్‌లుగా చేసే మానవ విలువలు మరియు సేవలను గుర్తించే తన మిషన్‌ను బలపరుస్తుంది. భారతీయ సినిమాలో హీరోగా ఆయన అసాధారణ సేవలకు గుర్తింపుగా.. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో బాలకృష్ణ గారి చేరికను ఘనమైన గుర్తింపుగా ఆగస్టు 30వ తేదీన హైదరాబాదులో స్వయంగా బాలకృష్ణ కి అందిస్తున్నారు.

# తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు మళ్లీ అస్వస్థత..

**పర్యవేక్షిస్తున్న ప్రత్యేక వైద్యులు..**



సూర్య తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ అధినేత, మాజీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) శనివారం అస్వస్థతకు గురయ్యారు.. ప్రస్తుతం ఎర్రవల్లి లోని తన ఫాం హౌస్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో హైదరాబాద్ నుంచి ప్రత్యేక వైద్యుల బృందం వెంటనే అక్కడికి చేరుకుంది..విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కేసీఆర్ రక్తంలో చక్కెర (షుగర్), సోడియం స్థాయుల్లో హెచ్చుతగ్గులు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వైద్య బృందం ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.తండ్రి అనారోగ్య వార్త తెలియగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తన కుమారుడు హిమాన్షుతో కలిసి స్వయంగా కారు నడుపుకుంటూ ఫాం హౌస్కు చేరుకున్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఎర్రవల్లికి వచ్చి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసు కున్నారు.ప్రస్తుతం వైద్యుల బృందం ఫాం హౌస్ లోనే ఉండి కేసీఆర్ ఆరోగ్యాన్ని నిరంతరం గమనిస్తోంది. ఆయన ఆరోగ్యం మెరుగు పడకపోతే, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తెలంగాణలో దొంగ ఓట్లు

**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన కామెంట్స్!**



కరీంనగర్ : కరీంనగర్ జిల్లా మరోసారి రాజకీయ వ్యాఖ్యలతో మార్మోగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తన రెండో విడత జనహిత పాదయాత్ర మన కోసం, మన భవిష్యత్తు కోసం అనే యాత్రను కరీంనగర్ నుంచి ప్రారంభించారు. ఈ యాత్రలో పాల్గొన్న ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. ప్రజల మధ్య నేరుగా వెళ్లి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోవడమే తన యాత్ర లక్ష్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా సాధ్యంకాలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోపే ఆ కలను నిజం చేస్తోంది. ప్రజల సంతోషాలను, సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశ్యంతోనే నేను ఈ యాత్ర చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.మహేష్ గౌడ్ తన వ్యాఖ్యల్లో బీజేపీపై ఘాటు విమర్శలు గుప్పించారు. ప్రజల మద్దతు లేకుండా దొంగ ఓట్లతో బీజేపీ అధికారం సాధించింది. తెలంగాణలో కనీసం 8 మంది బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతోనే గెలిచారు. బండి సంజయ్ కూడా దొంగ ఓట్ల వల్లే గెలిచాడు. ఆ ఓట్లు లేకపోతే బీజేపీకి ఒక్క సీటు కూడా రావడం అసాధ్యమని ధ్వజమెత్తారు. ఈ కామెంట్స్ ఇప్పుడు సంచలనంగా మారాయి.అలాగే బీఆర్ఎస్పై కూడా విమర్శలు ఎక్కుపెట్టారు మహేష్ గౌడ్. తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, ఆ పార్టీ మూడు ముక్కలు అయిందన్నారు. నాలుగో ముక్క కోసం ఇంకొకరు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈ సారి బీఆర్ఎస్ను పూర్తిగా తిరస్కరించారు. కులం, మతం పేరుతో ఓట్లు అడుగుతున్న బీజేపీ నాయకులు బిచ్చగాళ్లా తిరుగుతున్నారు. మేము కాంగ్రెస్ పార్టీగా ఎప్పుడూ దేవుడు పేరుతో ఓట్లు అడగం, అడగమని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు.

సంసార కష్టం తెలీని నాయకుడు నరేంద్ర మోడీ. ప్రజల మద్దతుతో కాకుండా, మాయమాటలతో, దొంగనోట్లతో అధికారం లోకి వచ్చాడు. కానీ ఈ సారి పరిస్థితి మారింది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వంద సీట్లకు తగ్గకుండా గెలుస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తప్పా వేరే పార్టీకీ ఛాన్స్ లేదని చెప్పారు.బండి సంజయ్ చేసిన కామెంట్స్ పై మాట్లాడుతూ, బండి సంజయ్ బీసీ సమాజంపై మాట్లాడటానికి జంకుతున్నాడు. రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్ పెండింగ్లో ఉండగా, మౌనం వహిస్తూ ఢిల్లీలో దాక్కున్నాడు. నిజమైన ప్రజానాయకుడు అయితే బీసీ సమస్యలపై గళమెత్తాలి. కానీ తన కుర్చీ కోసం ప్రజలను మోసం చేస్తున్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

జనహిత పాదయాత్రలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ యాత్రలో నేను ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలను వింటాను. డబుల్ బెడ్రూం ఇళ్ళు, సంక్షేమ పథకాలు, రైతుల సమస్యలు, యువతకు ఉపాధి వంటి అన్ని అంశాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుంది.

తెలంగాణకు సమగ్ర అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయం అని తెలిపారు.కరీంనగర్ ప్రజలు పెద్ద ఎత్తున ఆయన పాదయాత్రలో పాల్గొని తమ సమస్యలను పంచుకున్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లలో ఆలస్యం, రోడ్ల సమస్యలు, విద్యుత్ సమస్యలు, ఉపాధి లేకపోవడం వంటి సమస్యలను స్థానికులు మహేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యను జాగ్రత్తగా విన్న మహేష్ గౌడ్ వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మహేష్ గౌడ్ తన ప్రసంగంలో భవిష్యత్తు ప్రణాళికలను కూడా వివరించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, తెలంగాణను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కరీంనగర్లో ప్రారంభమైన ఈ జనహిత పాదయాత్ర జిల్లాలో పలు నియోజకవర్గాల మీదుగా కొనసాగనుంది. ప్రజల మద్దతు స్పష్టంగా కాంగ్రెస్ వైపు మొగ్గుతుందనే విశ్వాసం మహేష్ గౌడ్లో కనిపించింది. తెలంగాణలో మార్పు తప్పనిసరి, ఆ మార్పును కాంగ్రెస్ మాత్రమే తీసుకొస్తుందని ఆయన చివరగా హామీ ఇచ్చారు.



జీవితంలో ధనం నష్టపోతే కొంత కోల్పోయినట్టు.కానీ వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం పోగొట్టుకున్నట్టే!
అటల్ బిహారీ వాజ్పేయి



అన్ని విషయాల గురించి తెలుసుకునేలా చేసేది జ్ఞానం. ఎంతవరకు గుర్తించుకోవాలో, ఎంత వరకు వదిలేయాలో తెలిపేది వివేకం. కానీ వివేకం లేని జ్ఞానం వ్యర్థం.
నెల్సన్ మండేలా



ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో దాని ప్రతిఫలం అంతే తీయగా ఉంటుంది.
- లాల్ బహదూర్ శాస్త్రి

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలుగు సినిమా నిర్మాతలు, దర్శకులు

### ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుందని సీఎం హామీ



సూర్య తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి ని ఆదివారం నాడు తెలుగు సినిమా నిర్మాతలు, దర్శకులు కలిశారు. ఈ మేరకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు సమక్షంలో నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, ,బోయపాటి శ్రీనివాస్,సందీప్ రెడ్డి వంగా,వంశీ పైడిపల్లి,అనిల్ రావిపూడి,వెంకీ కుడుములజెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డివివి దానయ్య, వంశీ, గోపి, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము లు సీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎంరేవంత్ రెడ్డి మాట్లాడుతూ సినిమా పరిశ్రమలో పని వాతావరణం బాగా ఉండాలన్నారు.

సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడుతానని హామీ ఇచ్చారు. పరిశ్రమలోకి కొత్త గా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమ లో వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు.స్కిల్ యూనివర్సిటీ లో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని,తెలంగాణ లో ముఖ్యమైన పరిశ్రమ సినిమా పరిశ్రమ కూడా అని గుర్తు చేశారు. పరిశ్రమ లో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించామనీ .పరిశ్రమ లో నిర్మాతలు,కార్మికుల అంశం లో సంస్కరణలు అవసరం అని తెలిపారు. కార్మికుల విషయం లో నిర్మాతలు మానవత్వం తో వ్యవహరించాలనీ,నిర్మాతలు, కార్మికులు,ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని సీఎం సూచించారు. సినీ కార్మికులను, నిర్మాతలను కూడా తమ ప్రభుత్వం కాపాడుకుంటుందన్నారు.

సినిమా పరిశ్రమ కు మానిటరింగ్ అవసరం అని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రాసుకుందామని, పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించదని తెలిపారు. అందరూ చట్ట పరిధి లో పని చేయాల్సిందే నన్నారు. పరిశ్రమ విషయంలో తాను న్యూట్రల్ గా ఉంటానన్నారు.

హైదరాబాద్ లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోందనీ, తెలుగు సినిమా ల చిత్రీకరణ ఎక్కువ గా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలని సినీ నిర్మాతలు, దర్శకులకు సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమ ను ఉంచడమే నా ధ్యేయం అని భరోసా ఇచ్చారు.

# యూరియా పక్కదారిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

### మంత్రి తుమ్మల

### 11ఏళ్ళుగా లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా?

సూర్య తెలంగాణ ప్రతినిధి : రాష్ట్రంలో యూరియా కొరత పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తే వాస్తవాలు దాచి ఉల్టా రాష్ట్ర ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.కేంద్ర మంత్రి గా ఉన్న కిషన్ రెడ్డి గారికి యూరియా సరఫరా లో జియో పాలిటిక్స్ రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడం వల్ల యూరియా ఇంపోర్ట్ డిమాండ్ కు తగ్గ స్థాయిలో లేదని కిషన్ రెడ్డి ఓ పక్క చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనంగా నిలుస్తున్నాయని మంత్రి తుమ్మల అన్నారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్ కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరత పై వాస్తవాలు దాచి ,కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా యూరియా కొరత నెలకొంటే మీరు రాష్ట్ర ప్రభుత్వం పై బురద జల్లేలా వ్యాఖ్యలు చేయడం మీ స్థాయికి తగినట్లు లేదని మంత్రి తుమ్మల హితవు పలికారు.తెలంగాణ ప్రజానీకం మీకు ఓట్లు వేసి గెలిపించారు అందువల్లే మీరు కేంద్ర మంత్రి అయ్యారు.తెలంగాణ రైతాంగం యూరియా కష్టాలు తీరేలా కేంద్ర మంత్రిగా మీరు చొరవ తీసుకుని యూరియా సరఫరా చేయించండి అదనంగా యూరియా సరఫరా చేస్తే రైతాంగం పక్షాన కృతజ్ఞతలు తెలుపుతాం. అలా చేయకుండా కేంద్ర ప్రభుత్వం అలసత్వం వల్ల ఏర్పడిన యూరియా కొరత పై వాస్తవాలు దాచి రాజకీయ ఆరోపణలు చేయడం తగునా అని మంత్రి తుమ్మల ప్రశ్నించారు.యూరియా కొరత పై మంత్రులు పదే పదే చెప్పడం వల్లే రైతులు ముందే కొనుక్కునే ప్రయత్నం చేస్తున్నారన్న కిషన్ రెడ్డి వ్యాఖ్యలు బురద జల్లేలా ఉన్నాయని,యూరియా సరఫరాలో జాప్యం ఇంపోర్ట్ లేకపోవడం దేశీయంగా ఉత్పత్తి లేకపోవడం వల్లేనన్న వాస్తవాలు మా మంత్రులు రైతాంగం కు వివరిస్తుంటే మంత్రులు పై అభాండాలు వేయడాన్ని మంత్రి తుమ్మల తీవ్రంగా ఆక్షేపించారు. కిషన్ రెడ్డి గారు మీకు తెలియంది కాదు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇది మూడో పంటకాలం.గత ఏడాదిన్నర కాలంలో యూరియా కోసం రైతులు యెప్పుడు ఆందోళన చెందలేదు.ఈ దఫా ఎందుకు ఆందోళన చెందుతున్నారు అంటే కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయక పోవడం వల్లే కదా, వాస్తవాలు అలా ఉంటే మీరు వాస్తవాలు దాచి రాజకీయ ఆరోపణలు చేయడం తగునా.కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఈ వానాకాలం సాగుకు 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపులు చేశారు. ఆగస్ట్ 31 నాటికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలి కానీ ఇప్పటివరకు 5.66 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా అయింది.ఇంకా 2.64 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అవ్వలేదు.దాంతో తెలంగాణలో యూరియా కొరత నెలకొంది.ఆగస్ట్ లో యూరియా వినియోగం ఎక్కువగా ఉండటం వల్ల రైతులు ఆందోళనగా ఉన్నారు.



**కిషన్ రెడ్డ్ గారు ఈ వ్స్తవ్లు పై ఏం సమాధానం చెబుత్ారు.**

కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా లో వైఫల్యం చెందితే ఆ నెపం ఒప్పుకోకుండా వాస్తవాలు దాచి రాష్ట్ర ప్రభుత్వం పై రాజకీయ ఆరోపణలు చేయడం మీ పరపతి తగ్గేలా ఉందన్నారు. కేంద్ర మంత్రి హోదాలో బాధ్యతగా మీరు ప్రకటించిన యాభై వేల టన్నుల యూరియా తక్షణమే సరఫరా అయ్యేలా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతాంగం పక్షాన విజ్ఞప్తి చేశారు.

# వీరిది ప్రభుత్వ హత్యే

● తిట్టుడు బంద్ జేసి.. పాలన చెయ్

● తిమ్మాపూర్ డెంగ్యూ మరణాలపై హరీష్ రావు ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో డెంగ్యూ జర్వంతో చనిపోయిన మహేష్ (35), శ్రవణ్ కుమార్ (15) అనే యువకుల కుటుంబాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిమ్మాపూర్ గ్రామంలో 40 నుండి 50 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైరల్ ఫీవర్ చికిత్స కోసం వెళ్లినా ప్రయోజనం లేక.. గ్రామ ప్రజలు ప్రైవేటు వైద్యం కోసం అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో స్పెషల్ డ్రైవ్ పెట్టామని.. ఇప్పుడు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోయిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యం లోపించి గ్రామాలన్నీ పడకేశాయని.. తిమ్మాపూర్లో ఇద్దరు యువకులు డెంగ్యూతో మృత్యువాత పడటానికి రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమే కారణమని ఫైర్ అయ్యారు. ఓ పక్క పారిశుద్ధ్య సమస్యల కారణంగా ప్రజలు డెంగ్యూతో మంచాలెక్కుతున్నారు. తిమ్మాపూర్లో ఇద్దరు యువకులు చికిత్స దొరక్క అన్యాయంగా చనిపోయారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే. మరో పక్క గ్రామపంచాయితీల్లో నిధుల్లేక సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు పెట్టి అప్పుల పాలయ్యారు. సమ్మె నోటీసులు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.అసలు మీరేం పాలన చేస్తున్నారు.. ఎంత సేపు ప్రతిపక్ష నాయకులపై పడి ఏడవడం.. కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టడం తప్ప అని.. రేవంత్ సర్కార్ పై సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బార్లలో మందులు ఫుల్ అని.. ఆస్పత్రుల్లో మందుల్ నిల్ అని మండిపడ్డారు. ఎంతసేపూ వైన్స్, బార్లు పెడతా అంటుంటారే తప్ప ఒక బస్తా యూరియా మాత్రం ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఊర్లకు యూరియా లారీలు వచ్చాయి. 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా గజ్వేల్ రేక్ పాయింట్లో పెట్టాం. కానీ, రేవంత్ హయాంలో ఒక్క యూరియా బస్తా దొరికితే లాటరీ దొరికిన పరిస్థితి. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్లో కూర్చుని నీతులు చెప్పడం మానుకోవాలి. తిట్టుడు బంద్ జేసి పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు హితవు పలికారు.

# తొలిసారి మహిళా పోలీస్ సదస్సు నిర్వహణ

● 'మహిళా పోలీస్' అనే పదాన్ని తొలగించాలని నిర్ణయం ● పురుషులతో సమానంగా పోలీసుగా గుర్తింపునకు తీర్మానం

● అల్లర్ల నిరోధక ఉదంతాల్లోనూ విధులు నిర్వర్తించేలా మహిళా పోలీసులకు ప్రత్యేక శిక్షణ

హైదరాబాద్ : పోలీస్శాఖలో దశల వారీగా అన్ని ర్యాంకుల్లో 'మహిళా పోలీస్' అనే పదాన్ని తొలగించి పురుషులతో సమానంగా 'పోలీస్' గానే పరిగణించాలని కోరుతూ రాష్ట్రంలో తొలిసారి నిర్వహించిన మహిళా పోలీస్ సదస్సులో తీర్మానించారు. రాష్ట్ర పోలీస్ అకాడమీలో ఈ నెల 20 నుంచి 22 వరకు ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. మహిళా పోలీసులుక కీలకమైన ట్రాఫిక్ విధులను కేటాయించడంతో పాటు అన్ని శిక్షణ మాడ్యూళ్లలో 10% ప్రాతినిధ్యం పెంచాలని, ప్రతి యూనిట్ లేదా జోన్లో మహిళాయేతర పోలీస్ స్టేషన్లలోనూ ఎస్హెచ్వోలుగా నియమించాలని కోరుతూ తీర్మానాలను ఆమోదించారు.తెలంగాణ పోలీస్శాఖలో గత సంవత్సరం నవంబరులో 2,338 మంది మహిళా పోలీసులు చేరారు. అయినప్పటికీ మొత్తం పోలీసులలో 8.6% మంది మాత్రమే మహిళలు ఉన్నారు. ఈ శాతాన్ని పెంచాల్సిన అవసరముందని సదస్సు అభిప్రాయపడింది. గేమ్ ఛేంజర్గా ఉన్న 'షీ' బృందాలు 66,617 పిటిషన్లను పరిశీలించాయి. 6,319 ఎఫ్ఐఆర్లు నమోదు చేసి వేధింపుల కేసుల్లో 15,343 మందికి కౌన్సెలింగ్ ఇచ్చాయని వక్తలు వెల్లడించారు. షీ టీంలు పనిచేస్తున్న ప్రాంతాల్లో వేధింపుల కేసులు 85% మేర తగ్గాయని పేర్కొన్నారు.

**సదస్సులో తీర్మ్ానాలు :**

మహిళా పోలీసులకు ప్రత్యేక శిక్షణ : మాదకద్రవ్యాలు, అల్లర్ల నిరోధక ఉదంతాల్లోనూ విధులు నిర్వర్తించేలా మహిళా ఏఎస్ఐలు, హెడ్కానిస్టేబుళ్లకు శిక్షణ అందించాలి. రాష్ట్ర వ్యాప్తంగా లింగ సున్నితత్వంపై శిక్షణ నిర్వహించాలి. లింగ సమానత్వాన్ని అంచనా వేసేందుకు 1 లేదా 2 సంవత్సరాలకు ఒకసారైనా ఆడిట్ నిర్వహించాలి.లైంగిక వేధింపుల ఫిర్యాదులకు : పని ప్రదేశాల్లో వేధింపుల నిరోధక (పోష్) చట్టానికి సంబంధించి అంతర్గత కమిటీల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలి. ఫిర్యాదుల కోసం టోల్ఫ్రీ, హెల్ప్లైన్, షీ బాక్సు, జిల్లాల స్థాయిలో వాట్సప్ గ్రూప్లు ఏర్పాటు చేయాలి. లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రధాన కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో సెల్ ఏర్పాటు చేయాలి.పని వేళల్లో గంటపాటు మినహాయింపు : గృహనిర్వహణ బాధ్యతల దృష్ట్యా పోలీస్శాఖలోని అన్ని సర్వీసుల్లోని మహిళా సిబ్బందికి పని వేళల్లో గంటపాటు మినహాయింపు ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న 90 రోజుల చైల్డ్కేర్ సెలవుల్ని 18 ఏళ్ల వరకు కాకుండా 21 సంవత్సరాల వరకు వినియోగించుకునే వెసులుబాటు కల్పించాలి.ప్రత్యేక విశ్రాంతి గదులు : ప్రతి స్టేషన్లో హహిళా అధికారులకు ప్రత్యేక విశ్రాంతి గదులతో పాటు రెండు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కేటాయించాలి. పిల్లలు ఉన్న మహిళా అధికారుల కోసం స్థానిక డేకేర్ సెంటర్లతో భాగస్వామ్యాల్ని ఏర్పరచాలి. మొబైల్ విశ్రాంతి గదుల వ్యాన్లు సహా అన్ని పని ప్రదేశాల్లో శానిటరీ నాప్కిన్ వెండింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలి. ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్, సాయుధ శిక్షణ ఇవ్వాలి. 40 ఏళ్లు పైబడిన మహిళలకు వార్షిక ఆరోగ్య పరీక్షల్లో మమోగ్రామ్, పాప్స్మియర్, బోన్ డెన్సిటీ పరీక్షలు చేయాలి. మహిళా అధికారుల క్షేత్రస్థాయి భద్రత కోసం ప్రామాణిక కార్యాచరణ విధానాలు (ఎస్వోపీ) రూపొందించాలి.ఏకరీతి నమూనా మార్గదర్శకాలు అమలు : తమిళనాడు తరహాలో వస్త్రధారణ, మేకప్, ఉపకరణాలు, నేమ్ ప్లేట్ స్పెసిఫికేషన్లతో కూడిన ఏకరీతి నమూనా మార్గదర్శకాలను అమలు చేయాలి. సాయుధ రిజర్వ్, సివిల్ సిబ్బంది కోసం పోలీస్ ప్రధాన కార్యాలంలో ఆరోగ్యకరమైన క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురావాలి. మహిళలకు వారాంతపు సెలవులతో పాటు రాత్రి పూట విధులు నిర్విహిస్తే మరుసటి రోజు సెలవు ఇవ్వాలి.

### ఇంద్రవెల్లి గడ్డపై సీఎం మోసపూరిత హామీలిచ్చారు

### సీఎం రేవంత్ రెడ్డిపై జోగు రామన్న ఫైర్



ఆదిలాబాద్: ఇంద్రవెల్లి ఔన్నత్యం తెలియకుండానే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ గడ్డను ఎన్నికల సభగా మార్చి రాష్ట్ర ప్రజలకు అనేక మోసపూరిత హామీలు ఇచ్చారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న. అక్కడ ఇచ్చిన ప్రతి హామీని పూర్తి చేయకుంటే తగిన మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలియజేసారు.ఆదిలాబాద్ రూరల్ వారి అంకోలి, తంతోలి లింగుగూడ గ్రామాలలో వరదలతో నష్టపోయి పంట పొలాలలో నిరాశ్రయులై బాధపడుతున్న రైతులను జోగు రామన్న ఆదివారం నాడు పరామర్శించారు. అశోక్ రైతులు గంజి గన్న, మల్లేష్ వినోద్ వెంకన్న గంగన్నల పంట పొలాలను సందర్శించి పంట దెబ్బతిన్న విధానాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందించే దిశగా కృషి చేస్తామన్నారు.అనంతరం మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. ఇంద్రవెల్లి గడ్డను ఎన్నికల ప్రచారంగా మార్చి ప్రజలకు ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇంద్రవెల్లి సభలో రైతులకు ప్రీమియం కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టుకుంటుందని చెప్పి నేడు చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. రైతులకు ఎదురైన ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాల్సిన స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ.. ఇద్దరు సైతం ప్రశ్నించకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

# హైదరాబాద్లో మారథాన్ల సందడి

● ఆగస్టు నుంచి జనవరి దాకా ప్రతి వారం ఎక్కడో ఒక చోట పరుగుల ప్రవాహం

● దేశంలోనే రెండో అతి పెద్ద మారథాన్ ఈవెంట్గా గుర్తింపు

న్యూఢిల్లీ : సెలవు రోజు. అందులోనూ ఆదివారం. ఈ కారణంగా నగరంలోని వారంతా ఆలస్యంగా నిద్రలేస్తారు. నగర జీవనశైలికి అలవాటు పడి శారీరక శ్రమ లేకుండా ఉంటున్నారు. అయితే ఈ బద్ధకాన్ని పోగొట్టేందుకు, శారీరకంగా ఫిట్గా ఉండేందుకు మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు ప్రజల్లో సామాజిక అంశాలపై అవగాహన పెంచేందుకు వైద్యుల దగ్గర్నుంచి, స్వచ్ఛంద సంస్థల వరకు పరుగో పరుగు అంటున్నాయి.నగరంలో ఆగస్టు నుంచి జనవరి దాకా ప్రతి వారం ఎక్కడో ఒక చోట పరుగుల ప్రవాహం కొనసాగుతూ ఉంటుంది. 5కే, 10కే, హాఫ్ మారతాన్, ఫుల్ మారథాన్లలో నగరవాసులు హుషారుగా పాలు పంచుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా పరుగులో పాల్గొనేందుకు హైదరాబాద్ నగరానికి వస్తున్నారు. ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరిగింది. దీంతో నగరంలో పరుగెత్తే మహిళల భాగస్వామ్యమూ ఎక్కువైంది.దేశంలో రెండో అతిపెద్దదిగా గుర్తింపు : దేశంలోని ప్రముఖ నగరాల్లో వరుసగా మారథాన్లు జరుగుతుంటాయి. 5 నుంచి 10 కిలోమీటర్లతో పాటు 21.1 కి.మీ. హాఫ్ మారథాన్, 42.2 కి.మీ. ఫుల్ మారథాన్లు ఇందులో ఉంటాయి. ఈ ఆదివారం దేశంలోనే రెండో అతి పెద్ద మారథాన్ ఈవెంట్గా గుర్తింపు పొందిన హైదరాబాద్ మారథాన్ జరగబోతుంది. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీలో 7 వేల మంది సభ్యులు ఉన్నారు. 40 గ్రూపులు ఉన్నాయి.ఫిట్గా, జబ్బులకు దూరంగా : నగరంలో ఎక్కువ మంది గంటల కొద్దీ కూర్చొని పని చేయడంతో శారీరక శ్రమ తగ్గింది. తీసుకునే ఆహారం పెరిగింది. అవసరానికి మించి క్యాలరీలు శరీరంలోనికి చేరుతున్నాయి. కానీ దానికి తగిన శారీరక శ్రమ లేకుండా పోయింది. దీంతో ఊబకాయంతో పాటు పలు రకాల జీవనశైలి వ్యాధుల బారిన పడుతున్నారు. పరుగుతో జీవనశైలి జబ్బుల నుంచి దూరంగా, ఫిట్గా ఉండొచ్చని వైద్యులు చెబుతున్నారు. అన్నింటికీ మించి మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇప్పటికీ పరుగు మొదలు పెట్టని వారు రాబోయే వారాల్లో వచ్చే పరుగు వేడుకల్లో పాల్గొని ఆరోగ్యకరమైన అలవాటుకు నాంది పలకవచ్చు.ఒక్కసారి అలవాటైతే వెనక్కి తగ్గరు : క్యాన్సర్ వంటి రోగాలు భయపెడుతున్న నేటి కాలంలో చురుకైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ప్రధానమని మారథానర్ సర్టిఫైడ్ పర్సనల్ ట్రైనర్ సయిదా అబ్రార్ అన్నారు. దీనికోసం పరుగు సులువైన మార్గమని ఆయన పేర్కొన్నారు. జిమ్ సభ్యత్వాలు, ఫ్యాన్సీ ఎక్విప్మెంట్లు అవసరం లేదని తెలిపారు. దీనికి సంకల్పం ఉంటే చాలని అన్నారు. పరుగుతో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. పరుగు హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుందని, ఒక్కసారి ఇది అలవాటైతే వెనక్కి తగ్గరని ఆయన అన్నారు."క్యాన్సర్ వంటి రోగాలు భయపెడుతున్న తరుణంలో చురకైన జీవనశైలిని అలవర్చుకోవడం ప్రధానం. అందుకు పరుగు సులువైన మార్గం. జిమ్ సభ్యత్వాలు, ఫ్యాన్సీ ఎక్విప్మెంట్లు అవసరం లేదు. సంకల్పం ఉంటే చాలు. పరుగుతో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది. ఒకసారి పరుగు అలవాటైతే వెనక్కి తగ్గరు." అని సర్టిఫైడ్ పర్సనల్ ట్రైనర్ సయిదా అబ్రార్, మారథానర్, అన్నారు.



# కాంగ్రెస్ రెండోదశ జనహిత యాత్ర..



చొప్పదండి: కరీనంగర్ జిల్లా చొప్పదండిలో కాంగ్రెస్ రెండోదశ జనహిత యాత్ర కొనసాగుతోంది. ఆదివారం గంగాధర మండలం ఉప్పరమల్యాల నుంచి మధురానగర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పాదయాత్రలో పాల్గొన్నారు.

# చిన్నారుల అరచేతిలో డిజిటల్ పాఠాలు

● దీక్ష యాప్తో విద్యాశాఖ వినూత్న ప్రయోగం

● ఎల్కేజీ నుంచి ఇంటర్ విద్యార్థులకు మేలుకలిగే అవకాశం




హైదరాబాద్ : డిజిటల్ రంగంలో దూసుకెళ్తున్న తెలంగాణ విద్యాశాఖ విద్యార్థులకు సులభతర బోధనలో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తోంది. వివిధ తరగతుల విద్యార్థులకు పాఠ్యాంశాలను పూర్తిగా డిజిటల్ రూపంలో ప్రభావవంతంగా బోధించాలన్న లక్ష్యంతో దీక్ష పేరిట ప్రత్యేక యాప్నకు రూపకల్పన చేసింది. విద్యాశాఖ ఈ యాప్లో 1 నుంచి 12 తరగతుల వరకు వివిధ భాషల్లో క్యూఆర్ కోడ్ లెసన్లు అందుబాటులోకి తీసుకొచ్చింది.దీక్ష యాప్ చక్కగా చదువు మెండుగా : దీని ద్వారా విద్యార్థులు అరచేతిలో పట్టుకున్న ఫోన్లో కోరిన మరుక్షణమే అవసరమైన పాఠాలను వినొచ్చు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం కాకున్నా, వివిధ కారణాలతో స్కూలుకు వెళ్లకున్నా విద్యార్థులు ఆ పాఠాలను వినేందుకు దీక్ష యాప్ చక్కగా ఉపయోగపడుతుంది. మొబైల్ ఫోన్, టీవీ, ట్యాబ్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లోనూ పాఠాలు వినొచ్చు చూడొచ్చు. అదేలాగో చూసేద్దామా!కోడ్ స్కాన్ చేసి : పాఠ్యపుస్తకంలో మొదటి పేజీ పైనే కాకుండా ప్రతి పాఠానికి ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. మొబైల్ ఫోన్తో ఆ కోడ్పై స్కాన్ చేయగానే పాఠ్యాంశాలు కనిపిస్తాయి. వీటిని వీడియో రూపంలో కూడా మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ కూడా చేసుకోవచ్చు. ఆడియో, వీడియో, అసైన్మెంట్ సౌకర్యాలు, క్విజ్, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆడియో పాఠాలు, డిక్షనరీలో సుమారు 10 వేల పదాలు అందుబాటులో ఉన్నాయి."దీక్ష యాప్లోని పాఠాలు విద్యార్థులకు తరగతి గదిలో ప్రత్యక్షంగా విన్న అనుభూతిని కలిగిస్తాయి. విద్యార్థులు చదివిన, విన్న అంశాల కంటే చూసిన వాటినే ఎక్కువగా గుర్తుంచుకునే అవకాశం ఉంటుంది. దీన్ని విరివిగా వినియోగించుకుని పాఠాలు వినేలా తల్లిదండ్రులు విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలి" అని జుక్కల్ ఎంఈవో, తిరుపతయ్య అన్నారు.

# ఆపరేషన్ సింధూర్లో దిగిన వినాయకుడు..!

● భారత సైన్యానికి నివాళులర్పించే అద్భుతమైన ప్రదర్శన ● హైదరాబాద్ . ఉప్పుగూడలో ప్రత్యేకంగా రూపొందించిన గణేష్ విగ్రహం లక్షల ఖర్చుతో సాయుధ దళాల బలాన్ని ప్రతిబింబించేలా సెట్



హైదరాబాద్ః భారత సైన్యానికి నివాళులర్పించే అద్భుతమైన ప్రదర్శనతో హైదరాబాద్ గణేష్ చతుర్థికి సిద్ధమవుతోంది. ఉప్పుగూడలోని శ్రీ మల్లికార్జున్ నగర్ యువజన సంక్షేమ సంఘం ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో ప్రత్యేకంగా రూపొందించిన గణేష్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.. స్థానిక కళాకారులు దాదాపు రూ.6 లక్షల ఖర్చుతో తయారు చేసిన ఈ విగ్రహం సాయుధ దళాల బలాన్ని ప్రతిబింబిస్తుంది. ఇందులో బ్రహ్మోస్ క్షిపణులు, -400 రైఫిల్స్, సైన్యం నేపథ్య నిర్మాణాల నమూనాలు ఉన్నాయి. దేశాన్ని కాపాడిన సైనికుల ధైర్యసాహసాలు, త్యాగాలకు వందనం చేయడానికి ఈ భావనను ఎంచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.విగ్రహంతో పాటు, భారతదేశ రక్షణ చరిత్రలోని కీలక అధ్యాయాలను హైలైట్ చేసే పోస్టర్లు ప్రదర్శించబడతాయి. వీటిలో 1947 మొదటి ఇండో-పాక్ యుద్ధం, 1965- 1971 యుద్ధాలు, 1999 కార్గిల్ వివాదం, 2016 ఉరి దాడి, 2019 పుల్వామా దాడి, 2025లో ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ఉన్నాయి.ఈ మేరకు నిర్వాహకులలో ఒకరు మాట్లాడుతూ..'మేము ఉప్పుగూడలోని మల్లికార్జున నగర్, మా యువకులు మల్లికార్జున స్వామి నగర్ యువజన సంఘం నుండి వచ్చాము. ప్రపంచానికి స్త్రీ శక్తిని చూపించడానికి మేము సిందూర్ను ఎంచుకున్నాము. కేవలం ఇద్దరు మహిళలు మాత్రమే వెళ్లి పాకిస్తాన్ను అరగంట నుండి 45 నిమిషాల్లో ముగించడానికి సిద్ధంగా ఉన్నారిన. ఏమి చేయాలో, మేము దానిని చేసాము ఇవన్నీ చూసి మనమందరం ప్రేరణ పొందామని చెప్పారు."మా గణేష్ జీ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ లాంటివాడు." యువజన కమిటీ, స్థానిక నివాసితులు విగ్రహంతో పాటు సుదర్శన్ వాహనాన్ని సిద్ధం చేశారని ఆయన తెలియజేశారు.'ఆలయంలో, మొదటి నుండి చివరి వరకు జరిగిన భారతదేశ సైనిక చరిత్రలోని కీలక సంఘటనలను ప్రజలు త్వరగా అర్థం చేసుకునేలా రూపంలో ముద్రించారు. నవరాత్రి 9-10 రోజుల్లో, 20 నిమిషాల చిన్న వీడియోను ఒక చిత్రం లాగా రూపొందిస్తున్నారు. ఇది మొదటి నుండి చివరి వరకు, భారత సైన్యం, మోడీ, ఉగ్రవాదులు ఏమి చేస్తారో చూపిస్తుందని చెప్పారు. అన్నీ ఏఐరూపంలో దీనిని 9 రోజుల పాటు ఆలయంలోని ప్రజలకు చూపించనున్నట్టుగా చెప్పారు.గత 49 సంవత్సరాలుగా ఇక్కడ గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 2023లో ఇక్కడ చంద్రయాన్ థీమ్తో గణేడిని ఏర్పాటు చేశారు. ఈ యేడు ఆపరేషన్ సిందూర్ జరిగింది కాబట్టి.. ఆపరేషన్ సిందూర్ థీమ్ ఎంపిక చేసినట్టుగా చెప్పారు. విగ్రహాన్ని పూర్తి చేయడానికి కళాకారుడు 50-55 రోజులు పట్టింది. కనీసం 10 మంది ఉదయం నుండి రాత్రి 2-3 గంటల వరకు పనిచేసి విగ్రహాన్ని తయారు చేశారు గూగుల్ నుండి నమూనాలను ఆన్లైన్లో తీసుకున్నట్టుగా చెప్పారు.

Neil Gogte Institute of Technology
(Approved by AICTE & Affiliated to Osmania Univeristy), Non-minority Institution
Survey No. 35, Kachavanisinagram (V), Ghatkesar (M) Medchal-Malkajgiri Dist. Ph. no: 040-29888262. www.ngit.ac.in
Spot admissions for CSM (Convenor Quota) - 2025
Spot admissions will be held for the left-over seats in CSM branch as per vacancies given by The Convenor, TGEAPCET on 26/08/2025, time 10.00 AM. to 12.00 PM. Vacancy details and categories are displayed on TGEAPCET portal. Those who have not taken admission anywhere and holding all original certificates on hand can attend the spot admission along with their parents. If granted admission, Parent should be ready to pay the tuition fee Rs. 90,000/- (DD Payable at Hyderabad) + 5,500/- for Osmania Affiliation fees plus other government prescribed fee of Rs. 1,300/- (TGEAPCET Qualified students) & Rs. 2,100/- (Non Qualified students).
Allotment will be made as per relevant guidelines.
No fees reimbursement is applicable for spot admissions.
Date: 25.08.2025 Principal

CMR INSTITUTE OF TECHNOLOGY (CMRM)
(Approved by AICTE, Affiliated to JNTUH & Accredited by NBA & NAAC with 'A+' Grade)
Kandlakoya (V), Medchal Road, Hyderabad - 501 401
Ph. Nos: 8008557612, 8008557622
TGEAPCET SPOT ADMISSIONS – I-B.Tech. NOTIFICATION – 2025
I-B.Tech. in ECE-07 seats are available after Cancellation/internal sliding. Interested candidates can attend for Spot Admissions in the above address with all original certificates on 26-08-2025 at 10:00 A.M. by paying registration fee (Non-Refundable) of Rs.1300/- for TGEAPCET – 2025 Qualified Candidates and Rs.2100/- for Not Qualified Candidates. The seats will be filled as per guidelines prescribed by Convener, TGEAPCET – 2025.
Date: 24-08-2024 Sd/-Secretary

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4 సోమవారం 25 ఆగస్టు 2025

suryaeditpage@gmail.com

# రంతిదేవుడి చరిత్ర, పాంచాల వంశం





**వనం జ్వాలా నరసింహారావు**

**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

రంతిదేవుడి కీర్తి ప్రత్యేకంగా ఇలాంటిదని చెప్పలేనంత గొప్పది. సంపాదించినదంతా దానధర్మాలు చేసి ధనహీనుడయ్యాడు. ఐనప్పటికీ అధైర్యపడక దొరికింది తింటూ 48 రోజులవరకూ ఎలాగో కాలక్షేపం చేశాడు. ఒకరోజు ఉదయాన తనకు లభించిన నేయి, పాయసం, నీరు సేవించడానికి కుటుంబం సిద్ధమైంది. సరిగ్గా అదే సమయంలో, ఒక బ్రాహ్మణుడు అతిథిగా వచ్చి ఆహారం అడిగాడు. తనకు వున్న ఆహారంలో సగం పెట్టాడు. అంతలో ఒక శూద్రుడు వచ్చి ఆకలిగా వుందన్నాడు. మిగిలిన అన్నంలో అతడికి సగ భాగం ఇచ్చి సంతృప్తి పరిచాడు. ఆ తరువాత కుక్కల గుంపుతో ఒకడొచ్చి ఆకలి అన్నాడు. మిగిలిందంతా వాడికిచ్చాడు. ఆ కాసేపటికి ఒక చండాలుడు వచ్చాడు. ఆకలి, ఆహారం కావాలన్నాడు. తన దగ్గర మంచినీరు మాత్రమే వుందని చెప్పి, పాత్రలో వున్న నీటిని పోశాడతడికి రంతిదేవుడు. అప్పుడు బ్రహ్మాదిదేవతలు ప్రత్యక్షమయ్యారు. ఇదంతా తమ ద్వారా జరిగిన విష్ణుమాయ అని చెప్పారు. వారినేమీ వరం కోరుకోకుండా రంతిదేవుడు పరమపదానికి, ముక్తిపదానికి చేరుకున్నాడు.

ఇదిలా వుండగా, బృహత్క్షత్రుడికి పుట్టిన హస్తి అనేవాడు హస్తినాపురాన్ని నిర్మించాడు. హస్తికి అజమీఢుడు అతడికి బృహదిషుడు జన్మించారు. అతడి వంశక్రమంలో బ్రహ్మదత్తుడు అనేవాడు జన్మించి, యోగతంత్రాన్ని అభ్యసించాడు. అజమీఢుడికి నళిని అనే భార్య వల్ల కలిగిన నీలుడి సంతతి వాడే భర్మ్యాశ్వుడు. అతడికి తనలాంటి ఐదుగురు కొడుకులు కలిగారు. వారికి ఆయన పాలనలో వున్న ఐదు ప్రాంతాలను పంచాడు. ఆనాటి నుండి వారికి పాంచాలురని పేరొచ్చింది. ఐదుగిరిలో పెద్దవాడైన ముద్గలుడి కొడుకు దివోదాసుడు, కూతురు అహల్య. ఆమె గౌతమ మహర్షిని వివాహమాడింది. వారి కొడుకు శతానందుడు. అతడి మనుమడైన శరద్వంతుడు ఒకనాడు ఊర్వశిని చూడగా అతడి వీర్యం రెల్లు దుబ్బుమీద పడి ఇద్దరు బిడ్డలు పుట్టారు. శంతనుడనే మహారాజు వేటకొచ్చి, ఆ ఇద్దరు బిడ్డల్ని చూసి ఇంటికి తెచ్చి, వారికి కృపి, కృపుడు అని పేర్లు పెట్టి పెంచాడు. కృపి ద్రోణుడి భార్య అయింది. ముద్గలుడి కుమారుడు దివోదాసుడి సంతతిలో ద్రుపదుడు జన్మించాడు. ద్రుపదుడికి ధృష్టద్యుమ్నుడు, ద్రౌపది జన్మించారు. ధృష్టద్యుమ్నుడికి ధృష్టకేతువు జన్మించాడు. పాంచాల రాజులనేది వీరినే! అజమీఢుడికి ఋక్షుడు కూడా జన్మించాడు. అతడికి సంవరణుడు, అతడికి సూర్యుడి కుమార్తె తపతి వల్ల కురువు జన్మించారు. ఆ కురువు పేరు మీద ఏర్పడిందే కురుక్షేత్రం. కురువు సంతతిలోనే బృహద్రథుడికి జరాసంధుడు పుట్టాడు. అలాగే జయత్సేనుడనేవాడు జన్మించాడు. అతడి సంతతిలో పుట్టినవాడే శంతనుడు. అతడి అన్న దేవాపి రాజ్యం చేయడానికి ఇష్టపడక అడవులకు పోయినందున శంతనుడు రాజ్యం చేయసాగాడు. శంతనుడికి, గంగానదికి పుట్టినవాడే భీష్ముడు. శంతను మహారాజుకు సత్యవతి వల్ల చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు అనే ఇద్దరు కుమారులు కలిగారు. చిత్రాంగదుడిని గంధర్వ వీరులు చంపారు. సత్యవతికి శంతనుడితో పెళ్లికాక పూర్వం, పరాశర మహర్షి సాంగత్యం వల్ల వ్యాస మహర్షి విష్ణుమూర్తి అంశతో జన్మించాడు.

విచిత్రవీర్యుడికి భీష్ముడు అంబిక, అంబాలికలను బలవంతంగా తెచ్చి పెళ్లి చేశాడు. కొన్నాళ్లకు విచిత్రవీర్యుడు చనిపోయాడు. సత్యవతి ఆజ్ఞానుసారం వ్యాస మహర్షి విచిత్రవీర్యుడి భార్యల ద్వారా ధృతరాష్ట్ర, పాండురాజ, విదురులకు తండ్రిగా జన్మ ఇచ్చాడు. ధృతరాష్ట్రుడికి గాంధారి వల్ల

## శ్రీ మహాభాగవత కథ-50

దుర్యోధనుడితో సహా నూర్గురు కుమారులు, దుశ్శల అనే కూతురు జన్మించారు. దుర్యోధనాదులను కౌరవులంటారు. పాండురాజు కుంతీదేవి వల్ల యమధర్మరాజు, వాయుదేవుడు, ఇంద్రుల వరప్రసాదాన యుధిష్టర, భీమ, అర్జున అనే ముగ్గురు కుమారులనుబీ మాద్రి వల్ల అశ్వినీదేవతల వరప్రసాదాన నకుల, సహదేవులనే ఇద్దరినిబీ మొత్తం అయిదుగురు కుమారులను పొందారు. వారి భార్య ద్రుపదరాజు కుమార్తె ద్రౌపది. వీరినే పాండవులంటారు. ఉప పాండవులు కాకుండా భీముడికి ఘటోత్కచుడు, అర్జునుడికి భభ్రువాహనుడు, అభిమన్యుడు పుట్టారు. అభిమన్యుడు కురువంశ కర్త అయ్యాడు. ఆయన కొడుకు పరీక్షిత్తు తల్లి గర్భంలో వుండగా అశ్వత్థామ వేసిన బాణం వల్ల ప్రాణాలు కోల్పోయి శ్రీహరి దయవల్ల బతికాడు. పరీక్షిత్తు కుమారులు జనమేజయుడు, శ్రుతసేనుడు, భీమసేనుడు, ఉగ్రసేనుడు అనే నలుగురు. తక్షక శాపం వల్ల తండ్రి పరీక్షిత్తు మరణిస్తున్నాడని తెలుసుకున్న జనమేజయుడు సర్పలోక సంహారాన్ని కోరి సర్పయాగం చేయనున్నాడు. ఆయన సర్వ భూమండలాన్నీ జయిస్తాడు. హస్తినాపురి యమునానది ముంపుకు గురి అకవడం వల్ల ఆయన కౌశాంబిలో నివసిస్తాడు. ఆయన సంతతిలోనే కలియుగంలో కూడా జీవించిన బ్రహ్మక్షత్రుడు జన్మిస్తారు. జరాసంధుడి వంశ క్రమంలో చివరగా పురంజయుడు జన్మిస్తాడు. వీరంతా మగధ దేశ ప్రభువులు. వీరు కలియుగంలో వేయి సంవత్సరాల లోపున జన్మించి చెల్లిపోతారు.

యయాతి వంశ పరంపరలో చిత్రరథుడు జన్మించాడు. అతడినే రోమపాదుడని కూడా అంటారు. అతడికి సంతానం లేనందున దశరథుడు తన కుమార్తె శాంతను ఆయనకు దత్తత ఇచ్చాడు. ఆమెను రోమపాదుడు ఋష్యశృంగుడికి ఇచ్చి వివాహం చేశాడు. దశరథుడు ఆ ఋష్యశృంగుడి కృపతోనే యాగం చేసి సంతానాన్ని పొందాడు. యయాతి పెద్దకొడుకు యదువు సంతతిలో వాడే హైహయుడు. అతడి వంశ క్రమంలో జన్మించిన వాడే అర్జునుడు. కార్తవీర్యుడు అనిపించుకున్నాడతడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# యుద్ధమూ క్షామము.



ఇజ్రాయెల్! ఇది వీరోచిత కార్యమా?
దారుణ మారణ కాండ ఓ రణన్నినాదమా!
ఉగ్రవాది సాకు చెప్పి
యుద్ధనీతి విడిచి పెట్టి
యావత్ జాతిహననం న్యాయమా!
పాలస్తీనీయుల దేశం
సమూల నాశం ధ్యేయమా!
ఎలుకలపై పగబడితే
కలుగులు కనిపెట్టాలి
ఆ ఎలుకల పనిపట్టాలి
ఇల్లు తగలబెట్టరాదు
బతుకు పగలగొట్టరాదు
ఓ యూదు రాజ్యమా,
ఆధునిక పనిముట్లతో
అతివాదులను గురి పెట్టగలవు
వేరు చేసి గిరి గీయగలవు
మరి లేవకుండా ఉరి తీయగలవు
ఊరికి శాంతినీయగలవు
అది నాగరికం,
నాగరికత కు మొదటి లక్షణం
ఆ రీతి ని విస్మరించి
పౌరులందరినీ వైరులుగా భావించి,
సామూహికం గా ద్వేషించి,
సంహరించ బూనడం,
ఆకలి ని ఆయుధంగా మలిచి
నెమనెమ్మదిగా వధించడం
మానవత కు కళంకం
చరిత హీన నియంతల నిర్వాకం
బాధితవయ్యా ఆ బాట నడువుట హేయం.

**( ఇజ్రాయెల్ దాడి వలన గాజా లో ఐదు లక్షల జనాభా క్షామం బారిన పడినట్లు ఐక్య రాజ్య సమితి అధికారిక ప్రకటన. )**

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

# హృదయ మయూరం



స్వాతి చినుకుల సవ్వడిలో..
మనసు దేహం స్నానమాడేను!
ఊహల వెన్నెల జాబిల్లిలో..
చెలి పెదవులు ప్రేమగీతం పాడేను!
మేఘాలు వర్షించే ముత్యంలో..
తలపు తనువులు పులకించిపోయేను!
నెచ్చెలి వన్నెల తలపులలో..
వయసు ఊపిర్లు ఊయాలుగేను!
వర్షించే తొలకరి చినుకులలో..
హృదయ మయూరం తొణికిసలాడేను!

**డాక్టర్ పగిడిపల్లి సురేందరు**
**8074846063**

# నిద్రనివ్వని రాత్రి



విజయం లిప్తపాటులో తప్పిపోయినప్పుడు
అపజయాన్ని దాటి పలకరించే పిల్ల తెమ్మెర
మరో ప్రయత్నానికి ఊపిరులూదే విశ్వాసం
కొంగ్రొత్త గెలుపు ప్రయాణానికి ఒక
రాచబాట...
విజయం నీ వశం అయిన శుభవేళ
తీపి జ్ఞాపకమై పరిమళించే పూలమాల
నిన్ను విజేతగా పరిచయంచేసే ఆత్మవిశ్వాసం
మరో ప్రయాణానికి పూలుపరిచే ఒక
వెలుగుబాట...
కష్టాలలో నష్టాలలో ప్రయత్నం అయితే
చేశావు అన్నా
అది వగచే హృదయాన్ని తేలిక పరచే ఒక
చిరునవ్వు
ఆనందపు సమయాల్లో నీవు కాబట్టే ఈ
గెలుపు అన్నా
అది పొరపాట్లను పాఠాలుగా నేర్చుకున్న
దీక్షకు ఒక కిరీటం

**అశోక్ గుంటుక**
**9908144099**

# రాయలసీమ దీర్ఘకవితల పోటీలు

రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విభిన్న సాహిత్య ప్రక్రియలలో పోటీలు నిర్వహిస్తూ వస్తున్నాం. ఈ ఏడాదిన రాయలసీమ దీర్ఘ కవితల పోటీలను శ్రీ తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి గారి స్మారకంగా నిర్వహిస్తున్నాం. రాయలసీమ నేపథ్యంగా, దీర్ఘ కవితా లక్షణాలతో నవంబర్ 1 లోపు కవితలను పంపాలి. మరిన్ని వివరాలకు 9963917187 కు సంప్రదించగలరు. న్యాయనిర్ణేతల నిర్ణయం మేరకు మొత్తంగా పదిహేనువేల రూపాయలను నగదు బహుమతులుగా అందచేస్తాం. వివరాలకు: డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి, రాయలసీమ సాంస్కృతిక వేదిక, అనంతపురము. 9963917187

# ప్రకృతి మనిషి



నందన వనాలు న్యాయంలా కదిలి పోయే
జీవ వైవిధ్యం ఉనికి ఊసే లేదాయె
పువ్వుల సోయగాలు మంచు లా కరిగి పా రే
మకరందం కన్న పేగు బంధంలా తెగి పాయే
తెలుగు వోలె తేనె సోనా పారి పో యే
నీతి తప్పిన మనిషిలా ఋతువులు గాడి తప్పే
బిత్తర పోయిన కోయిల పాట కఠోర మాయే
కొండలకోనల ధ్వంసం మేఘవిస్పోటన
మాయే
సునామీలు ,భూ కంపాలు ,పొంగి పొరలే
వరదలు ,మానవాళికి ముప్పాయే
వేడెక్కిన భూమి సూర్య మండల మాయే
ఇంధనాల వాడకం జోరాయే, స్వచ్ఛ మైన
గాలి జాడే లేదాయె
ప్రకృతి కన్నీటి ప్రవాహం లో మనిషి కొట్టు
కొని పోయే
కర్మ ఫలితం తప్పదాయే
"టచ్ మీ నాట్ దాన్ని" టచ్ చేయక పోతేనే
బతికి బట్ట కట్ట వచ్చు నాయే

**పూసాల సత్యనారాయణ**
**9000792400**

# కాలపు గాయాలు



రోడ్డు పక్కన నిలబడిన ఈ మర్రిచెట్టు
ఈ ఊరి మౌన చరిత్రకారుడు.
దీనికి మాటలు రావు
కానీ దీని ప్రతి ఆకులోనూ
ఒక జ్ఞాపకం ఉంది.
వేల ఋతువుల రాకపోకలను
చూసిన తాత ఇది.
దీని బెరడు మీద ముడతలు కావివి
కాలం చెక్కిన గాయాలు.
ఎప్పుడో ప్రేమికులు
చెక్కిన పాత గుండె గుర్తులు
గాలివానలు మిగిల్చిన చారలు
దీని ఊడలు కిందికి వేలాడుతున్న
పితృదేవతల ఆశీర్వాదాలు.
పక్కనే తారు రోడ్డు మీద
ఆగకుండా పరుగెత్తే వాహనాల వేగం
ఈ చెట్టు నిశ్చలత్వాన్ని చూసి
నవ్వుకుంటుంది.
ఇది పంచే చల్లని నీడను ఆస్వాదించే తీరిక
ఈ తరం మనుషులకు లేదు.
వాళ్ళ ప్రయాణం గమ్యం లేనిది,
వాళ్ళ వేగం అర్థం లేనిది.
నేను అలసిపోయి దీని కింద నిలబడ్డాను
నా చేతిని దాని మొరటు బెరడుపై
ఆనించాను.
నా నరాల్లోకి శతాబ్దాల నిశ్శబ్దం
నెమ్మదిగా ప్రవహించింది.
అది నన్ను ఏమీ అడగలేదు
నేను దానికి ఏమీ చెప్పలేదు
ఒక నిట్టూర్పు తప్ప.
ఈ రోడ్లు మారిపోవచ్చు
ఈ భవనాలు కూలిపోవచ్చు
కానీ ఇది ఇక్కడే ఉంటుంది.
పాత కొమ్మ మీద మొలిచిన ఒక చిగురాకు
నాకు గుసగుసగా చెప్పింది-
"వేళ్ళలో బలముంటే, గాయాలు కూడా
అలంకారాలే"నని.

**౧-భూక్యా గోపినాయక్,**
**: 9989159196**

# పుస్తకాల తోటలో (47) డా: అమ్మిన @ 77298 83223

నేటితరం విద్యార్థుల్లో అధిక భాగం ఆలోచనలు మార్కులు, ర్యాంకులు చుట్టూనే ఉంటున్నాయి, అందుకు భిన్నంగా అక్కడక్కడ కొందరు అధ్యాపకుల ఆలోచనలు.. విద్యార్థుల్లో శాశ్వత వికాసం అభివృద్ధి తెచ్చే సృజనాత్మక విధానంలో వుండి విద్యార్థులను భావి రచయితలుగా తీర్చిదిద్దే కృషి జరుగుతుంది,

అందులో భాగంగానే సిద్దిపేట జిల్లా దుబ్బాక ఉన్నత పాఠశాల తెలుగు పండితురాలు శివునూరి లలిత కృష్ణ సంపాదకత్వంలో తమ పాఠశాల విద్యార్థులు వ్రాసిన కవితలతో "కొత్త కలాలు" అనే కవితా సంకలనం వెలువరించారు, పాఠశాలకు చెందిన ఆరు నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు వ్రాసిన 82 కవితలు ఇందులో పొందుపరచబడ్డాయి.

వయసు అనుభవం రీత్యా చిన్నారులే.. అయినా చిన్ని ప్రోత్సాహం చిన్నారులను ఎంతో ఎత్తుకు ఎదిగేలా చేస్తుంది అనడానికి ఈ కవితా సంకలనమే నిండు ఉదాహరణ,

సంపాదకురాలు లలితా కృష్ణ గారికి గల తెలుగు భాషాభిమానం ఆమె కృషిలో మెండుగా ఆగుపిస్తుంది, ఆరంభంలో ఆమె వ్రాసిన "నా తెలుగు" పద్యాల ద్వారా ఆ విషయం మరింత స్పష్టం అయింది.

ఇక విద్యార్థుల కవన కృషి గురించి చెప్పాలంటే ముందుగా కవిత్వం వ్రాయాలనే ఆలోచన రావడమే అభినందనీయం, కవిత వస్తువులు అన్ని వారు అనునిత్యం గమనించే విషయాలు, అదే విధంగా కవితాశైలి ఆరంభ కవిత్వానికి ఉండే అంత్యప్రాసల కవిత్వం,




అంత పసివయసులో వారి ఆలోచనలు అంతటి పరిపక్వత కలగడం, కలిగించడం, రెండూ అభినందనీయ విషయాలే..!!

విజయశ్రీ అనే ఆరవ తరగతి చిన్నారి "నిండుదనం" అనే కవిత వ్రాస్తూ మనిషికి మంచితనం ఉంటేనే గొప్పతనం వస్తుందని చెబుతూ.. చెలిమితో కలివిడితనం కలుగుతుంది అంటూ....

అందరికీ ఉండాలి విద్యాధనం/ దేశానికి అది నిండుదనం/... అంటూ మెరుపులాంటి ముగింపు వాక్యంతో తన కవితకు వెలుగుదనం అందించింది,

సుహానా అనే ఏడవ తరగతి విద్యార్థిని వ్రాసిన "మా ఊరు" కవితలో అందాల పల్లె సొగసులు ఆరబోస్తుంది..

మానస వ్రాసిన "కాయ" అనే కవితలో... నేటితరం పిల్లలకు తెలియాల్సిన కాయలు రుచులు గురించి చాలా చక్కగా వివరించింది తానే వ్రాసిన "మువ్వన్నెల జెండా కవిత కూడా అంతే స్ఫూర్తిదాయకంగా ఉంది,

పదవ తరగతి విద్యార్థిని ఎ .స్రవంతి వ్రాసిన కవిత "నల్లబల్ల" భలే అద్భుతంగా ఉంది, విషయాలను వివరించే "ఉపాధ్యాయుల అస్త్రం" గా దాన్ని అభివర్ణించిన చిన్నారి ఆలోచనకు హ్యాట్సాఫ్ చెప్పక తప్పదు,

ఎం. వైష్ణవి అనే 9వ తరగతి విద్యార్థిని స్నేహం గురించి రాసిన కవితలో స్నేహంలోని గుణదోషాలు గురించి చాలా గమ్మత్తుగా చెప్పింది, యు. హేమలత అనే టెన్త్ విద్యార్థిని వ్రాసిన "ఇది మన భారతదేశం" కవితలో మన దేశ ఆదర్శం ఔన్నత్యం గురించి చాలా చక్కగా గొప్పగా చెప్పింది,

వి. హరిణి అనే పదవ తరగతి అమ్మాయి రాసిన త్రిభాషల సంగమ కవిత "టెన్" కొత్తగా ఆలోచింపజేసేలా ఉంది, అదేంటో తెలియాలి అంటే "కొత్త కలాలు" పుస్తకం కచ్చితంగా చదవాల్సిందే మరి.

సోఫియా సర్వేజ్ అని హిందీ అమ్మాయి వ్రాసిన రెండు తెలుగు కవితలు తెలుగు పిల్లలందరినీ భలే పరవశింపజేస్తాయి,

"నా తెలుగు భాష" కవితలో తెలుగు భాషలోని సొగసులన్నీ ఆరబోసింది. "మేము " అనే మరో కవితలో తెలుగు వ్యాకరణ అంశాలతో జతకట్టి కవిత్వం గుదిగుచ్చి అందరిని ఔరా!! అనిపించింది. ఇలా ఈ కొత్త కలాలు కవితా సంకలనం అనేక విశేషాల సమ్మేళనం ఇందులో అందరూ అమ్మాయిలే కవయిత్రులు కావడం మరో విశేషం.

కొత్త కలాలు %ళి%బాలికల కవితా సంకలనం%రి%

**సంపాదకులు: శివునూరి లలితా కృష్ణ,**
**పేజీలు:80,వెల:50/- రూ, ప్రతులకు: సంపాదకులు**
**సెల్:98487 87884.**

# పల్లె సంతకం



పల్లవి : -
చందమామల్లే తెలుగక్షరాలు గుండ్రం
దేశదేశాల్లో మెరిసెలె మన ఆంధ్రం
అమ్మంటే అమృతం మామంటే మాధుర్యం
పలుకేమో సంగీతం నడకేమో నాట్యం ॥చందమామ॥
చరణం: 1
తెలుగంటె పద్యమనుకొనుట మామూలు
శ్రమజీవుల అలుపు దీర్చులే జానపదాలు
చిరు సామెతలలో ఎన్నెన్నో భావ చమత్కారాలు
అచ్చమైన తెలుగంటే తుదకు పల్లెలదేలే సంతకం
॥చందమామ॥
నన్నయాది కవులందరు కావ్యాలను రాయగా
కృష్ణరాయల వారు తెలుగును కీర్తించగా
గిడుగువారు పిడుగై ధ్వజములెత్తగా
మాట్లాడే భాషాయెను రాజభాషగా ।చందమామ ॥
పుట్టింది మూలద్రావిడము నుంచైనా
సంస్కృతాంగ్ల, ఉర్దూ, పార్శి పరదేశి భాషలన్ని
పాలకుల, స్నేహితుల బంధమై రాగా
సమభావనతో మిళితమై సుసంపన్నమైన దాంధ్రం ॥చందమామ॥

ఆంధ్రామాది, తెలంగాణామాది
కళింగాంధ్రా మాది రాయలసీమే మాది
ఎన్నియాసలు ఉన్నా ఎవ్వరేమనుకున్నా
యాసే శ్వాసగా... మాటే పాటగా సాగుతాం ॥చందమామ॥

....... **ఆవుల చక్రపాణి యాదవ్**
**9963350973**

# పందెం రక్కసి

ఒళ్లు అలవకుండా సంపాదనలు
అత్యాశలే అలఓక ఆన్లైన్ ఆటలు
జూదక్రీడల మాయాజాల జాదూగాళ్లు
అనైతిక జూద విఫణి వీధి క్రీడల్లో..
చాప కింద నీరులా విస్తరిస్తూ..
యువతను ఎరవేసి ముగ్గుల్లోకి లాగి
బెట్టింగ్ కబంధ హస్తాల్లో మునిగి..
అనంత అప్పుల ఊబీలోకి జారి..
చంపుడు పందెం విష కోరల్లో చిక్కి..
చేజేతులా ఊపిరి ఆపుకొంటున్నారు !
బెట్టింగ్ భూతాన్ని భూస్థాపితం చేస్తూ..
పందెం రాయళ్లకు ఉరి తాడు బిగించి..
ప్రచార తారల్ని ఊచల్ని లెక్కించమని..
కాసుల కక్కుర్తిగాళ్లను చట్టంతో కాటేసి..
సామాజిక మాధ్యమ కల్లోలానికి కళ్లెం వేసి..



జూదక్రీడా మాయాజాల తలుపులు మూసేసి..
వ్యసన ఊబీలోంచి నయా తరాన్ని లాగేసి..
యువభారతాన్ని నైపుణ్య నిధిగా మార్చేసి..
చంపుడు పందెం రక్కసిపై ఉక్కుపాదం మోపి..
వికసిత భారత స్వప్నాల్ని సాకారం చేద్దాం !

**మధుపాళీ**
**9949700037**

# "చెప్పితే సగం ఇవ్వాలి"బాలల కథల సంపుటి

ఎదీఆధునిక టెక్నాలజీ అభివృద్ధి చెందిన తర్వాత పుస్తకాలను చదవడం చాలా తగ్గిపోయింది అనడం నిజమే .ముఖ్యంగా పిల్లలు సెల్ఫోన్లతో, టీవీలతో కాలక్షేపం చేస్తూ , వివిధ రకాలైన వీడియో గేమ్ లాడుతూ మర మనుషుల్లా తయారయ్యారు. అలాంటి విద్యార్థుల కోసం బాల సాహిత్యకారులు చక్కటి కథలను రాస్తూ నీతిని తెలియజేసే ప్రయత్నం చేస్తున్నారు. వారిలో మానసిక సంతోషాన్ని నింపడానికి తమ వంతు కృషి చేస్తున్నారు. కథలను చదవడం ద్వారా కాసేపైన పిల్లలు ఫోన్ కు దూరంగా ఉంటారనే నమ్మకంతో బాలసాహిత్యకారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నరు .కథలు పిల్లలకు వినోదాన్ని అందిస్తూనే, వారికి విలువైన జీవిత పాఠాలు నేర్పిస్తాయి. ఈ కథలు సాధారణంగా సరళమైన భాషలో, సులభంగా అర్థమయ్యేలా ఉంటాయి. ఇందులో జంతువులు, పక్షులు, దేవతలు, రాక్షసులు లేదా పిల్లల లాంటి పాత్రలు ఉంటాయి.

ప్రస్తుతం తెలుగులో బాల సాహిత్య కథలు చాలా విభిన్నంగా ఉంటున్నాయి. కథలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. నీతిని, ధర్మాన్ని బోధిస్తాయి. తాతయ్య నాయనమ్మలు ఒకప్పుడు చెప్పేటటువంటి కథలను నేడు బాల సాహిత్యకారులు కవులు రచయితలు వివిధ రకాలైన పాత్రల ద్వారా కథలో రాయడం అభినందనీయం.

నీతి కథలు మంచి ప్రవర్తన, నిజాయితీ, దయ వంటి విలువలను నేర్పిస్తాయి. సాహస కథలు సాహసంతో నిండి పిల్లల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి. శాస్త్రీయ కథలు సైన్స్, టెక్నాలజీ గురించి వివరించే కథలు పిల్లల్లో ఆసక్తిని పెంచుతాయి.కల్పనా కథలు ఊహాత్మక ప్రపంచాలను సృష్టించి పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయి.

మొత్తంగా చూస్తే, బాల సాహిత్య కథలు పిల్లల ఆలోచనలకు, వ్యక్తిత్వానికి ఒక గొప్ప మార్గదర్శిగా ఉపయోగపడుతున్నాయి అన్న విషయం ముమ్మాటికి వాస్తవమే. అలాంటి కోవలోకి చెందిన బాల కథల సంపుటి "చెప్పితే సగం ఇవ్వాలి". సిద్దిపేటకు చెందిన బాలసాహిత్య కవి పెందోట వెంకటేశ్వర్లు గారు శ్రీవాణి సాహిత్య పరిషత్ స్థాపించి, ఎన్నో కార్య శాలలు నిర్వహించి, బాలల చేత కథలు రాయిస్తూ కథల పోటీలు పెడుతున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు కూడా ఇస్తున్నారు. వివిధ పండుగల సందర్భంగా కూడా కవి సమ్మేళనాలను నిర్వహిస్తు, బాల సాహిత్యంలో దూసుకెళ్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులుగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు . అయన కలం నుండి జాలువారిన 56వ పుస్తకంగా "చెప్పితే సగం ఇవ్వాలి" అనే బాల కథలసంపుటిని వెలువరించారు. ఈ బాలల కథ సంపుటిలో మొత్తం పెండోట వెంకటేశ్వర్లు గారు 25 కథలను రాశారు. ఆద్యంతం ఈ కథలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ఎవరు ఎవరితోనైనా స్నేహం చేయవచ్చునని స్నేహమే ఆపదలో ఉన్నప్పుడు కాపాడుతుందని నీతిని "చెలిమే ప్రతిభకు రహదారి "అనే కథలో చెప్పారు. అపాయంలో ఉపాయంతో మనల్ని మనం కాపాడుకోవాలి . మిత్రులను కాపాడుకోవాలి అనే సందేశాన్ని ఉడతబి చిలుకల పాత్రల ద్వారా కవి చక్కటి కథనందించారు.




మరో చక్కటి కథ లో రాజు ఎవరు ఏది అడిగినా ఉచితంగా ఇవ్వకూడదు. ప్రజలు సోమరులుగా తయారవుతారు. వారికి కావలసిన పనులు సౌకర్యాలు సమకూర్చాలే తప్ప ఉచితాలు రద్దు చేయాలి అనే చక్కటి సందేశం "వింత కోరిక" కథలో తెలుసుకుంటాం.

"బహుమానాలు" అనే కథలో విద్యార్థులకు చదువు మొదట కొంచెం కష్టం అనిపించినా చదువుతుంటే పద్యాలు, కథలు అవే వస్తాయి. చదవండిబి చెప్పండిబి రాయండి పాటించాలి అనే మంచి విషయం ఈ కథ ద్వారా ద్వారా తెలుసుకుంటాం.మనుషులకు జంతువులకు మధ్య స్నేహబంధాన్ని "సరే చూద్దామనే "కథలో కవి వివరించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధిస్తారు. రానిదంటూ ఏది లేదని "శ్రీ గణనాథ" కథలో వివరించారు.

ఇలా ప్రతి ఒక్క కథ ఒక మంచి విషయాన్ని ఒక నీతిని సందేశాత్మకంగా రచయిత కథలను మార్చిన తీరు అద్భుతంగా ఉంది .తప్పనిసరిగా ప్రతి విద్యార్థి ఈ కథలను చదివి ఎంత కొంత మారతాడు అనేది నిజం. ఇలాంటి కథలు తప్పనిసరిగా పాఠశాలలో విద్యార్థుల చేత చదివించాలి అనే కవి రచయిత లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. ఇలాంటి మరెన్నో కథల సంపుటములు పెందోట గారి కలం నుండి జాలువారాలని కోరుకుందాం. పుస్తక ముఖ చిత్రం పిల్లలతో జంతువులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడింది. ఇందులో మొత్తం పేజీలు 48. పుస్తకం ధర 50 రూపాయలు.

**పుస్తకప్రతులకు :శ్రీవాణిాహిత్య పరిషత్బి సిద్దిపేట జిల్లా**
**పుస్తక సమీక్షకులు:యాడవరం చంద్రకాంత్ గౌడ్ , చరవాణి: 9441762105**

# నేటి తీరు చూడతరమా..!

నేటి తీరు చూడతరమా..!
ఆట మొదలు పెడితే
గెలుపు ముందే తెలిసిపోవాలి
అడుగు ముందుకు పడితే
గమ్యం కాళ్ళ ముందుకు రావాలి
నోరు దాటి మాట తొనక్కముందే
అరచేతిలో ఫలితం ఇమడాలి
నేటి తీరు చూడతరమా
ప్రతీకారానికి వేయి కోరలు
అతివాదానికి లక్ష నాలుకలు
ఇచ్చిన దానికంటే
వచ్చిందే రెట్టింపు లెక్కలో వుండాలి
వాగ్దానం విసిరేసి
సానుభూతిని ఇట్టే పట్టేయాలి
చీమ చిటుక్కుమంటే
సన్మానం చంకలు ఎగరవేయాలి
అంతెత్తున నిలబెడుతూనే
పాతాళం లోతును కొలవాలి
రాబడి వాకిట్లో ముగ్గు కావాలి
కాసుల వర్షంలో బాగా తడిసిపోవాలి
నిప్పెట్టిన వాళ్ళే ఆర్పేస్తూ
సింపతీని క్వింటాళ్ల లెక్కన పొందాలి
అతి గౌరవాన్ని ఎరగా వేస్తూనే



కూర్చున్న కాడే గోతులు
తవ్వాలి
లాభాపేక్ష దారుల్లో
కాళ్ళకు చక్రాలు కట్టి
పరిగెత్తాలి
నమ్మకానికి దట్టంగా
రంగులద్ది
బొమ్మలాటలో గిజిగాన్ని
చేయాలి
ఊహలన్నీ ప్రాణం పోసుకుని
గమ్మత్తుగా ఉపయోగానికి రావాలి
నేటి తీరు చూడతరమా
అంతా అయోమయపు కాలం

**- నరెద్దుల రాజారెడ్డి**
**9666016636**

# ఆగిపోకుండా... ముందుకు సాగిపో...



అమ్మ కొంగు చాటున
పిల్లాడు దాక్కున్నట్టు
మేఘాల మాటున
సూరీడు దాక్కుండి పోయాడు
ఆకాశం కిందకి దిగివచ్చిందా అన్నట్లు
పొగ మంచు పర్వతపు అంచులని
తడి చేస్తూ తాకుతూ వెలుతోంది
ఆకాశం నుంచి జారిన
వర్షపు చినుకులు
నిశ్చలమైన నీటి మడుగులో
పడ్డప్పుడు వచ్చిన శబ్దంతో
అడుగున నిద్రిస్తున్న చేప
టక్కున కళ్ళు తెరిచింది
ఏటికి ఎదురీదే సమయం ఆసన్నమైందని
రెక్కలు విప్పి విహరిస్తున్న పక్షి
గూటికి చేరి ఒనుకుతూ
పిల్లలకి తన ఒడిలో వెచ్చదనాన్ని
ఇస్తూ ఒదిగిపోయింది
వర్షంలో చిక్కుకున్న
చీమల గుంపు ఒకటి
ఒకదానికొకటి అంటిపెట్టుకొని
గొలుసుకట్టులా మారి
ముందుకు వెళుతునే ఉన్నాయ్
కొన్ని ప్రయాణాలు
వర్షంతోనే మొదలవుతాయి
కొన్ని వర్షంతోనే ఆగిపోతాయి
ఇంకొన్ని ప్రయాణాలు
వర్షం వచ్చినా రాకున్నా
%ఆగిపోకుండా
ముందుకు సాగిపోతూనే ఉంటాయ్
అలుపెరుగని బాటసారిలా%ొ.

**కోనేటి నరేష్,**
**8499847863.**

# ప్రతి కుటుంబం వారసత్వ ప్రణాళికపై తప్పనిసరిగా చర్చించాలి

## ఇచ్చటిపేరు, ఆస్తి పంపిణీకి విల్ అవసరం అనివార్యం



జీవితం అస్థిరమైనది. ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. అందుకే మనం ముందే జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా మానవ జీవిత చివరి దశలో, ఒక స్పష్టమైన వారసత్వ ప్రణాళికను సిద్ధం చేయడం బాధ్యతగా భావించాలి. విల్ రాయడం మన బాధ్యత మాత్రమే కాదు, అది మన కుటుంబ సభ్యులకు మన ప్రేమను చూపే విధానంగా కూడా నిలుస్తుంది.

మనదేశంలో మరణం, ఆస్తి పంపిణీ వంటి విషయాలపై మాట్లాడటాన్ని అనేక మంది నెగటివ్‌గా చూస్తారు. దీని వల్ల పెద్ద సంఖ్యలో కుటుంబాలు స్పష్టత లేని వారసత్వ పరిస్థితులు ఎదుర్కొంటుంటాయి. దీని కారణంగా, కుటుంబ సభ్యుల మధ్య తగవులు, కోర్టు కేసులు మొదలవుతాయి. విల్ లేకపోతే ఆస్తులు చట్టం ప్రకారం (ఉదా: హిందూ వారసత్వ చట్టం) పంపిణీ అవుతాయి – ఇది ఎప్పటికీ మన అభిప్రాయంతో సరిపోవచ్చు అన్న గ్యారంటీ లేదు.

విల్ ద్వారా మన ఆస్తుల పంపిణీ స్పష్టంగా ఉండేలా చేయవచ్చు. ఇది మనకు కావలసిన వ్యక్తులకు ఆస్తులు చేరేలా చేస్తుంది. కుటుంబ తగవులు తగ్గుతాయి. పిల్లలు చిన్నవారైతే వారికోసం మనం నమ్మిన వారిని గార్డియన్‌గా నియమించవచ్చు. అలాగే అవసరమైన వారికి లేదా మనకు ఇష్టమైన సేవా సంస్థలకు సాయం చేయడానికి అవకాశం కలుగుతుంది. ఇది కేవలం చట్టపరమైన పని మాత్రమే కాదు %-% ఇది మన బాధ్యత. మన కుటుంబ సభ్యులు మనం లేకపోయినా బందిపోటు లేకుండా జీవించాలంటే, విల్ అనివార్యం. మన చివరి కోరికలు గౌరవించబడాలంటే, మన కుటుంబ సభ్యులపై మన ప్రేమను చూపించాలంటే, ఇది చేయాల్సిన పని. ఇది మనం ఉండగానే మనకు శాంతిని ఇస్తుంది – మనం తర్వాత వాళ్లకు భారం కాకుండా ఉండేలా చూసే మార్గం ఇది.

# ఆర్‌బీఐ కొత్త ఏటీఎం నియమాలు..

## ట్రాన్సాక్షన్ లిమిట్ దాటితే బాదుడే..



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా తీసుకొచ్చిన కొత్త నియమాలు బ్యాంకింగ్ లావాదేవీలపై నేరుగా ప్రభావం చూపనున్నాయి. ముఖ్యంగా ఏటీఎం వినియోగం విషయంలో వినియోగదారులు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణంగా మనం బ్యాంక్ ఖాతా తీసుకుంటే దానికి ఏటీఎం కార్డు ఇస్తారు. డబ్బు అవసరమైతే బ్యాంకుకి వెళ్లకుండానే సమీపంలోని ఏటీఎంలో నుంచి తీసుకోవచ్చు. ఒకే బ్యాంక్ ఏటీఎం కాకుండా, ఇతర బ్యాంకుల ఏటీఎంలను కూడా వాడుకోవచ్చు. కానీ ఇష్టం వచ్చి నన్ని సార్లు ఉచితంగా వాడుకోవచ్చని అనుకోవడం పొరపాటు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని పరిమితులు పెట్టింది. ఆ పరిమితిని దాటితే ప్రతి అదనపు లావాదేవీకి ఛార్జీలు కట్టాల్సిందే. ఒక్కో ట్రాన్సాక్షన్‌పై గరిష్టంగా రూ.23 వరకు వసూలు చేస్తారు.

### ఆర్‌బీఐ నిబంధనలు

హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో నెలకు కేవలం 3 సార్లు మాత్రమే ఉచితంగా ఏటీఎం లావాదేవీలు చేసుకోవచ్చు. మెట్రో కాకుండా చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 5 సార్లు ఉచితం. ఆ లిమిట్ దాటితే ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, పీఎన్‌బీ, ఐసీఐసీఐ వంటి బ్యాంకులు వేర్వేరు రీతుల్లో ఛార్జీలు విధిస్తాయి. అయితే ఎస్‌బీఐ మాత్రం పాత ఛార్జీలనే కొనసాగిస్తుండటం కాస్త ఊరట కలిగిస్తాయి.

### క్యాష్ విత్‌డ్రా లిమిట్ దాటితే..

ఉచిత లావాదేవీలలో క్యాష్ విత్‌డ్రా మాత్రమే కాకుండా బ్యాలెన్స్ ఎంక్వైరీ, పిన్ మార్పు, మినీ స్టేట్‌మెంట్ లాంటివి కూడా చేరుతాయి. కానీ ఆ పరిమితి ముగిసిన తర్వాత ప్రతీ ట్రాన్సాక్షన్‌కి ఛార్జీలు పడతాయి. ఉదాహరణకు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉచిత లావాదేవీలు అయిపోయిన తర్వాత క్యాష్ విత్‌డ్రా చేస్తే రూ.23 ప్లస్ జీఎస్‌టీ కట్టాలి. నాన్–ఫైనాన్షియల్ లావాదేవీలకు రూ.11 ఛార్జ్ పడుతుంది. అయితే క్యాష్ రిసైక్లర్ మెషీన్ ద్వారా డబ్బు జమ చేయడం మాత్రం పూర్తిగా ఉచితం.ఏటీఎం పరిమితులతో పాటు బ్యాంక్ ఖాతాలో డబ్బు జమలు, విత్‌డ్రాలకీ కూడా రూల్స్ ఉన్నాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.20 లక్షలకంటే ఎక్కువ మొత్తాన్ని డిపాజిట్ లేదా విత్‌డ్రా చేస్తే పాన్, ఆధార్ వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఈ లావాదేవీల సమాచారం నేరుగా ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖకు వెళుతుంది. దీని ఉద్దేశం నల్లధనాన్ని అరికట్టడం, బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకత పెంచడం. అందుకే ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలి. తమ ఖాతా ఉన్న బ్యాంక్ ఏటీఎంలోనే ఎక్కువగా ట్రాన్సాక్షన్లు చేయడం మంచిది. ఇలా చేస్తే అదనపు ఛార్జీలు తప్పించుకోవచ్చు.

# గణేశ్ మండపాలకు బీమా పాలసీ

## రూ.474.4 కోట్ల బీమా పాలసీ తీసుకున్న 'జీఎస్‌బీ సేవా మండల్'-పాలసీల జారీలో ప్రభుత్వ బీమా కంపెనీల ముందంజ



వినాయక చవితి పండుగ సమీపిస్తోంది. ఆగస్టు 27 నుంచి నవరాత్రులు మొదలు కానున్న నేపథ్యంలో గణేశ్ మండపాలు ఏర్పాటవుతున్నాయి. గణేశుడి విగ్రహం కొనుగోలు నుంచి మండపం ఏర్పాటు, స్టేజీ అలంకరణ దాకా ప్రతీ దానిపై భక్తులు భారీగా ఖర్చులు చేస్తుంటారు. అయితే గణేశ్ మండపాలకు బీమా పాలసీని సైతం తీసుకోవచ్చని మీకు తెలుసా? ఈ పాలసీకి ఎంత ఖర్చవుతుంది? గణేశ్ ఉత్సవ మండలికి సంబంధించిన ఏయే అంశాలను బీమా పాలసీ కవర్ చేస్తుంది? ఈ కథనంలో తెలుసుకుందాం.

### గణేశ్ మండపాలకు బీమా– ముంబయి ముందడుగు

గణేశ్ ఉత్సవ మండళ్లు తమ మండపాలకు కూడా బీమా పాలసీని తీసుకోవచ్చు. ప్రస్తుతానికి ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అష్యూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, ఓరియంటల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలే ఈ పాలసీలను ఇస్తున్నాయి. ఎక్కువ రిస్క్ ఉందని చెబుతూ ఈ పాలసీలను ఇచ్చేందుకు ప్రైవేట్ బీమా సంస్థలు నిరాకరిస్తున్నాయి. గణేశ్ మండపాలకు బీమా పాలసీలను తీసుకునే విషయంలో దేశ వాణిజ్య రాజధాని ముంబయిలోని సంపన్న గణేశ్ ఉత్సవ మండళ్లు ముందడుగు వేశాయి. అవి చాలా ఏళ్ల నుంచే ఈ పాలసీలను తీసుకుంటున్నాయి. ఈ ఏడాది వినాయక చవితి వేడుకల కోసం దేశంలోనే సంపన్న గణేశ్ ఉత్సవ మండలి అయిన 'జీఎస్‌బీ సేవా మండల్' ఏకంగా రూ.474.4 కోట్ల కవరేజీతో కూడిన బీమా పాలసీని 'న్యూ ఇండియా అష్యూరెన్స్' నుంచి తీసుకుంది. 'జీఎస్‌బీ సేవా మండల్' ఆధ్వర్యంలో ఏటా ముంబయి నగరంలోని కింగ్స్ సర్కిల్ ప్రాంతంలో భారీ గణేశ్ మండపాన్ని ఏర్పాటు చేస్తుంటారు. ఇక్కడ కొలువుతీరే గణపయ్యకు రూ.67 కోట్లు విలువైన బంగారం, వెండి ఆభరణాలు ఉన్నాయి. వీటిని ఏటా వినాయక చవితి వేళ అలంకరిస్తారు. అందుకే 'జీఎస్‌బీ సేవా మండల్' ఏర్పాటు చేసే గణేశుడిని 'ముంబయి నగర బంగారు గణపతి' అని పిలుస్తారు.

### ఈ బీమా పాలసీ కావాలంటే ఇవన్నీ చూస్తారు

గణేశ్ మండపాలకు బీమా పాలసీని ఇచ్చే క్రమంలో విభిన్న రకాల అంశాలను బీమా సంస్థలు పరిగణనలోకి తీసుకుంటాయి. గణేశుడి విగ్రహానికి అలంకరించే బంగారం, వెండి ఆభరణాల విలువ ఎంత? మండపం ఏర్పాటు వ్యయం ఎంత? స్టేజీపై చేసిన అలంకరణలు, విద్యుత్, ఫర్నీచర్ ఏర్పాట్ల విలువ ఎంత? ఎంతమంది వలంటీర్లు, వంటవారు, సెక్యూరిటీ గార్డులు, కార్మికులు, పూజారులు గణేశ్ ఉత్సవ మండలి ద్వారా సేవలు అందిస్తున్నారు? గణేశుడి మండపాన్ని ప్రతిరోజూ సగటున ఎంతమంది భక్తులు దర్శించుకుంటారు? గణేశ్ మండపం పరిసరాలు ఎలా ఉన్నాయి? అగ్నిప్రమాదాన్ని, తొక్కిసలాటను ఆపేందుకు ఏమేం ముందస్తు ఏర్పాట్లు చేశారు? ఫుడ్ పాయిజనింగ్‌కు తావు లేకుండా పరిశుభ్రంగా భోజనాలు, ప్రసాదం తయారీకి చేసే ఏర్పాట్లు ఏమిటి? వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాలు ఏమిటి? అనే అంశాల ఆధారంగా బీమా పాలసీ రేటును బీమా కంపెనీ నిర్ణయిస్తుంది.

### ఈ పాలసీ కవర్ చేసే అంశాలివీ

గణేశుడికి అలంకరించే బంగారం, వెండి ఆభరణాలను పాలసీ కవర్ చేస్తుంది. గణేశ్ మండపం, దానిపై చేసే అలంకరణలు, సెట్టింగ్స్, ఫర్నీచర్, విద్యుత్ ఏర్పాట్లతో పాటు మండపం ప్రాంగణం బీమా పాలసీలో కవర్ అవుతాయి. వీటికి అగ్ని ప్రమాదాలు, ఇతరత్రా ప్రమాదాల నుంచి కవరేజీ లభిస్తుంది.

ఈ వేడుకలకు అగ్నిప్రమాదం, దొంగతనం, భూకంపం, ప్రమాదాల వల్ల నష్టం జరిగితే పాలసీ కవర్ చేస్తుంది. వినాయక నిమజ్జన శోభాయాత్ర సమయంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినా దీనిలో కవర్ అవుతాయి.వేడుకల సందర్భంగా నిర్వహించే భారీ సమావేశాలకు సంబంధించిన నష్టాలకు రూ.30 కోట్ల దాకా కవరేజీ లభిస్తుంది.వేడుకల నిర్వహణలో భాగమయ్యే స్వచ్ఛంద సేవకులు, కార్మికులు, వంటవారు, పూజారులు, సెక్యూరిటీ గార్డులు, వాలెట్ సిబ్బందిని బీమా పాలసీ కవర్ చేస్తుంది. విధి నిర్వహణలో ఉండగా గాయం లేదా మరణం సంభవిస్తే పరిహారం అందుతుంది.ప్రమాదాలు, తొక్కిసలాటలు, ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలను సైతం పాలసీ కవర్ చేస్తుంది.

### గణేశ్ ఉత్సవ మండళ్ల 'బీమా' వ్యయాలు పైపైకి

గణేశ్ మండపానికి బీమా పాలసీని తీసుకునే విషయంలో ముంబయిలోని జీఎస్‌బీ సేవా మండల్ తన రికార్డును తానే తిరగరాసింది. అది 2023లో రూ.360.40 కోట్లు, 2024లో రూ.400.58 కోట్లు, ఈ ఏడాది(2025లో) రూ.474.4 కోట్లు విలువైన బీమా పాలసీలను తీసుకుంది. అంటే బీమా పాలసీని తీసుకునేందుకు పెట్టే ఖర్చును ఏటా పెంచుతోంది. ముంబయిలోని ఇతర ప్రసిద్ధ గణేశ్ ఉత్సవ మండళ్లు కూడా తాము నిర్వహించే వేడుకలకు బీమా పాలసీలను తీసుకుంటున్నాయి. ఉదాహరణకు ముంబయిలో ఎక్కువగా భక్తులు సందర్శించుకునే 'లాల్‌బాగ్చా రాజా' గణపతి కోసం 2024 సంవత్సరంలో రూ.32.76 కోట్ల బీమా పాలసీని తీసుకున్నారు.ఇదిలా ఉండగా, గణేశ్ ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీ, భారీ విరాళాలు, పూల అలంకరణలు, సాంకేతిక పరికరాల ఏర్పాటు, మరియు వెలకట్టలేని కళాకృతుల వల్ల సంభవించే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ బీమా పాలసీలను తీసుకుంటున్నారు. ఈ పాలసీలు మనుషుల ప్రాణహాని నుంచి ఆస్తి నష్టాల వరకు వివిధ విభాగాలను కవర్ చేస్తాయి. ఈ బీమా పాలసీలు ఉపయోగపడతాయి.

# ఆసియాలోనే వస్త్ర మార్కెట్ రారాజు 'గాంధీనగర్ మార్కెట్'

## 55 వసంతాలను పూర్తి చేసుకున్న ఢిల్లీలోని రెడీమేడ్ క్లాత్ హబ్-'గాంధీనగర్ మార్కెట్ అసోసియేషన్' స్వర్ణోత్సవాల వేళ

### 'వస్త్రిక - 2025' ఫెయిర్-లక్కీడ్రాలో రూ.50 లక్షలు విలువైన బహుమతులు



ఆసియా ఖండంలోని అతిపెద్ద రెడీమేడ్ దుస్తుల మార్కెట్ మన దేశంలోనే ఉంది. దీని నుంచి నిత్యం వివిధ ఆసియా దేశాలు, ఐరోపా దేశాలకు రెడీమేడ్ దుస్తులు ఎగుమతి అవుతుంటాయి. ప్రత్యేకించి శీతాకాలం, వేసవి కాలంలో ధరించే దుస్తుల కోసం ఈ మార్కెట్‌లోని 15వేలకు పైగా దుకాణాలకు పెద్దఎత్తున విదేశాల నుంచి ఆర్డర్లు వస్తుంటాయి. ఇక భారత్‌లోని వివిధ రాష్ట్రాల వ్యాపారులు వచ్చి ఇక్కడ పెద్దఎత్తున రెడీమేడ్ వస్త్ర ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంటారు. హోల్‌సేల్, రిటైల్‌లో ప్రతిరోజు రూ.50 కోట్లకుపైగా విక్రయాలు జరుగుతుంటాయి. విశ్వ ఖ్యాతి గడించిన రాజధాని ఢిల్లీలోని "గాంధీనగర్ హోల్‌సేల్, రిటైల్ రెడీమేడ్ దుస్తుల మార్కెట్" ఏర్పాటై 55 ఏళ్లు గడిచిపోయాయి. ఈ మార్కెట్‌లోని వ్యాపారులు ఏర్పాటు చేసిన మొదటి మార్కెట్ అసోసియేషన్ కూడా ఆగస్టు 22న 50 సంవత్సరాలను పూర్తి చేసుకుంది. ఇంతకీ గాంధీనగర్ మార్కెట్ ఎలా ప్రారంభమైంది ? ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌గా ఎలా విస్తరించింది ? ఈ కథనంలో తెలుసుకుందాం.

### 10 రోజుల ఫెయిర్– రూ.50 లక్షల బహుమతులు

దేశ రాజధాని ఢిల్లీలో అనేక దుస్తుల మార్కెట్లు ఉన్నాయి. కానీ 1970 సంవత్సరంలో ఏర్పాటైన గాంధీనగర్ మార్కెట్ చరిత్ర మాత్రం ప్రత్యేకమైంది. అక్కడి వ్యాపారులంతా కలిసి ఏర్పాటుచేసిన మొట్టమొదటి 'గాంధీనగర్ మార్కెట్ అసోసియేషన్' ఆగస్టు 22 (శుక్రవారం) నాటికి 50 వసంతాలను పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా అది స్వర్ణోత్సవాలను జరుపుకుంటోంది. ఇందులో భాగంగా అసోసియేషన్‌లోని వ్యాపారులంతా కలిసి 'వస్త్రిక–2025' పేరుతో 10 రోజుల బహిరంగ వస్త్ర ప్రదర్శన (ఓపెన్ మార్కెట్ ఫెయిర్)ను ఏర్పాటు చేశారు. ఇందులో కనీసం రూ.15వేల కొనుగోలు చేసిన వారికి ప్రతిరోజు సాయంత్రం లక్కీ డ్రా ద్వారా బహుమతులు ఇవ్వనున్నారు.

### "గాంధీనగర్ హోల్‌సేల్, రిటైల్ రెడీమేడ్ దుస్తుల మార్కెట్"

లక్కీడ్రాలో ఎంపికయ్యే వ్యాపారులకు ఎల్‌ఈడీ టీవీ, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, స్కూటీ వంటి విలువైన బహుమతులను అందించనున్నారు. 10 రోజుల ఓపెన్ ఫెయిర్ ముగిసేలోగా రూ.50 లక్షలు విలువైన బహుమతులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. గాంధీనగర్ మార్కెట్‌లో కొనుగోళ్లను పెంచేందుకు ఈ ఓపెన్ ఫెయిర్‌ను ఏర్పాటు చేశామని గాంధీనగర్ హోల్‌సేల్ రెడీమేడ్ గార్మెంట్స్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ శర్మ తెలిపారు.

### 1970లో ఇలా మొదలైంది!

ఢిల్లీలోని గాంధీనగర్ ఏరియాకు చెందిన చాలా కుటుంబాలు కుట్టుపని, ఎంబ్రాయిడరీ వర్క్‌ను తరతరాలుగా చేస్తున్నాయి. అయితే ఇందుకు నాంది పడింది మాత్రం 1970 సంవత్సరంలోనే. ఆ ఏడాది గాంధీనగర్ ఏరియాలోని ఇళ్లలో కుట్టుపని చేయడం, ఎంబ్రాయిడరీ వర్క్ చేయడం గణనీయంగా పెరిగింది. దేశ విభజన సమయంలో పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చేసిన చాలామంది పంజాబీలు, సిక్కు వర్గీయులు ఢిల్లీలోని గాంధీనగర్ ఏరియాలోనే స్థిరపడ్డారు. వారంతా పాక్‌లో ఉండగా రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీల్లో, వస్త్ర కర్మాగారాల్లో పనిచేసేవారు. గాంధీనగర్ ఏరియాలోనూ వారు రెడీమేడ్ దుస్తుల తయారీ పనినే చేయసాగారు. కాలక్రమంలో గుజరాత్ రాష్ట్రం వంటి వస్త్ర హబ్ నుంచి కూడా తయారీ నిపుణులు ఇచ్చి గాంధీనగర్ దుస్తుల మార్కెట్‌లో చోటును సంపాదించుకున్నారు.

### దుస్తుల తయారీ, సేల్స్ ఎలా పెరిగాయో తెలుసా ?

1970వ దశకం తొలినాళ్లలో గాంధీనగర్ ఏరియా ప్రజలు తాము తయారు చేసే దుస్తులను ఫుట్‌పాత్ పై, ఇళ్ల ఎదుట ఉంచి విక్రయించేవారు. క్రమంగా సేల్స్ పెరిగాయి. దీంతో వారు చిన్నపాటి కుట్టు యంత్రాలను కొనుగోలు చేసి, ఇళ్లలోనే దుస్తుల తయారీని పెంచారు. విక్రయాలు మరింతగా పెరగడంతో, 1985 సంవత్సరం తొలినాళ్లలో ఢిల్లీలోని వివిధ ప్రదేశాల్లో దుకాణాలను ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. ఆ తర్వాత వివిధ రాష్ట్రాల వ్యాపారులు గాంధీనగర్ మార్కెట్‌ను సందర్శించడం ప్రారంభించారు. వారు భారీగా ఆర్డర్లు ఇస్తుండడంతో, గాంధీనగర్ మార్కెట్ వ్యాపారుల దశ తిరిగింది.

చాలామంది తమతమ ఇళ్లలోనే దుకాణాలను తెరిచి, రెడీమేడ్ దుస్తులను విక్రయించారు. విదేశాల నుంచి కూడా ఇక్కడి వ్యాపారులకు ఆర్డర్లు మొదలయ్యాయి. ఫలితంగా అప్పటివరకు అశోక్ గల్లీ (అశోక్ బజార్)కే పరిమితమైన గాంధీనగర్ మార్కెట్ విస్తరించింది. ఆర్య సమాజ్ గల్లీ, జనతా గల్లీ, నెహ్రూ గల్లీ, దుర్గా మందిర్ వాలీ గల్లీ, ముఖర్జీ గల్లీ, మహావీర్ గల్లీ, గురు నానక్ గల్లీ, దుర్గా గల్లీలలోనూ రెడీమేడ్ దుస్తుల తయారీ కర్మాగారాలతో పాటు విక్రయ కేంద్రాలు వెలిశాయి. కాలక్రమంలో ఈ ఏరియాల్లోని పెద్ద దుకాణాలు షోరూంలుగా రూపాంతరం చెందాయి. రాంనగర్ మార్కెట్, సుభాష్ రోడ్‌లోని మార్కెట్‌లోనూ దుకాణాల సంఖ్య బాగా పెరిగింది.

### ఏయే వెరైటీల దుస్తులు లభిస్తాయి ?

గాంధీనగర్ మార్కెట్ అంటే ఆషామాషీ విషయం కాదు. ఇక్కడ తయారయ్యే దుస్తులు ఐరోపా దేశాల్లోనూ బాగా సేల్ అవుతుంటాయి. నాణ్యంగా ఉండటంతో పాటు ధర తక్కువ కావడంతో వాటిని ఐరోపా దేశాల్లో ఉండే దిగువ మధ్య తరగతి వర్గం ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. ఫ్యాన్సీ, డిజైనర్, ఫార్మల్ నుంచి మొదలుకొని అన్ని రకాల ఎంబ్రాయిడరీ దుస్తులను తయారు చేసే యూనిట్లు ఈ మార్కెట్ పరిధిలో ఉన్నాయి. జీన్స్, టీ షర్టులు, షర్టులు, పిల్లల దుస్తులు వివిధ వెరైటీల్లో ఇక్కడ లభిస్తాయి. హోల్‌సేల్, రిటైల్‌లో ఈ మార్కెట్‌లో ప్రతిరోజూ రూ.50 కోట్లకుపైగా సేల్స్ జరుగుతుంటాయి.

### ఢిల్లీ సర్కారుకు, కేంద్ర ప్రభుత్వానికి భారీ ఆదాయం

ఢిల్లీ ప్రభుత్వానికి గాంధీనగర్ క్లాత్ మార్కెట్ నుంచి ఏటా భారీ ఆదాయం వస్తోంది. ఈ మార్కెట్ నుంచి కేంద్ర ప్రభుత్వానికీ మంచి జీఎస్టీ వసూళ్లు వస్తున్నాయి. ఇక్కడి వ్యాపారుల్లో 90 శాతం కంటే ఎక్కువ మంది బిల్లులతో సర్టిఫైడ్ లావాదేవీలు చేస్తారు. అయినప్పటికీ ఢిల్లీ ప్రభుత్వం, మున్సిపల్ కార్పొరేషన్ గత 10–12 ఏళ్లలో గాంధీనగర్ మార్కెట్‌లో పెద్దగా అభివృద్ధి పనులను చేయలేదు. ప్రస్తుత బీజేపీ సర్కారు ఈ ఏరియాలో అభివృద్ధి పనులు మొదలుపెట్టింది. క్రమంగా ఇక్కడి సమస్యలన్నీ పరిష్కారమవుతాయని వ్యాపారులు, స్థానికులు ఆశిస్తున్నారు.

### గాంధీ నగర్ మార్కెట్‌లోని 3 భాగాలివీ!

"గాంధీ నగర్ దుస్తుల మార్కెట్ ప్రధానంగా 3 భాగాలు. వీటిలో మొదటిది అశోక్ గల్లీ (అశోక్ బజార్). ఇది చాలా పాత, అతిపెద్ద రెడీమేడ్ క్లాత్ మార్కెట్. రెండోది రాంనగర్ రెడీమేడ్ మార్కెట్. మూడోది సుభాష్ రోడ్ మార్కెట్. ఈ మూడు మార్కెట్లు ఇప్పుడు వేగంగా విస్తరిస్తున్నాయి" అని గాంధీనగర్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్ సిక్కా తెలిపారు.

### అందుకే అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది!

"గాంధీనగర్‌లోని అశోక్ బజార్, సుభాష్ బజార్ సహా పలు మార్కెట్లలో తయారయ్యే రెడీమేడ్ దుస్తులకు ఆసియా, ఐరోపా దేశాల్లోనూ డిమాండ్ ఉంది. ఇక్కడి నుంచి ఆయా దేశాలకు నిత్యం దుస్తులు ఎగుమతి అవుతుంటాయి. అందుకే ఇది ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెడీమేడ్ దుస్తుల మార్కెట్‌గా అవతరించింది" అని గాంధీనగర్ మార్కెట్ అసోసియేషన్ కోశాధికారి అనిల్ జైన్ చెప్పారు.

# అనిల్ అంబానీ నివాసాలపై సీబీఐ దాడులు

## రూ.2వేల కోట్లు మోసగించిన కేసు- ఏకకాలంలో తనిఖీలు




బ్యాంకుకు రూ.2వేల కోట్లు మోసగించిన కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్ ప్రమోటర్ అనిల్ అంబానీతోపాటు ఆ సంస్థ కార్యాలయాల్లో సీబీఐ దాడులు నిర్వహించింది. ముంబయిలోని అనిల్ అంబానీ నివాసం, ఆర్–కామ్ కార్యాలయాలు కలిపి ఆరు చోట్ల ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బ్యాంక్ రుణం దుర్వినియోగం, రుణం దారి మళ్లింపునకు సంబంధించిన కీలక దస్త్రాలు, డిజిటల్ ఆధారాల సేకరించటమే లక్ష్యంగా సోదాలు జరుపుతున్నట్లు పేర్కొన్నాయి.

### జూన్ 13వ తేదీన ఎస్‌బీఐ ప్రకటన

నష్టాల్లో చిక్కుకున్న టెలికాం సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) తీసుకున్న రుణాన్ని కొన్ని నెలల క్రితం మోసపూరిత చర్య అని ఎస్‌బీఐ నిర్ణయించింది. ఎస్‌బీఐకి రూ.2వేల కోట్లకుపైగా నష్టం కలిగించినందుకు ఆర్–కామ్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. ఆర్–కామ్, అనిల్ అంబానీ మోసానికి పాల్పడ్డారంటూ ఎస్‌బీఐ జూన్ 13న ప్రకటించింది. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం ఏదైనా ఒక బ్యాంకు, ఒక ఖాతాను 'మోసపూరితమైంద'ని వర్గీకరించాక, ఆ విషయాన్ని 21 రోజుల్లోగా ఆర్‌బీఐకి తెలపాలి.

### ఈడీ సోదాలు

కేసును సీబీఐ/పోలీసులకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే సీబీఐ కేసు నమోదు చేసింది. దీనిపై జూన్24న ఆర్‌బీఐకు రిపోర్టు చేసింది. అనిల్ అంబానీపై ఆరోపణలు రావడం వల్ల గతంలో ఈడీ కూడా సోదాలు చేపట్టింది. ఆయన్ను 10 గంటల పాటు ప్రశ్నించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసింది.

### అనధికారికంగా రూ.3 వేల కోట్ల రుణాలు!

ఈడీ ప్రాథమిక నివేదిక ప్రకారం, 2017–2019 మధ్య కాలంలో ఎస్ బ్యాంకు నుంచి అనధికారికంగా రూ.3 వేల కోట్ల రుణాలను ఇతరత్రా మార్గాల్లో మళ్లించాయి. రుణం మంజూరు చేయడానికి ముందు యాస్ బ్యాంక్ ప్రమోటర్లకు సంబంధిత సంస్థల్లో నిధులు బదిలీ అయినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. అనిల్ అంబానీ సంస్థలకు ఎస్ బ్యాంక్ ఇచ్చిన రుణాల్లో క్రెడిట్ అప్రూవల్ మెమోరాండమ్ పాతవి.

### రూ. 14 వేల కోట్లు ఇతర బ్యాంకుల్లో మోసానికి!

ఎటువంటి ఆర్థిక విశ్లేషణ లేకుండా పెట్టుబడులు ప్రతిపాదించడం బ్యాంక్ క్రెడిట్ పాలసీని ఉల్లఘంటన వంటి విషయాలను ఈడీ గుర్తించినట్లు చెప్పాయి. ఈ రుణాలను నిబంధనలను విరుద్ధంగా గ్రూప్ సంస్థలు, షెల్ కంపెనీలకు మళ్లించాయని ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఆ అంశంలో యెస్ బ్యాంక్ మాజీ ఎండీ ప్రమోటర్ రాణా కపూర్‌పై దాఖలైన మనీలాండరింగ్ కేసులో భాగంగా 2020లో అనిల్ అంబానీ ఈడీ ఎదుట విచారణకు హాజరయ్యారు. అదే తరహాలో మరో రూ.14వేల కోట్లు ఇతర బ్యాంకుల్లో మోసానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు.

### ఈడీ గుర్తించిన విషయాలు ఇవే!

ఆర్థికంగా బలహీనంగా ఉన్న సంస్థలకు రుణాలు, వాటికి సరైన డాక్యుమెంటేషన్ లేకపోవడం, రుణ గ్రహీతలకు ఒకే చిరునామా, సాధారణ డైరెక్టర్లు, ప్రమోటర్ సంస్థలకు నేరుగా రుణాల మళ్లింపు, జీపీసీ రుణాలను ఎవర్ గ్రీనింగ్ చేయడం, ఒకే రోజున రుణం దరఖాస్తు, మంజూరు, రుణాల మంజూరుకు ముందే డబ్బులు విడుదల, ఆర్థిక వివరాలను తప్పుగా చూపించడం వంటివి ఉన్నాయి.

# తక్కువ మొత్తాలతో ఎక్కువ రాబడి

## మీ ఆర్థిక లక్ష్యాలను సాకారం చేసే టాప్ 5 ప్రభుత్వ పథకాలు



ఆర్థిక భవిష్యత్తు సురక్షితంగా ఉండాలని ప్రతీ ఒక్కరు కోరుకుంటారు. అయితే అందరి ఆర్థిక లక్ష్యాలు ఒకేలా ఉండవు. బాలలు, యువత, మహిళలు, వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులు విభిన్నమైన ఆర్థిక లక్ష్యాలను కలిగి ఉంటారు. ఈ టార్గెట్లను నెరవేర్చేందుకు వేర్వేరు రకాల ప్రభుత్వ పొదుపు, పెట్టుబడి పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి పన్నును ఆదా చేయడంతో పాటు ఆకర్షణీయ–ంమైన రాబడిని, వడ్డీ ఆదాయాన్ని ఆర్జించిపెడతాయి. 2025 సంవత్సరంలో ప్రతీ భారతీయుడు తప్పకుండా తెలుసుకోవాల్సిన టాప్–10 ప్రభుత్వ పొదుపు, పెట్టుబడి పథకాలపై కథనమిది.

**1. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ :** మన దేశంలోని ఉద్యోగ, కార్మిక వర్గాల్లో చాలామంది పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)లోనే పెట్టుబడి పెడుతుంటారు. దీనికి 15 సంవత్సరాల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. అంటే మనం పెట్టుబడి పెట్టే మొత్తాన్ని ఆ వ్యవధిలోగా పీపీఎఫ్ నుంచి వెనక్కి తీసుకోలేం. అయితే 5 సంవత్సరాల తర్వాత పాక్షికంగా మన పెట్టుబడిని విత్‌డ్రా చేసుకుంటే జరిమానాలు ఉండవు. 7 శాతం నుంచి 8 శాతం దాకా వడ్డీరేటును పీపీఎఫ్ చెల్లిస్తుంది. లాంగ్ టర్మ్ పెట్టుబడి సాధనంగా ఇది చాలా బెస్ట్. ఇందులోని పెట్టుబడులపై సెక్షన్ 80%జ% కింద పన్ను ప్రయోజనాలనూ పొందొచ్చు.

### నెలకు రూ.1000 పెట్టుబడి పెడితే ఎంత వస్తుంది?

ఒకవేళ మనం పీపీఎఫ్‌లో ప్రతినెలా రూ.1000 పెట్టుబడి పెడితే 15 ఏళ్లలో రూ.1.80 లక్షలు జమ అవుతాయి. దీనిపై 7.1 శాతం వడ్డీరేటు చొప్పున రూ.1.12 లక్షల రాబడి వస్తుంది. అసలు, వడ్డీ రాబడి కలుపుకొని మన చేతికి మొత్తం రూ.2.92 లక్షల దాకా అందుతాయి.

**2. సుకన్య సమృద్ధి యోజన:**మీ కుమార్తె భవిష్యత్తును సురక్షితం చేసుకోవాలని అనుకుంటున్నారా ? అయితే సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై )లో చేరండి. 10 ఏళ్లలోపు బాలికల పేరుపై మాత్రమే ఈ స్కీంలో పెట్టుబడి పెట్టొచ్చు. బాలిక ఉన్నత విద్య, వివాహ సమయానికి నిర్దిష్ట మొత్తాన్ని పొందాలని భావించే తల్లిదండ్రులు ఈ పథకంలో చేరొచ్చు. దీనిలో పెట్టే పెట్టుబడులపై ప్రస్తుతం 7.6 శాతం దాకా వడ్డీని చెల్లిస్తున్నారు. సెక్షన్ 80సి కింద డిపాజిట్లు, విత్‌డ్రాలపై పన్ను ఆదాను సైతం పొందొచ్చు.

### ప్రతినెలా కనీసం రూ.250

సుకన్య సమృద్ధి యోజన స్కీంలో ప్రతినెలా కనీసం రూ.250 చొప్పున కూడా జమ చేసుకోవచ్చు. ఒక ఆర్థిక సంవత్సరం వ్యవధిలో రూ.1.50 లక్షల దాకా డిపాజిట్ చేయొచ్చు.

**3.అటల్ పెన్షన్ యోజన :**రిటైర్మెంట్ సెక్యూరిటీని అందించే పెన్షన్ పథకం అటల్ పెన్షన్ యోజన (ఏపీవై – . ఇది అసంఘటిత రంగాలలో పనిచేసే వారి భవిష్యత్తును పదిలంగా మారుస్తుంది. ఇందుకోసం ప్రతినెలా కొంత మొత్తాన్ని ఈ పథకంలో డిపాజిట్ చేయాలి. దీనికి ప్రతిగా 60 ఏళ్ల వయసు తర్వాత కనీస నెలవారీ పెన్షన్ జీవితాంతం లభిస్తుంది. 60 ఏళ్ల వయసు వచ్చే వరకు మనం ప్రతినెలా డిపాజిట్ చేసే మొత్తం ఆధారంగా నెలవారీ పెన్షన్‌ను నిర్ణయిస్తారు. కనీస నెలవారీ పెన్షన్ రూ.1,000 నుంచి మొదలవుతుంది.

# ఫాస్టాగ్ ఏడాది పాస్ నిబంధనలు పాటించకుంటే రూ.3,000 నష్టమే




మనం హైవేల మీద ప్రయాణం చేసేటప్పుడు టోల్ బూత్‌ల దగ్గర ఆగకుండా, క్యాష్ చెల్లించకుండా వెళ్లిపోవాలంటే ఫాస్టాగ్ ఏడాది పాస్ ఓ మంచి ఆప్షన్. కానీ, ఈ పాస్ తీసుకునేముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే మాత్రం మీరు రూ.3,000 నష్టపోయే ఛాన్సుంది. అది ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ ప్రకారం, ఈ ఫాస్టాగ్ ఏడాది పాస్ ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్‌ల కోసం రూపొందించబడింది. దీంతో టోల్ ప్లాజాల దగ్గర ఆగకుండా, క్యాష్ చెల్లించకుండా స్మూత్‌గా ప్రయాణం చేయవచ్చు.

### ఈ పాస్ ఎక్కడ కొనొచ్చు?

ఫాస్టాగ్ ఏడాది పాస్ కొనడం ఈజీ. దీనికోసం టోల్ బూత్ దగ్గరకి వెళ్లాల్సిన పనిలేదు. మీరు ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ లేదా హైవే యాత్ర మొబైల్ యాప్ ద్వారా ఈ పాస్‌ని తీసుకోవచ్చు. ఈ పాస్ ఒక ఏడాది లేదా 200 ట్రిప్స్‌కి పని చేస్తుంది. ఏది ముందు అయిపోతే అది. అంటే, సంవత్సరం గడువు ముగిసినా లేదా 200 ట్రిప్స్ పూర్తయినా ఈ పాస్ ఎక్స్‌పైర్ అవుతుంది.

### యాక్టివేషన్ ఎలా జరుగుతుంది?

పాస్ కొన్న తర్వాత యాక్టివేషన్ ప్రాసెస్ ఈజీగా అవుతుంది. ముందుగానేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మీ వాహనం ఈ పాస్‌కి అర్హత ఉందా లేదా అని చెక్ చేస్తుంది. అన్నీ ఓకే అయితే మీరు రూ.3,000 చెల్లించాలి. పేమెంట్ చేసిన రెండు గంటల్లోనే మీ పాస్ యాక్టివేట్ అవుతుంది. అంటే మీరు హైవేల మీద టోల్ పాయింట్ల దగ్గర ఆగకుండా ఫ్రీగా ట్రావెల్ చేయవచ్చు.

### కానీ ఇవి పాటించకపోతే మాత్రం రూ.3 వేలు లాస్

మీ ఫాస్టాగ్‌ని వాహన రిజిస్ట్రేషన్ నంబర్ తో అప్‌డేట్ చేసుకోవాలి.మీ ఫాస్టాగ్ ను విండ్ స్క్రీన్‌పై సరిగ్గా అతికించాలి.అది మీ వాహనం రిజిస్ట్రేషన్ నంబర్‌తో లింక్ అయి ఉండాలి.ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లో ఉండకూడదు.ఒకవేళ మీ ఫాస్టాగ్ లూజ్‌గా ఉంటే లేదా చేతిలో పట్టుకుని స్కాన్ చేసినా, తప్పుగా ఇన్‌స్టాల్ చేసినా అది పని చేయదు. దీంతో మీరు రూ.3,000 నష్టపోయే ఛాన్సుంది.

ఫాస్టాగ్ ఏడాది పాస్ మీరు రిజిస్టర్ చేసిన వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. దీన్ని వేరే కారులో ఉపయోగిస్తే, అది డీయాక్టివేట్ అయిపోతుంది. కేవలం చాసిస్ నంబర్‌తో రిజిస్టర్ అయిన ఫాస్టాగ్‌లు ఈ పాస్‌కి అర్హత లేదు.

### రూ.3,000 నష్టం రాకుండా ఏం చేయాలి?

**ఫాస్టాగ్ సరిగ్గా ఇన్‌స్టాల్:** విండ్‌స్క్రీన్ మీద సరైన ప్లేస్‌లో అతికించాలి. లూజ్‌గా లేదా తప్పుగా ఉంటే స్కాన్ కాదు.

**విఆర్ ఎన్ అప్‌డేట్ చేయి:** మీ ఫాస్టాగ్ వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌తో లింక్ అయి ఉండాలి

మీ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లో లేదని కన్ఫర్మ్ చేసుకోవాలి

# టికెట్ ఉంటేనే స్టేషన్‌లోకి అనుమతి

## న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి ట్రయల్-రాబోయే మూడు గంటల్లో నడిచే రైళ్లకు మాత్రమే వర్తింపు-దీని వలన ప్రయాణికులకు సీట్లు లభించడం సులభతరం-ప్రయాణం మరింత సురక్షితంగా, సౌకర్యవంతం-ట్రయల్ విజయవంతమైతే దేశ వ్యాప్తంగా అమలుకు రైల్వే కీలక నిర్ణయం..

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో రద్దీని నియంత్రించడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి రైల్వేలు ఒక పెద్ద అడుగు వేయ–బోతున్నాయి. ఇప్పుడు చెల్లుబాటు అయ్యే టిక్కెట్లు ఉన్న ప్రయాణికులకు మాత్రమే స్టేషన్‌లోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. ఈ ప్రయోగం ఒక నెల పాటు కొనసాగుతుంది. అలాగే విజయవంతమైతే దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో భారీ రద్దీ కారణంగా న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ప్రమాదం జరిగింది. ఉత్తర రైల్వేసిపిఆర్ఓ హిమాన్షు శేఖర్ చెప్పిన ప్రకారం.. దీని తరువాత స్టేషన్‌లోని గందరగోళాన్ని, రిజర్వ్ చేయని కోచ్‌లలో రద్దీని నియంత్రించడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని రైల్వే నిర్ణయించింది. ఈ క్రమంలో ఈ ట్రయల్‌ను ప్రారంభిస్తున్నారు.

రైల్వే బోర్డు గతంలో కూడా ఒక విజయవంతమైన ప్రయోగాన్ని నిర్వహించింది. దీనిలో ప్రతి రిజర్వ్ చేయని కోచ్‌కు 150 టిక్కెట్లు మాత్రమే జారీ అయ్యాయి. సాఫ్ట్‌వేర్ వ్యవస్థలో నిర్దేశించిన పరిమితిని చేరుకున్న వెంటనే టిక్కెట్ల జారీ ఆగిపోతుంది. ఈ వ్యవస్థ జనసమూహాన్ని చాలా వరకు నియంత్రించగలదని అధికారులు విశ్వసిస్తున్నారు. ప్రస్తుతానికి రిజర్వ్ చేయని టిక్కెట్లపై పరిమితి లేదు. ప్రయాణికులు కౌంటర్ లేదా మొబైల్ యాప్ నుండి తమకు కావలసినన్ని టిక్కెట్లను తీసుకోవచ్చు.

### పండుగల సమయంలో రైళ్లలో గందరగోళం:

దీని కారణంగా 80 మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించగల కోచ్‌లో 300 నుండి 400 మంది ప్రయాణికులు ఉంటున్నారు. పండుగల సమయంలో రైళ్లలో గందరగోళం ఎందుకు ఉంటుంది. కొత్త నియమం ప్రకారం.. ప్రారంభ స్టేషన్ నుండి ప్రతి అన్‌రిజర్వ్ కోచ్‌కు 150 టిక్కెట్లు మాత్రమే జారీ చేయనున్నారు. ఇంటర్మీడియట్ స్టేషన్లలో 20 శాతం అదనపు టిక్కెట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఉదాహరణకు ఒక రైలుకు 4 కోచ్‌లు ఉంటే ప్రారంభ స్టేషన్ నుండి 600 టిక్కెట్లు మాత్రమే జారీ చేస్తారు.



### మూడు గంటలు నడిచే రైళ్లలో..

రైల్వే వర్గాల సమాచారం ప్రకారం.. ఈ వ్యవస్థ రాబోయే మూడు గంటల్లో నడిచే రైళ్లకు మాత్రమే వర్తిస్తుంది. దీని వలన ప్రయాణికులకు సీట్లు లభించడం సులభతరం అవుతుంది. అలాగే ప్రయాణం మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారుతుంది. ఈ ట్రయల్ విజయవంతమైతే దేశ వ్యాప్తంగా అమలు చేయాలని రైల్వే యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం పండుగలు, సెలవు దినాలలో ప్రయాణించడం గతంలో కంటే మరింత సౌకర్యవంతంగా మారుతుంది. రైల్వేల ఈ అడుగు ప్రయాణికులకు పెద్ద ఉపశమనం కలిగించవచ్చు.

ఈ ట్రయల్ విజయవంతమైతే దేశ వ్యాప్తంగా అమలు చేయాలని రైల్వే యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రైల్వేల ఈ అడుగు ప్రయాణికులకు పెద్ద ఉపశమనం కలిగించవచ్చు.

Keshav Memorial Engineering College
(Approved by AICTE & Affiliated to Osmania Univeristy), Non-minority Institution
Survey No. 35, Kachavanisinagram (V), Ghatkesar (M) Medchal - Malkajgiri Dist.
Ph. no.: 04-029560274 | www.kmec.in
Spot admissions for CSM (Convenor Quota) - 2025

Spot admissions will be held for the left-over seats in CSM branches as per vacancies given by The Convenor, TGEAPCET on 26/08/2025, time 10.00 AM. to 12.00 PM. Vacancy details and categories are displayed on TGEAPCET portal. Those who have not taken admission anywhere and holding all original certificates on hand can attend the spot admission along with their parents. If granted admission, Parent should be ready to pay the tuition fee Rs. 70,000/- (DD Payable at Hyderabad) + 5,500/- for Osmania Affiliation fees plus other government prescribed fee of Rs. 1,300/- (TGEAPCET Qualified students) & Rs. 2,100/- (Non Qualified students).
Allotment will be made as per relevant guidelines.
No fees reimbursement is applicable for spot admissions.
Date: 25.08.2025 Principal

CMR ENGINEERING COLLEGE (CMRN)
(Approved by AICTE, Affiliated to JNTUH & Accredited by NBA & NAAC)
Kandlakoya (V), Medchal Road, Hyderabad - 501 401
Ph. Nos: 9248727229

TGEAPCET SPOT ADMISSIONS – I-B.Tech. NOTIFICATION – 2025

I-B.Tech. in ECE-10 seats are available after Cancellation/internal sliding. Interested candidates can attend for Spot Admissions in the above address with all original certificates on 26-08-2025 at 10:00 A.M. by paying registration fee (Non-Refundable) of Rs.1300/- for TGEAPCET – 2025 Qualified Candidates and Rs.2100/- for Not Qualified Candidates. The seats will be filled as per guidelines prescribed by Convener, TGEAPCET – 2025.

Date: 24.08.2024 Sd/- Secretary



పరిస్థితులు అనేవి మనిషి అధీనంలో లేనివి, కానీ మనిషి ప్రవర్తన మాత్రం అతని స్వశక్తి పైనే ఆధారపడి ఉంటుంది కాబట్టి ఎవరి ప్రవర్తనకు వారే బాధ్యులు.......!!
బి.ఆర్. అంబేడ్కర్



విద్య లక్ష్యం సంపాదన కాదు, విద్య వివేకాన్ని, విమర్శనాశక్తిని అందించాలి.
-సర్దార్ వల్లభాయ్ పటేల్



ఒక్కక్షణం సహనం కొండంత ప్రమాదాన్ని దూరం చేస్తే, ఒక్క క్షణం అసహనం మొత్తం జీవితాన్ని నాశనం చేస్తుంది.
డా. రాజేంద్రప్రసాద్

# త్వరలో 6జీ రాబోతోంది

● ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి భారత్ సిద్ధం ● ఇందుకు రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ మా మంత్రం ● ప్రపంచపు 3వ అతిపెద్ద ఆర్థికశక్తిగా మారటం ఖాయం ● 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరణ ● 'పరిశోధనాభివృద్ధిలో పెట్టుబడులకు పెంచాలి. ● త్వరలోనే 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎగుమతి ● ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ మంత్రంతో ఆర్థిక మందగమనాన్ని అధిగమించేందుకు ప్రపంచానికి సహాయపడగల స్థితిలో భారత్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్‌లో మాట్లాడిన మోదీ భారత్ త్వరలో ప్రపంచపు 3వ అతిపెద్ద ఆర్థికశక్తిగా మారి 2047 నాటికి అభివృద్ధి




చెందిన దేశంగా అవతరించనుందని చెప్పారు. సంస్కరణలు తమ ప్రభుత్వానికి నిబద్ధత, నమ్మకంతో కూడిన విషయమన్న ఆయన దీపావళికి ముందు జీఎస్టీ సంస్కరణలు పూర్తి చేసి ధరలను తగ్గిస్తామన్నారు.'పరిశోధనాభివృద్ధిలో పెట్టుబడులకు పెంచాలి. ప్రైవేటు రంగాలు శుద్ధ ఇంధనం, బ్యాటరీ స్టోరేజ్, క్వాంటం టెక్నాలజీలపై దృష్టి పెట్టాలి. త్వరలో ప్రపంచ వృద్ధిలో భారత్ 20 శాతం సహకారం అందిస్తుంది. ఆర్థిక లోటు 4.4శాతానికి తగ్గనుంది. బ్యాంకులు బలంగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నాయి. 2014 తర్వాత ఆటోమొబైల్ ఎగుమతులు 50వేల కోట్ల నుంచి1.2 లక్షలకోట్లకు పెరిగాయి. ఇప్పటికే సాధించిన దానితో సంతృప్తి చెందడం నా స్వభావం కాదు. అదే విధానం మన సంస్కరణలకు మార్గనిర్దేశం చేస్తుంది. మనకు సంస్కరణలు ఒత్తిడి, సంక్షోభం వల్ల కలిగేవి కావు. అవి కేవలం నిబద్ధత, నమ్మకంపై ఆధారపడి ఉంటాయి. ఆర్థి వ్యవస్థ ప్రాథమిక అంశాలు బలంగా ఉన్నప్పుడు దాని పునాది బలంగా ఉంటుంది. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి సంపూర్ణ శక్తితో ముందుకు సాగుతోంది. అభివృద్ధికి పునాది ఆత్మనిర్భర భారత్.' అని ఆయన స్పష్టం చేశారు.

మేడ్ ఇన్ ఇండియా 6జిపై మనం వేగంగా పనిచేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. 'సెమీకండక్టర్ తయారీ భారతదేశంలో 50-60 సంవత్సరాల క్రితమే ప్రారంభమై ఉండేది. కానీ అప్పుడు భారత్ ఆ అవకాశాన్ని కోల్పోయింది. తర్వాత చాలా ఏళ్లు అదే కొనసాగింది. ఇప్పుడు మనం ఆ పరిస్థితిని మార్చాం. సెమీకండక్టర్ సంబంధిత కర్మాగారాలు భారత్‌లోకి వస్తున్నాయి. ఈ సంవత్సరం చివరి నాటికి మొదటి మేడ్ ఇన్ ఇండియా చిప్ మార్కెట్లోకి వస్తుంది. అలాగే భారత్? ఇప్పుడు మెట్రో కోచ్‌లు, రైలు కోచ్‌లు, రైలు లోకోమోటివ్‌లు ఎగుమతి చేయడం ప్రారంభించింది. అలాగే భారత్ త్వరలో 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎగుమతి చేయడం అనే మరో మైలురాయిని చేరుకోనుంది. దీనికి సంబంధించిన ప్రధాన కార్యక్రమం ఆగస్టు 26న జరుగుతుంది' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'ఓటు బ్యాంకు రాజకీయాల్లోనే గత ప్రభుత్వాలు'**

ప్రతిపక్ష పార్టీల అంతరాయలు ఉన్నప్పటికీ ఇటీవల ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లోనూ ప్రభుత్వం సంస్కరణలను కొనసాగించిందని ప్రధాని మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు దేశాన్ని ఓటు బ్యాంకు రాజకీయాల్లో చిక్కుకుపోయాని విమర్శించారు. ఎన్నికలకు మించి ఆలోచించే దృక్పథం వారికి లేదని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, బాగా అభివృద్ధి చెందిన దేశాలకే సాధ్యమవుతుందని ఆ ప్రభుత్వాలు నమ్ముతున్నాయని పేర్కొన్నారు. అవసరమైనప్పుడు భారత్? ఆ దేశాల నుంచి దిగుమతి చేసుకోగలదని వ్యాఖ్యనించారు. ఆ ఆలోచన వల్లే భారత్? అనేక దేశాల కంటే చాలా సంవత్సరాలు వెనకబడిపోయిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ యుగం ప్రారంభమైనప్పుడు, ఆ సమయంలో ప్రభుత్వం అనిశ్చితంగా ఉందని ఆయన అన్నారు. 2జి యుగంలో, జరిగిన సంఘటనలు అందరికీ తెలిసినవేనని చెప్పారు. 2జి, 3జి,4జి టెక్నాలజీల కోసం భారత్?, విదేశీ దేశాలపై ఆధారపడి ఉందని అని అన్నారు.

## గగన్యాన్ మిషన్.. ఎయిర్ డ్రాప్ టెస్ట్ విజయవంతం



న్యూఢిల్లీ : భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్యాన్ అంతరిక్ష ప్రాజెక్టులో ఇస్రో మరో ముందడుగు వేసింది. క్రూ మాడ్యూల్కు సంబంధించిన తొలి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్టు ను విజయవంతంగా నిర్వహించింది. వాయుసేన, నౌకాదళం, డీఆర్డీవో, కోస్టార్డ సంయుక్త సహకారంతో ఈ పరీక్షలు చేపట్టింది. ఈ ప్రయోగంలో భాగంగా మాడ్యూల్ నమూనాను హెలికాప్టర్ సాయంతో నింగిలోకి తీసుకెళ్లి.. కిందికి జారవిడిచారు. పారాచూట్ల సాయంతో ఆ మాడ్యూల్ వేగాన్ని తగ్గించుకుంటూ. సముద్ర జలాల్లో సురక్షితంగా దిగింది. మానవసహిత అంతరిక్ష ప్రయోగాల సమయంలో వ్యోమగాములు భూమికి సురక్షితంగా తిరిగి వచ్చేందుకు దీన్ని ఉపయోగిస్తారు. మాడ్యూల్ భూవాతావరణంలోకి ప్రవేశించిన అనంతరం దాని వేగ నియంత్రణ, ల్యాండింగ్ విషయంలో పారాచూట్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్టమైన ఈ వ్యవస్థ పనితీరును పరీక్షించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు సమాచారం. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో చేపట్టిన గగన్యాన్ మిషన్లో భాగంగా ఇస్రో అనేక పరీక్షలు నిర్వహిస్తోంది. జులైలో సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్ కు సంబంధించి రెండు హాట్ టెస్టులను విజయవంతంగా చేపట్టింది. 2027లో తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఇటీవల వెల్లడించారు.

## ఉక్రెయిన్ కు మరో 3,350 క్షిపణులు

### ఆమోద ముద్ర వేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్: ఉక్రెయిన్ గగనతల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మరో



3,350లకు పైగా ఎక్స్టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ క్షిపణులను ఆ దేశానికి అందించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఆయుధ ప్యాకేజీకి యూరోపియన్ దేశాలు నిధులు సమకూరుస్తున్నట్లు తెలిపాయి. దాదాపు ఆరు వారాల్లో ఈ క్షిపణులు కీవ్కు చేరుకుంటాయని సమాచారం. అయితే 240 నుంచి 450 కి.మీ పరిధి కలిగిన ఈఆర్ఏఎమ్ క్షిపణులను రష్యాపైకి ప్రయోగించాలంటే ఉక్రెయిన్ పెంటగాన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అమెరికా అధికారులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్కు మరిన్ని ఆయుధాలను సరఫరా చేసే విషయాన్ని అమెరికా ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు రష్యా భూభాగంలోని లక్ష్యాలను ఛేదించడానికి అమెరికా రూపొందించిన లాంగ్-రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్ (%ూూాజమీ%)ను వినియోగించకుండా పెంటగాన్ అడ్డుకుంటున్నట్లు పలు నివేదికలు సూచిస్తున్నాయి. మాస్కో చేపడుతున్న దాడులకు దీటుగా ఆయుధాలను ఉపయోగించకుండా కీవ్ సామర్థ్యాన్ని పరిమితం చేస్తోందని పేర్కొన్నాయి. యుద్ధం ముగింపునకు తాను ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇరుదేశాల నేతలు ముందడుగు వేస్తుండకపోవడంతో ట్రంప్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ( కీవ్కు సహాయంగా అగ్రరాజ్యం పలుమార్లు పెద్ద మొత్తంలో ఆయుధ సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్కు 32.2 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, అత్యాధునిక క్షిపణులు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని అమెరికా చట్టసభకు తెలియజేశామని విదేశాంగ శాఖ తెలిపింది. ఇందులో 15 కోట్ల డాలర్లు అమెరికా ఇప్పటికే అమ్మిన ఆర్మర్డ్ వాహనాల నిర్వహణకు, 17.2 కోట్ల డాలర్లు ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు వినియోగిస్తారు. ఉక్రెయిన్ దారుణమైన దాడులకు గురవుతున్న కారణంగా కీవ్కు మరిన్ని ఆయుధాలు పంపుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో మరోసారి క్షిపణులను అందజేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

## తొలి వ్యోమగామి హనుమంతుడు.. విద్యార్థులతో అనురాగ్ ఠాకూర్

ఉనా: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఆక్సియం మిషన్-4లో భాగంగా 20 రోజుల అంతరిక్ష పర్యటన చేసి ఇటీవల తిరిగొచ్చారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా 'నేషనల్ స్పేష్ డే' మరోసారి సాహసిక వ్యోమగాములను గుర్తు చేసుకుంటోంది. ఈ క్రమంలో అంతరిక్షానికి వెళ్లిన తొలివ్యక్తిగా ఎవరిని పరిగణించవచ్చు అంటూ బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆసక్తికరమైన ప్రశ్నను విద్యార్థులపై సంధించారు. తిరిగి ఆయనే 'పహనసుత హనుమాన్... తొలి వ్యోమగామి' అని సమాధానం చెప్పారు.

హిమాచల్ప్రదేశ్లోని ఉనాలోని ఓ స్కూలులో 'నేషనల్ స్పేస్ డే' సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హమీర్పూర్ ఎంపీ అనురాగ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి 'అంతరిక్షంలోకి తొలిసారి వెళ్లినదెవరు?' అని ప్రశ్నించారు. కొద్ది సేపు ఆగి... 'హనుమంతుడని నేను అనుకుంటున్నాను' అని నవ్వుతూ సమాధానమిచ్చారు.

# అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు

● చివరి స్థానంతో సరిపెట్టుకున్న బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ? ● ఏడిఆర్ తాజా నివేదిక పలు విషయాలను వెల్లడి

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా తన స్థానాన్ని నిలుపుకున్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.931 కోట్లకు పైగా ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ సీఎం పెమా ఖండు రూ.332 కోట్ల ఆస్తులతో రెండవ స్థానంలో ఉన్నారు. 31 మంది ముఖ్యమంత్రులలో ఈ ఇద్దరు బిలియనీర్లుగా ఉన్నారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ 15 లక్షల రూపాయలతో చివరి స్థానంతో సరిపెట్టుకున్నారు.

దేశంలోని 30 మంది ముఖ్యమంత్రులు ఇటీవల ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్-ఏడిఆర్ తాజా నివేదిక ఆయా విషయాలను వెల్లడించింది. దేశంలోని 30 మంది సీఎంల సగటు ఆస్తులు రూ.54.42 కోట్లు కాగా, ఆస్తుల మొత్తం రూ.1,632 కోట్లుగా పేర్కొంది. ఇద్దరు బిలియనీర్లు ముఖ్యమంత్రులు.

ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు టాప్‌లో ఉన్నారు. రూ.931 కోట్లకుపైగా ఆస్తులు ఆయనకు ఉన్నట్లు పేర్కొంది. చంద్రబాబు స్థాపించిన హెరిటేజ్ డెయిరీ సంస్థలో ఆయన ఫ్యామిలీ సభ్యుల వాటా సంపద పెరిగింది. హెరిటేజ్ కంపెనీలో వాటాదారులు 1,81,907 మంది ఉన్నారు. వారంతా జీవితకాలం ఉన్నవారు. ఈ సంస్థ పూర్తిగా డెయిరీ ఉత్పత్తులతో వ్యాపారం చేస్తోంది.

1995లో రూ.25 కోట్లుగా ఉన్న ఆ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ 2025 నాటికి రూ.4,500 కోట్లకు చేరింది. ఈ సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో స్థానం సంపాదించిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని చెప్పారు. హెరిటేజ్ తన ఉత్పత్తిని 1993లో ప్రారంభించింది. 1994లో ఐపీఓ విడుదల చేసింది. 54 రెట్లపైగా వాటాదారులు చేరడంతో బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో ఆ కంపెనీని లిస్టింగ్ చేశారు.

ఆ తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆ కంపెనీకి రాజీనామా చేశారు. ఆయన సతీమణి భువనేశ్వరి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆ సంస్థకు ఆమె ఎండీ కాగా, చంద్రబాబు కోడలు బ్రాహ్మణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. అయితే కోవిడ్ తర్వాత అప్పు నుంచి ఆ కంపెనీ బయటపడినట్టు తెలుస్తోంది. సెకండ్ ప్లేస్‌లో అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండు నిలిచారు. ఆయన ఆస్తులు రూ.332 కోట్లు. కర్ణాటక సీఎం సిద్దరామయ్య రూ.51 కోట్లలతో థర్డ్ ప్లేస్ దక్కించుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి రూ.30 కోట్ల ఆస్తి ఉండగా, కోటి రూపాయల అప్పు ఉన్నట్లు పేర్కొంది. సంపన్న సీఎంల జాబితాలో 7వ స్థానంలో నిలిచారు.

జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాకు రూ. 55 లక్షలు కాగా, కేరళ సీఎం పినరయి విజయన్‌కు కోటి ఆస్తి ఉన్నట్టు నివేదిక ప్రస్తావించింది. అప్పుల విషయానికి వస్తే



సీఎం పెమా ఖండుకు రూ.180 కోట్లు కాగా, సీఎం సిద్దరామయ్యకు రూ.23 కోట్లు ఉన్నట్లు పేర్కొంది. ఇక సీఎం చంద్రబాబుకు రూ.10 కోట్ల అప్పులు ఉన్నట్లు పేర్కొంది.

ఓవరాల్‌గా ఏడీఆర్ రిపోర్టు పరిశీలిస్తే.. 50 కోట్ల దాటిన ముఖ్యమంత్రులు ముగ్గురు మాత్రమే ఉన్నారు. అదే 11 కోట్ల నుంచి 49 కోట్ల మధ్య 9 మంది ఉన్నారు. అదే ఒక కోటి నుంచి 10 కోట్ల మధ్య 16 మంది కాగా, కోటి లోపు ఇద్దరు ముఖ్యమంత్రులు మాత్రమే ఉన్నట్లు ఆ రిపోర్టు సారాంశం.

# 'ఓట్ల చోరీ' తరువాత అధికార చోరీ

● విపక్ష ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చడమే బీజేపీ లక్ష్యం ● అందుకు 130వ రాజ్యాంగ సవరణ బిల్లు

● కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపణలు



పట్నా: ఓట్ల చోరీ తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ నిమగ్నమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. విపక్షాల ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చి వేసేందుకే కేంద్రం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. అరెస్టులను ఆయుధంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచడమే లక్ష్యంగా బీజేపీ ఈ బిల్లు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ఏదైనా కేసులో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టు అయ్యి వరుసగా 30 రోజులపాటు జైలులో ఉంటే, వారు పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. వాటిని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, 'ఈ బిల్లులు పౌరులు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలకు అవకాశం కల్పిస్తాయి. ఇది ప్రజాస్వామ్యంపై బుల్డోజర్ నడపడం లాంటిది' అని పేర్కొన్నారు.

హరియాణా, మధ్యప్రదేశ్లో నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు దిల్లీలోని ఇందిరా భవన్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖర్గే బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించే ప్రక్రియను బీజేపీ ముున్ముందు కొనసాగిస్తుందని, వాటి పట్ల జిల్లా అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఓటు అధికార్ యాత్ర' నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ప్రధాని మోదీ చొరబాటుదారుల అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. అవినీతి గురించి మాట్లాడుతున్న ప్రధాని అక్రమాలు చేసిన వారందరినీ పార్టీలో చేర్చుకొని మంత్రులు చేశారని ఖర్గే ఆరోపించారు.

**'కాంగ్రెస్ను బలోపేతం చేయాలి'**

ఈ సందర్భంగా, సంస్థాగతంగా కాంగ్రెస్ను బలోపేతం చేయాలని ఖర్గే డీసీసీ అధ్యక్షులకు సూచించారు. బూత్, మండల్ కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్యానెల్లోని వ్యక్తులు పార్టీకి విధేయులుగా ఉండేలా, కాంగ్రెస్ సిద్ధాంతం నుంచి చలించకుండా చూసుకోవాలని ఖర్గే సూచించారు. ఎవరు ప్రలోభపెట్టినా, కాంగ్రెస్కు విధేయులుగా ఉండే వ్యక్తులు పార్టీకి అవసరం అని నొక్కి చెప్పారు. అంతేకాదు, 'జిల్లా అధ్యక్షులకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీని తిరిగి అధికారంలోకి తేలేమని నేను, రాహుల్ గాంధీ గ్రహించాము. అందుకే డీసీసీలకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం' అని ఖర్గే తెలిపారు.

**'ఓట్ల చోరీని 6నెలల తర్వాత గుర్తించాం'**

"కర్ణాటకలోని మహాదేవపురలో ఓట్ల చోరీ గురించి మాకు ఆరు నెలల పరిశోధన తర్వాత తెలిసింది. దీని గురించే రాహుల్ గాంధీ వివరణాత్మకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడు బిహార్లో బీజేపీ, ఈసీ కలిసి ఎస్ఐఆర్ అనే కొత్త ఎత్తుగడను వేశాయి. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్లో ఈ అంశంపై చర్చించాలని మేము కోరాం. కానీ ఓటు చోరీ చర్చ జరగకుండా బీజేపీ జాగ్రత్తపడింది. ఇకపై ఎస్ఐఆర్ వంటి స్కీమ్లతో బీజేపీ మన ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. కనుక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దీనిపై చాలా అప్రమత్తంగా ఉండాలి. బీజేపీ వ్యక్తులు, బీఎల్ఓలు మన ప్రజల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తే, వెంటనే వారిని పట్టుకోవాలి. ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కాంగ్రెస్ ఇచ్చిన గిఫ్ట్ అని చెప్పాలి. ఎందుకంటే రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. దీని ద్వారా ప్రజాస్వామ్యంలో యువత పాల్గొనేలా చేశారు" అని మల్లికార్జున ఖర్గే చెప్పారు.

**'ప్రతిపక్ష నేతలను తొలగించే కుట్ర'**

"మన దేశంలో ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలు 193 కేసులు పెట్టాయి. కానీ వాటిలో కేవలం రెండు కేసుల్లో మాత్రమే నిందితులు దోషులుగా తేలారు. సీబీఐ చాలా మంది ముఖ్యంత్రులు, మంత్రులను అరెస్ట్ చేసి నెలల తరబడి జైలులో ఉంచింది. కానీ ఇప్పుడు తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని చెబుతోంది. ఒక వేళ కేంద్రం తెచ్చిన బిల్లులు పార్లమెంట్లో పాస్ అయితే, విపక్ష నేతలను అరెస్టులు అనే ఆయుధంతో బీజేపీ తొలగించే ప్రయత్నం చేస్తుంది" అని ఖర్గే ఆరోపించారు.

కేంద్రం తెచ్చిన బిల్లుల ప్రకారం, కనీసం ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించదగిన నేరాలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయితే, వారు వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే, వారు 31వ రోజున తమ పదవులు కోల్పోతారు.

Keshav Memorial College of Engineering
(Approved by AICTE & affiliated to JNTUH), Non-minority Institution
Koheda Road, Chintapalliduga(V), Ibrahimpatnam(M), RR Dist - 501510(T.S)
www.kmce.in
Spot admissions for CSM, ECE - 2025

Spot admissions will be held for the left-over seats in CSM, ECE branches as per vacancies given by The Convenor, TGEAPCET on 26/08/2025, time 10.00 AM. to 12.00 PM. Vacancy details and categories are displayed on TGEAPCET portal. Those who have not taken admission anywhere and holding all original certificates on hand can attend the spot admission along with their parents. If granted admission, Parent should be ready to pay the tuition fee Rs. 62,000/- (DD Payable at Hyderabad) + 5,500/- jntu affiliation fees plus other government prescribed fee of Rs. 1,300/- (TGEAPCET Qualified students) & Rs. 2,100/- (Non Qualified students).
Allotment will be made as per relevant guidelines.
No fees reimbursement is applicable for spot admissions.
Date: 25.08.2025 Principal

Estt : 2005
GEETHANJALI COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
Cheeryal (V), Keesara (M), Medchal Dist – 501 301
(Approved by AICTE, Accredited by NBA , NAAC with 'A' Grade, UGC Autonomous)
Phones : 9182058188
B - TECH SPOT ADMISSIONS 2025-26
Few seats are available in I year B.Tech in EEE, MEC & CIV after internal sliding. Interested candidates can attend for the spot admissions with all original certificates on 28-08-2025 at 10.00am in the college. Admissions will be made as per guidelines issued by the Convenor, TGEAPCET-2025
Sd/- Secretary

# అంతరిక్షం నుంచి అందమైన భారత్ చూసా

● హిందూ మహాసముద్ర మార్గంలో భారతావని రాత్రివేళ అద్భుతంగా కనిపించింది ● హైదరాబాద్ సూర్యోదయాన్ని 16సార్లు వీక్షించా ● యాక్సియం- 4 మిషన్ అనుభూతిని వివరించిన శుభాంశు శుక్లా

న్యూఢిల్లీ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత్ చాలా అందంగా కనిపించిందని భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా చెప్పారు. ప్రపంచంలోని ప్రత్యేక స్థానంలో, విశిష్ట ఆకారంలో ఉన్నందు వల్లే మన దేశం అలా కనిపించి ఉండొచ్చన్నారు. తాను భారతీయుడిని అయినందున ఈ మాట చెప్పడం లేదని, ఐఎస్ఎస్లోని ఏ వ్యోమగామిని అడిగినా ఈ విషయాన్నే చెబుతారని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి రాత్రి టైంలో హిందూ మహాసముద్ర మార్గంలో దక్షిణ దిశ నుంచి ఉత్తర దిశకు ఐఎస్ఎస్ వెళ్లేటప్పుడు, భారత్ చాలా అద్భుతంగా కనిపిస్తుందన్నారు.

గగన్యాన్ మిషన్ కోసం ఎంపికైన నలుగురు గగన్ యాత్రీలను సత్కరించేందుకు భారత వాయుసేన ఆదివారం న్యూదిల్లీలోని సుబ్రతో పార్క్లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా నలుగురు గగన్ యాత్రీలు శుభాంశు శుక్లా (గ్రూప్ కెప్టెన్), పీవీ నాయర్ (గ్రూప్ కెప్టెన్), అజిత్ క్రిష్ణన్ (గ్రూప్ కెప్టెన్), అంగద్ ప్రతాప్ (గ్రూప్ కెప్టెన్)లను రక్షణ మంత్రి రాజ్నాథ్సింగ్ సన్మానించారు.

ఈ సందర్భంగా శుభాంశు శుక్లా మాట్లాడుతూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తాను చవిచూసిన అనుభూతి గురించి వివరించారు. అక్కడి నుంచి తాను రికార్డ్ చేసిన భారతదేశం వీడియోను చూపిస్తూ, భూమి ఎగువ వాతావరణంలో ఆక్సిజన్ ఆకుపచ్చ కాంతి, నక్షత్రమయ ఆకాశం ఉన్నాయన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలను శుభాంశు శుక్లా ప్రస్తావిస్తూ, ఈ రెండు నగరాల్లో సూర్యోదయం కావడాన్ని ఐఎస్ఎస్లోని వ్యోమగాములు రోజూ స్పష్టంగా చూడగలుగుతారని చెప్పారు. ఈ గొప్ప సీన్ను వ్యోమగాములు ఒక రోజులో ఏకంగా 16 సార్లు చూడగలుగుతారని, అయినా ఏ ఒక్కసారి కూడా బోర్ కొట్టదన్నారు. కొన్ని నెలల క్రితమే అమెరికాకు చెందిన యాక్సియం- 4 మిషన్ ద్వారా శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని(ఐఎస్ఎస్)కు వెళ్లొచ్చారు. అక్కడ ఎదురైన అనుభూతిని తెలిపే క్రమంలో ఆయన ఈవివరాలను వెల్లడించారు.

**నేను సిగ్గరిని, సంకోచించే వాడిని!** "భారత వాయుసేనలో చేరిన కొత్తలో నేను సిగ్గరిని. మాట్లాడాలన్నా సంకోచించే వాడిని. నా నిర్ణయాలపై నాకే సందేహాలు వస్తుండేవి. అంతరిక్ష ప్రయాణం చేసే అవకాశం లభిస్తుందని అస్సలు అనుకోలేదు. దాని గురించి ఎన్నడూ కలలు కూడా కనలేదు. రాకేశ్ శర్మ అంతరిక్ష యాత్ర గురించి చిన్నప్పుడు కథలు మాత్రం వినేవాడిని. అటువంటి నన్ను భారత వాయుసేన ఈ స్థాయికి తీసుకొచ్చింది. నాలో ఈ గొప్ప మార్పుకు వాయుసేనే కారణం. విమానంలోని కాక్పిట్ నా గొప్ప గురువు. ఈ యూనిఫామ్కు నేను రుణపడి ఉంటాను. భారత వాయుసేనకు నా ధన్యవాదాలు. ఇక్కడ కూర్చున్న వాళ్లంతా తమతమ స్థాయుల్లో చక్కగా విధులను నిర్వర్తించి ఉంటారు. నేనూ అలాగే ఫీలవుతాను. ఏ బాధ్యతను అప్పగించినా చక్కగా నిర్వర్తిస్తాను. ఎయిర్ఫోర్స్లో చేరే ప్రతీ ఒక్కరికి ఇదే విధమైన బాధ్యతాయుత ప్రవర్తన అలవడుతుంది" అని వ్యోమగామి శుభాంశు శుక్లా చెప్పారు.

**దేవుడికి, పైలట్కు మధ్యనున్న తేడా ఏమిటో తెలుసా?!**

"నేను యాక్సియం- 4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లాను. మా మిషన్కు కమాండర్గా పెగ్గీ విట్సన్ ఉన్నారు. అంతరిక్షంలో ఏకంగా 695 రోజుల పాటు గడిపిన రికార్డు ఆమెకు ఉంది. నేను ఒకసారి ఆమెతో సరదాగా మాట్లాడుతూ,



దేవుడికి, పైలట్కు మధ్యనున్న తేడా ఏమిటో తెలుసా? అని అడిగాను. ఆమె తెలియదు అని చెప్పింది. తాను పైలట్ అని దేవుడు అనుకోడు అని ఆమెకు ఆన్సర్ ఇచ్చాను" అని శుభాంశు శుక్లా వివరించారు.

**గగన్‌యాత్రీలను చూసి భారత్ గర్విస్తోంది : రాజ్నాథ్**

గగన్ యాన్ మిషన్కు వెళ్లనున్న నలుగురు గగన్ యాత్రీలు భారతదేశానికే గర్వకారణమని రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ కొనియాడారు. ఇందుకోసం వారు చాలా కఠినమైన శిక్షణను పొందారని చెప్పారు. అంతరిక్ష అన్వేషణలో భారత్ పెట్టుకున్న లక్ష్యాల సాకారంలో ఈ గగన్ యాత్రీలు కీలక పాత్ర పోషించబోతున్నారని ఆయన తెలిపారు. గగన్ యాత్రీల టీమ్లోని శుభాంశు శుక్లా, పీవీ నాయర్, అజిత్ క్రిష్ణన్, అంగద్ ప్రతాప్ భారతమాత ముద్దుబిడ్డలని, వారిని చూసి గర్విస్తున్నామని రాజ్నాథ్ చెప్పారు. యాక్సియం-4 మిషన్ను ముగించుకొని ఆగస్టు 17న భారత్కు తిరిగొచ్చిన శుభాంశు శుక్లాకు యావత్ భారతదేశం ఘన స్వాగతం పలికిందన్నారు. భారత్ చేపట్టబోయే గగన్ యాన్ మిషన్ అనేది ఆత్మనిర్భర్ భారత్ ప్రస్థానంలో కొత్త అధ్యాయం లాంటిదని ఆయన పేర్కొన్నారు.



ఇతరులను జయించడం కన్నా, తనని తాను జయించడం చాలా కష్టం
- దాదాబాయ్ నౌరోజీ



విజ్ఞానం ఉందని గర్వించటమంత అజ్ఞానం మరొకటి లేదు.
-అబ్దుల్ కలాం



ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోండి. దాన్నే మీ జీవిత లక్ష్యం చేసుకోండి. దాన్నే ధ్యానించండి, దాన్నే కలగనండి, దాన్నే శ్వాసించండి ఇదే విజయానికి మార్గం.
- లాలా లజపతి రాయ్

# మేము హక్కు దారులం

● స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పార్టీ పరంగా వద్దు - చట్టపరంగా ఇవ్వాలి ● 18 బీసీ సంఘాల సమావేశం డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థాని క సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్టీలపరంగా ఇస్తామని ప్రతిపాదన పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వాలని ఈరోజు జరిగిన 18 బీసీ సంఘాల సమావేశం డిమాండ్ చేసింది.బి సీ రిజర్వేషన్లు విషయంలో ప్రభుత్వం ఊగిసిలాడుతుంది. గత 8నెలలుగా ఎందుకు జాప్యం చేస్తుంది. గతంలో బీహార్, జార?ండ్, తమిళనాడు ప్రభుత్వాలు అనుసరించిన విధానం ఎందుకు అవలంబించడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఏ ఒక్క విధానం సక్రమంగా లేదు. అసెంబ్లీలో బిల్లు పాస్ అయిన తర్వాత గవర్నర్ ఆమోదం పొంది, జీవో జారీ చేసి ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే సరిపోయేది. అప్పుడు ఎవరైనా కోర్టుకు వెళితే కోర్టులో గెలిస్తే ఎన్నికలు జరపచ్చు. గెలవకపోతే రాజ్యాంగ సవరణ కోసం పోరాడవలసి ఉంటుంది. అలా చేయకుండా రాష్ట్రపతి అని, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో పెట్టాలని రకరకాల వాదనాలతో ప్రజలను తప్పుతోవ పట్టించి కేంద్రంపై నెట్టి జాప్యం చేసి - ప్రజలను మైకంలో ఉంచి చివరకు పార్టీ పరంగాయని మొదటికి తెచ్చారు. ఇది సరికాదు. దీనిని ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోం.42 శాతం రిజర్వేషన్లు అమలకు అనేక ప్రత్యామ్నాయ మార్గాలు యున్నవి. వారికోసం ప్రయత్నించాలి గవర్నర్ చేత ఆర్డినెన్స్ ఆమోదింప చేసి జీవో జారీ చేయాలి. లేదా అసెంబ్లీలో మరోసారి బీసీ బిల్లు పాస్ గవర్నర్ కు పంపితే ఆటోమేటిక్ గా పాస్ చేస్తారు. అప్పుడు జీవో జారీ చేసి ఎన్నికలకు వెళ్లాలి. ఇంకా గవర్నర్ జాప్యం చేస్తే సుప్రీం కోర్టులో మాండమస్ పిటిషన్ వేయాలి. ఇవన్నీ ప్రత్యామ్నాయ పద్ధతులుగా ఉండగా మంత్రివర్గ సంఘంయని, పార్టీ పరంగా అని ఇంకా జాప్యం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య పక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహనీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఎంపరికల్ డాటా కూడా ప్రభుత్వం వద్ద వుంది %జుబౌ% కేసు సందర్భంగా 50 శాతం సీలింగ్ ఎత్తి వేసారు. కనుక మనం సుప్రీం కోర్టును ఆశ్రయించడం లో ఎంత మాత్రం తప్పులేదు. ఒకవేళ మాండమస్ పిటిషన్ గెలిస్తే అది మరో చరిత్ర అవుతుంది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది.ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు. తీసి ముందుకు వెళ్ళాలి. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే అధికారం ఎవరికి యుందనే ప్రజలకు అర్ధమవుతుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది.42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసే భాద్యత కాంగ్రెసుది. దీపీ%పై నెట్టి తప్పించుకొనే ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాదించాలి.

**నేటి సత్యాగ్రహ దీక్షా విజయవంతం చేయాలి**

42 శాతం బి.సి రిజర్వేషన్లు చట్ట ప్రకారం అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ రేపు



25.08.2025 నాడు ఉదయం 10 గంటల నుండి సత్యాగ్రహ్ దీక్షా చేపట్టాలని నిర్ణయించాం. బి.సి లు పెద్దయెత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం

**18 బి.సి సంఘాలు**

ఆర్. కృష్ణయ్య, - అధ్యక్ష్యులు - జాతీయ బి.సి సంక్షేమ సంఘం
నీల వెంకటేష్ - వర్కింగ్ ప్రెసిడెంట్ - తెలంగాణా రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం
జిల్లపల్లి అంజి - ప్రెసిడెంట్ - తెలంగాణా రాష్ట్ర బి.సి యువజన
అనంతయ్య - ప్రెసిడెంట్ - తెలంగాణా కులాల ఐక్య వేదిక
వేముల రామకృష్ణ - ప్రెసిడెంట్ - తెలంగాణా బి.సి విద్యార్థి సంఘమణికంట - ప్రెసిడెంట్ - రాష్ట్ర బి.సి ప్రజా సమితి
సి. రాజేందర్ - ప్రెసిడెంట్ - తెలంగాణా బి.సి సంఘం
రాజు నేత పొలిటికల్ నిఖిల్ పటేల్ - అధ్యక్షులు - బి.సి విద్యార్థి సంఘం గోరిగె మల్లేష్ యాదవ్ - ఛైర్మన్ - రాష్ట్ర బి.సి ఫ్రంట నిమ్మల వీరన్న - ఛైర్మన్ - ఎంబిసి సంఘ -.కృష్ణ యాదవ్ - అధ్యక్షులు- విద్యార్థి సంఘం
కూనూరు నర్సింహ గౌడ్ - అధ్యక్షులు - రాష్ట్ర బి.సి సంఘర్షణ సమితి బర్క కృష్ణ - ఛైర్మన్ - రాష్ట్ర బి.సి సేనభుపేష్ సాగర్ - ప్రెసిడెంట్ - గ్రేటర్ హైదరబాద ముత్యం వెంకన్న గౌడ్ - అధ్యక్షులు - రాష్ట్ర బి.సి విద్యుత్ ఉద్యోగుల సం టిఆర్ చంద్ర - అధ్యక్షులు -రాష్ట్ర బి.సి సంఘం నిరంజన్ - అధ్యక్షులు - ఆర్టిసి బి.సి ఉద్యోగుల సంఘం.

# చట్టపరమైన సవాళ్లు తప్పవా..?

● 42% బీసీ బిల్లు రద్దు అయ్యే ఛాన్స్ ఉందా ● మార్చి నెలలో బీసీ బిల్లుకు చట్టం చేసిన సర్కార్
● దగ్గరలోనే స్థానిక ఎలక్షన్స్ .. ఆర్డినెన్స్ ఇష్యూ అయిన 6 వారాల్లోపు అసెంబ్లీ సెషన్ పెట్టి దాన్ని బిల్లుగా పాస్ చేయాలి
● రెండవసారి అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి ఆర్డినెన్స్ రూపొందించడం ద్వారా, ప్రభుత్వం గవర్నర్ అప్రూవల్ పొందవచ్చు
● గవర్నర్ ఇప్పటికే రాష్ట్రపతికి పంపిన బిల్లు ● గవర్నర్ ఆర్డినెన్స్ను అప్రూవ్ చేస్తే, అది తాత్కాలికంగా అమలు కానీ సుప్రీం కోర్టులో చాలెంజ్ తప్పదు ● బీహార్ కేసులో 65% రిజర్వేషన్ను రద్దు చేసిన కోర్టు ● పెంచిన రిజర్వేషన్లతోటే ఎన్నికలకు వెళ్లాలని బీసీల డిమాండ్ ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో బ్యాక్వర్డ్ క్లాసెస్ బీసీ సముదాయాలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు అందించే బిల్, ఇతర రిజర్వేషన్ బిల్లులు 2025 మార్చిలో అసెంబ్లీలో పాస్ అయినప్పటికీ, ఇప్పటి వరకు చట్టబద్ధంగా అమలు కాలేదు. ఈ బిల్లులు టోటల్ రిజర్వేషన్ను 67%కు (బీసీ 42%, ఎస్సీ 15%, ఎస్టీ 10%) పెంచుతాయి, ఇది సుప్రీం కోర్టు నిర్దేశించిన 50% పరిమితిని మించిపోతుంది. దీంతో గవర్నర్ ఈ బిల్లులను ప్రెసిడెంట్కు పంపారు, కానీ అప్రూవల్ ఇంకా రాలేదు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం ముందున్న ప్రత్యామ్నాయ మార్గాలను విశ్లేషిస్తూ, బిల్ అమలుకు సాధ్యమైన అన్ని దారులను పరిశీలిద్దాం. ఇది కేవలం రాజకీయ ఉద్దేశాలకు మాత్రమే కాకుండా, చట్టపరమైన, సామాజిక న్యాయానికి అనుగుణంగా ఉండాలి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి ఆర్డినెన్స్ రూపొందించి గవర్నర్కు పంపడం ఇది ప్రభుత్వం ముందున్న మొదటి మరియు అత్యంత ప్రత్యక్ష మార్గం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 213 ప్రకారం, అసెంబ్లీ సెషన్ లేని సమయంలో గవర్నర్ ఆర్డినెన్స్ ఇస్యూ చేయవచ్చు, ఇది తాత్కాలిక చట్టంగా పనిచేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం జులై 2025లో క్యాబినెట్లో 42% బీసీ రిజర్వేషన్కు సంబంధించిన ఆర్డినెన్స్ను అప్రూవ్ ఇచ్చింది, మరియు దాని డ్రాఫ్టు గవర్నర్కు పంపింది. 2 4 7 ఇది పంచాయతీ రాజ్ యాక్టును అమెండ్ చేసి, స్థానిక ఎలక్షన్స్లో బీసీలకు 42% కోటా అమలు చేయడానికి ఉద్దేశించింది. ఈ మార్గం త్వరితంగా అమలు చేయడానికి ఉపయోగపడుతుంది, ముఖ్యంగా స్థానిక ఎలక్షన్స్ దగ్గర్లో ఉన్నప్పుడు. అయితే, ఆర్డినెన్స్ ఇష్యూ అయిన తర్వాత 6 వారాల్లోపు అసెంబ్లీ సెషన్ పెట్టి దాన్ని బిల్గా పాస్ చేయాలి, లేకపోతే అది రద్దవుతుంది. యూజర్ పేర్కొన్నట్లు, రెండవసారి అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి ఆర్డినెన్స్ రూపొందించడం ద్వారా, ప్రభుత్వం గవర్నర్ అప్రూవల్ పొందవచ్చు. కానీ సమస్య ఏమిటంటే, గవర్నర్ ఇప్పటికే బిల్లులను ప్రెసిడెంట్కు పంపారు, కాబట్టి ఆర్డినెన్స్కు కూడా అదే అభ్యంతరాలు రావచ్చు - ముఖ్యంగా 50% క్యాప్ మించిపోవడం వల్ల. ఒకవేళ గవర్నర్ ఆర్డినెన్స్ను అప్రూవ్ చేస్తే, అది తాత్కాలికంగా అమలు అవుతుంది, కానీ సుప్రీం కోర్టులో చాలెంజ్ అవుతుంది (ఉదా: బీహార్ కేసులో 65% రిజర్వేషన్ను కోర్టు రద్దు చేసింది). 10 ఈ మార్గం రాజకీయంగా లాభదాయకం, కానీ చట్టపరమైన సవాళ్లు ఎదుర్కోవాలి.

**సుప్రీం కోర్టులో మాండమస్ పిటిషన్ వేయడం**

రెండో ప్రత్యామ్నాయం రాజ్యాంగపరమైన హక్కులను ఉపయోగించి కోర్టు మార్గం. ఆర్టికల్ 32 లేదా 226 ప్రకారం, మాండమస్ రిట్ పిటిషన్ ద్వారా గవర్నర్ను బిల్లులపై నిర్ణయం తీసుకోమని లేదా అప్రూవ్ చేయమని కోర్టు ఆదేశించవచ్చు. బీసీ గ్రూపులు ఇప్పటికే ఈ మార్గాన్ని సూచిస్తున్నాయి, ముఖ్యంగా బిల్లులు గవర్నర్ ఆఫీసులో 3 నెలలకు పైగా పెండింగ్లో ఉన్నాయి. 14 ప్రభుత్వం లేదా బీసీ సంఘాలు ఈ పిటిషన్ వేయవచ్చు, తమిళనాడు వంటి కేసుల్లో గవర్నర్లు చట్టాలు ఆలస్యం చేస్తున్నప్పుడు కోర్టు జోక్యం చేసుకుంది. ఈ మార్గం చట్టబద్ధతను బలోపేతం చేస్తుంది, ఎందుకంటే కోర్టు కేస్ సర్వే (బీసీలు 56.33% జనాభా) ఆధారంగా రిజర్వేషన్ను సమర్థించవచ్చు. 11 15 అయితే, సుప్రీం కోర్టు ఇంద్రసాహ్ని కేసులో 50% క్యాప్ను నిర్దేశించింది, మరియు అసాధారణ పరిస్థితులు (ఎక్సెప్షనల్ సర్కమ్స్టాన్సెస్) లేకపోతే దాన్ని మించకూడదు. తెలంగాణ కేస్ సర్వే డేటాను కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందా అనేది అనుమానం, ఎందుకంటే బీహార్లో ఇలాంటి సర్వే ఆధారంగా 65%ను రద్దు చేశారు. 10 మాండమస్ సక్సెస్ అయితే, బిల్ అమలు వేగవంతమవుతుంది, కానీ ఫెయిల్ అయితే రాజకీయంగా ప్రభుత్వానికి నష్టం. ఇది దీర్ఘకాలిక పరిష్కారం కాదు, కేవలం ఆలస్యాన్ని తొలగించడానికి.ఇతర సాధ్యమైన మార్గాలు: పై రెండు మార్గాలతో పాటు, ప్రభుత్వం ముందున్న ఇతర



దారులు కూడా ఉన్నాయి, ఇవి రాజకీయ, చట్టపరమైన మరియు ఫెడరల్ సహకారాన్ని కలిగి ఉంటాయి: 9వ షెడ్యూల్లో ఇన్క్లూడ్ చేయడం: రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చట్టాలను చేర్చితే, అవి జ్యుడీషియల్ రివ్యూ నుంచి రక్షణ పొందుతాయి. బీసీ గ్రూపులు ఈ డిమాండ్ చేస్తున్నాయి, తమిళనాడు 69% రిజర్వేషన్ను ఇలాగే రక్షించుకుంది. 3 5 ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్తో లాబీ చేయవచ్చు, కానీ ఇది పార్లమెంట్ అమెండ్మెంట్ కావాలి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అల్-పార్టీ డెలిగేషన్ను పిఎంకు ప్రతిపాదించారు. 16 ఇది దీర్ఘకాలిక పరిష్కారం, కానీ బీజేపీ ప్రభుత్వం సహకరించకపోతే కష్టం %-% ఆగస్ట్ 2025లో సీఎం ఢిల్లీలో ప్రొటెస్ట్ చేసి బీజేపీని ఆంటీ-ఓబీసీ అన్నారు. సెంట్రల్ అప్రూవల్ కోసం లాబీయింగ్ మరియు అల్-పార్టీ సహకారం: బిల్లులు ప్రెసిడెంట్ వద్ద పెండింగ్లో ఉన్నాయి, కాబట్టి అల్-పార్టీ డెలిగేషన్ ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ను ఒప్పించవచ్చు. 8 9 ఇది రాజకీయంగా బలమైన మార్గం, కానీ బీజేపీ, బీఆర్ఎస్, ఎఐఎంఐఎం వంటి పార్టీల సహకారం కావాలి. ఒకవేళ సెంట్రల్ అమెండ్మెంట్ జరిగితే, 50% క్యాప్ను మించి అమలు సాధ్యం. సబ్-క్లాసిఫికేషన్ మరియు ఇతర అమెండ్మెంట్స్: ఎస్సీలకు సబ్-క్లాసిఫికేషన్ బిల్ ఇప్పటికే పాస్ అయింది, ఇలాంటివి బీసీలకు కూడా చేయవచ్చు. కానీ 50% క్యాప్ సమస్య ఉంటుంది.

సమగ్ర వ్యూహం అవసరం తెలంగాణ ప్రభుత్వం బీసీ బిల్ అమలు కోసం ఆర్డినెన్స్ మరియు మాండమస్ పిటిషన్ వంటి మార్గాలతో పాటు, 9వ షెడ్యూల్ మరియు సెంట్రల్ లాబీయింగ్ను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగాలి. ఇది కేవలం ఎలక్షన్ ప్రయోజనాలకు కాకుండా, కాస్ట్ సర్వే డేటా ఆధారంగా సామాజిక న్యాయానికి అనుగుణంగా ఉండాలి. ఒకవేళ ఈ మార్గాలు విఫలమైతే, స్థానిక ఎలక్షన్స్ ఓల్డ్ క్వోటాతో జరగవచ్చు, 1 ఇది బీసీ సముదాయాల్లో అసంతృప్తిని కలిగిస్తుంది. అంతిమంగా, రాజకీయ సహకారం మరియు చట్టపరమైన బలం కలిస్తే మాత్రమే బిల్ చట్టబద్ధంగా అమలవుతుంది అని గుజ్జ సత్యం తన విశ్లేషణలో పేర్కొన్నారు.

# ఊరంతా కలసి బడిని బతికించుకున్నారు

నాడు వెల వెల.. నేడు విద్యార్థులతో కళ కళ!




వరంగల్ : ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండ గ్రామస్థులు అంతా ఏకమయ్యారు. జెండాలు పక్కకు పెట్టి ఒకే ఎజెండాతో ముందుకు సాగారు. గ్రామస్తుల ఐక్యత, సంకల్ప బలంతో ఆరు సంవత్సరాల క్రితం మూతబడిన బడికి జీవంపోసి బతికించుకున్నారు. ఒకవైపు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక మూతపడే పరిస్థితిలో ఉంటే హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మాత్రం ఏకంగా అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టారు. బడిని బాగు చేసుకోవాలనే తపన, గ్రామస్తుల ఐక్యత, బడిని బాగు చేసుకున్న తీరు అనేక ప్రభుత్వ పాఠశాలలకు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే కదిలించిన ఒంటిమామిడిపల్లి గ్రామస్తుల స్ఫూర్తి, ప్రభుత్వ పాఠశాలగురించి మరిన్ని వివరాలలోకి వెళితే...

**నాడు వెల వెల.. నేడు కలకల. :** ఆంగ్ల విద్యకు ఆకర్షితులైన హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామస్తులు తమ పిల్లలను గ్రామానికి వచ్చే స్కూల్ వ్యాన్లలో పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలలకు పంపించడంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తిగా పడిపోయింది. విద్యార్థులు లేకపోవడంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను 2009 లో విద్యాశాఖ మూసివేసింది. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో నిరుపేదలకు చదువు దూరం అయ్యే పరిస్థితి వచ్చింది. దీనికి తోడు పట్టణ ప్రాంతాలకు వెళ్ళి వచ్చేందుకు విద్యార్థులు ఇబ్బంది పడేవారు. ఈ క్రమంలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ప్రోత్సాహంతో గ్రామస్తులు పార్టీలకు అతీతంగా ఒక్కతాటిపైకి వచ్చారు. పాఠశాలను కాపాడుకునేందుకు ఒక్కటిగా ముందుకు సాగారు. పాఠశాలను బతికించుకునేందుకు ఒక నియమావళిని రూపొందించుకున్నారు. ఆ నిబంధన ప్రకారం గ్రామంలోని అందరు తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాల వాహనాల్లో పట్టణ ప్రాంతాలకు పంపవద్దని నిర్ణయించుకున్నారు. ఎవరికోసం ఎదురు చూడకుండ తల్లిదండ్రుల ఆర్థిక చేయుతతో ప్రభుత్వ అనుమతి లేకున్న 2015-2016 విద్య సంవత్సరంలో పాఠశాలను పునఃప్రారంభించుకున్నారు. వారే ప్రైవేట్ ఉపాధ్యాయులను ఏర్పాటు చేసుకుని పాఠశాల నిర్వహణ మొదలు పెట్టారు. మొదటి సంవత్సరం 272 మంది విద్యార్థులతో ప్రారంభం కాగా ఇప్పుడు 512 మంది విదార్థులకు సంఖ్య చేరుకుంది. విద్యార్థులు లేక మూతబడిన ఆ పాఠశాల ఇప్పుడు విద్యార్థులతో కళకళలాడుతుంది.

**దిగివచ్చిన ప్రభుత్వాలు :** ప్రభుత్వ సహాయం లేకుండానే తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి కమిటీ వేసుకుని వారే ప్రతి నెల కొంత పరిమితిలో డబ్బులు వసూలు చేసి సొంతనిధి ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో సంఘటితంగా నిర్ణయాలు తీసుకుంటూ 2015-2016 విద్యా సంవత్సరంలో 7వ తరగతి వరకూ పాఠశాల ప్రారంభించారు. క్రమశిక్షణతో ప్రైవేట్ ఉపాధ్యాయులతో పాఠశాల పునఃప్రారంభించి నిర్వహిస్తున్న తీరుతో రాష్ట్రప్రభుత్వం స్పందించి పాఠశాలకు అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలోనే మొదటి ఇంగ్లీష్ మీడియం అనుమతి పొందిన మొదటి ప్రభుత్వ పాఠశాలగా ఒంటిమామిడిపల్లి ఘనత సాధించింది. 2017 డీఎస్సీ తరువాత ఈ పాఠశాలకు ప్రభుత్వం 9 మంది ఉపాధ్యాయులను నియమించింది. మరోవైపు కేంద్రం ప్రభుత్వం సైతం ఈ పాఠశాల నిధుల లేని సమస్యను తీరుస్తూ పీఎం-సీహెచ్ఆర్ఐ పథకంకు ఎంపిక చేసింది.

**పాఠశాల ముందు నో అడ్మిషన్ బోర్డు :** 2009లో జీరో(0) స్ట్రెంత్ తో మూతపడిన ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాల 2015- 2016 విద్యా సంవత్సరం.. 272 మంది గ్రామానికి చెందిన విద్యార్థులతో 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో ప్రారంభం అయింది. ప్రతి సంవత్సరం అప్ గ్రేడ్ అవుతూ 2018 - 2019 విద్యా సంవత్సరంలో 10వ తరగతికి చేరుకుంది. ప్రతి సంవత్సరం 100 శాతం మెరుగైన ఫలితాలు సాధిస్తూ టాప్ గా నిలుస్తోంది. ప్రతి విద్య సంవత్సరంలో బాసర ఐఐఐటిలో సీట్లు సాధించడంతో పాటు నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) కు ప్రతి విద్య సంవత్సరంలో ఐదుగురు విద్యార్థులు ఎంపిక అవుతూ వస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధిస్తుడడంతోపాటు గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న సొంత నిధి నుంచే స్వయంగా వారే వంట మనుషులను ఏర్పాటు చేసి మంచి మెనుతో రుచి సుచితో కూడిన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్నారు. దీంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 512కు చేరింది. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాఠశాల ముందు నో అడ్మిషన్ బోర్డు పెట్టారు.

**ఆ సమస్యలతో ఇబ్బందులు :**

అనేక సవాళ్లను అధిగమించి తల్లిదండ్రులు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక నిబంధనల ప్రకారం నర్సరీ నుంచి 10 వరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పాఠశాల నిర్వహిస్తారు. ప్రభుత్వం సహాయం ఆశించకుండానే సొంత నిధితో నిర్వహణ చేస్తూ సౌకర్యాలు కల్పించుకున్నారు గ్రామస్థులు. రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్న ఈ పాఠశాలకు కొన్ని సమస్యలు కూడ సవాల్ గా మారుతున్నాయి.

1. సరిపడ తరగతి గదులు లేవు. ఇరుకు గదుల్లో తరగతుల నిర్వహణ చేయాల్సి వస్తోంది.
2. ఉపాధ్యాయుల కొరత ఉండడంతో గ్రామస్థులు వేతనం ఇచ్చి ప్రైవేట్ ఉపాధ్యాయులను నియమించారు.
3. ఇరుకైన ప్రాంగణంలో నర్సరీ నుంచి 10వ తరగతి వరకు నిర్వహించడం ఇబ్బందికరంగా మారుతుంది.
4. సరిపడ క్రీడా మైదానం లేదు.
5. పాఠశాల నిర్వహణ నియంత్రణలో ఉండాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలపై ప్రభుత్వ ఉపాధ్యాయులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.
6. ప్రభుత్వ ఉపాధ్యాయుల పూర్తి సహకారం లేకపోవడం ఇబ్బందికరంగా మారుతుంది.
7.సరిపడ మూత్రశాలలు లేవు

**అనేక సవాళ్లను అధిగమించాం! :** అనేత సవాళ్లను తట్టుకొని పాఠశాలను కాపాడుకున్నమని గ్రామస్తులు చెబుతున్నారు. 'మా గ్రామంలో పాఠశాల లేకపోవడంతో అనేకమంది పేద విద్యార్థులకు చదువుకు దూరం అయ్యే పరిస్థితి వచ్చింది. 2009లో మూతపడిన పాఠశాలను పునః ప్రారంభించి నిలబెట్టేందుకు గ్రామస్థులందరం ఒక్కటిగా ముందుకు సాగాం. గ్రామస్తుల పట్టుదల సహకారంతో మేము మా బడిని బతికించుకోవడమే కాదు నేడు అనేకమందికి ఆదర్శంగా నిలిచాం. మా పట్టుదల చూసి ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి సహకరించేందుకు ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం మాకు సంపూర్ణ సహకారం అందిస్తే మా బడిని మరింత మెరుగుగా తీర్చిదిద్దుకుంటాం' గ్రామస్థుడు పొన్నాల రాజు అన్నారు.

# మాల జాతికి న్యాయం చేయాలి

ప్రొ. వి ఎల్ రాజు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్. బీజేపీ. బి. ఆర్. ఎస్. కుట్రలు చేసి చేపట్టిన ఎస్సి వర్గీకరణ తో. మాలల బౌషత్ ను దెబ్బతీసిన వర్గీకరణ అమలు అడ్డొకోకపోతే మాల జాతి కి సామాజిక బానిసత్వం తప్పదని మాలమహానాడు జాతీయ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ : డాక్టర్ : వి. ఎల్. రాజు పిలుపు ఇచ్చారు. వర్గీకరణ కు వ్యతిరేకంగా ఏర్పాటు ఐన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ కో : ఆర్డినేటర్ కమిటీ సమావేశం లో మాలమహానాడు తరుపున నేడు పాల్గొన్నారు. మనువాద దోపిడీ కుల మాఫియా రాజ్యం పైన తిరుగుబాటు చేయకపోతే... కోల్పోయిన ఉమ్మడి ఎస్సి రిజర్వేషన్ హక్కులు రక్షించికోలేమని డాక్టర్. రాజు పిలుపు ఇచ్చారు.తెలంగాణ లోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట మాలమహానాడు జిల్లా కమిటీ లు ధర్నా లు నిర్వహించాలని.. కలెక్టర్ లకు వినతి పత్రం అందచేయాలనీ.. ఈ ఆందోళన కార్యక్రమం నవంబర్ నెలాఖరు వరకూ నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. ఈ ప్రెస్ నోట్ లో మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి సంకు శ్రీనివాసులు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు జె. ఎన్. రావు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్. రాయప్ప. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా.. దేవేందరరావు పాల్గొన్నారు.

# జర్నలిజం విలువలను కాపాడుదాం... సమస్యలపై పోరాడుదాం

● టీడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేయాలి ● రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమాజంలో పడిపోతున్న జర్నలిజం విలువలను కాపాడుకుంటూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సంఘంలోని బాధ్యులంతా సమిష్టిగా ఎప్పటికప్పుడు జర్నలిస్టులకు అండగా ఉండాలని, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ నిర్మల్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య.మాట్లాడుతూ,జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నా రని, ఈ వైఖరిని ఐక్యంగా తిప్పికొట్టాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించక పోగా జర్నలిస్టులను దూషించడం,అవమానించడంలో కేసీఆర్ ను మించిపోతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా వైఖరిని మార్చుకోవాని, జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పించుకోవడం సరైంది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలని మామిడి సోమయ్య కోరారు.రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్దమవ్వాలని కోరారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి మధు, గడ్డం సత్యగౌడ్, ఉపాధ్యక్షుడు కామెర వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శి ఇప్ప సురేష్,కోశాధికారి సబ్బని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ నిర్మల్ జిల్లా కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నిర్మల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది.అధ్యక్షులుగా జగన్నాథం శ్రీనివాస్ చారి (ప్రజాదర్బార్),ఉపాధ్యక్షులుగా జాదవ్ పవన్(ఐ న్యూస్), పాతర్ల రాజు ముదిరాజ్(నేటి వార్త) కరిపే మల్లేష్ (సీనియర్ జర్నలిస్టు) కార్యదర్శి శేషగిరి రాజు(సూర్య), సంయుక్త కార్యదర్శులు ఎన్. మల్లేష్(ముద్ర), రాజేశ్వర్ గౌడ్(సూర్య), కోశాధికారిగా ఎ.శంకర్,కార్యవర్గ సభ్యులుగా బత్తుల నారాయణ, సాయినాథ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మురళీ గౌడ్, దుర్గాప్రసాద్, ఎ.శ్రీనివాస్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# ఉన్నత చదువులకు అండగా 'విద్యాలక్ష్మి'

● ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు ● పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న పీఎం ● దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోపే రుణం మంజూరు



న్యూఢిల్లీ : ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులకు ఎవరూ దూరం కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు అండగా నిలిచేందుకు కేంద్రం నిర్ణయించింది. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా సాయం అందించేందుకు పీఎం విద్యాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో మొత్తం 86 రకాల విద్యా రుణాలు మంజూరుకు ఊతమిస్తోంది. దేశంలో పేరున్న 860 విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందినవారికి ఎలాంటి సెక్యూరిటీ, గ్యారంటీలు అవసరం లేకుండానే అప్లై చేసుకున్న 15 రోజుల్లోపే రుణం మంజూరు చేసి చదువులకు సహకారం అందించనుంది. ఇంజినీరింగ్, వైద్యం, ఛార్టెడ్ అకౌంటెంట్, మేనేజ్మెంట్, హోటల్ మేనేజ్మెంట్, ఎంఎస్, ఐఐటీ, వృత్తి విద్యా, విమానయాన కోర్సులు, యూజీసీ, ఏఐసీటీఈ, ఎంసీఐ, ఇతర ప్రభుత్వ అధీకృత సంస్థలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకునే వారికి రుణాలు ఇస్తారు.తుది గడువు లేదు : దరఖాస్తు చేసుకునేందుకు పది, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితాలు, చివరిసారిగా పూర్తిచేసిన కోర్సుకు చెందిన ఉత్తీర్ణతా పత్రం, తదుపరి చదవాలనుకుంటున్న కోర్సుకు సంబంధించిన అడ్మిషన్ పత్రాలు, ఆదాయ ధ్రువపత్రం అవసరం. దరఖాస్తుకు తుది గడువు ఏమీ లేదు.ఇలా అప్లై చేసుకోండి : తొలుత పీఎం విద్యాలక్ష్మి పోర్టల్ (%www.vidyalakshmi.co.in%)లోకి వెళ్లి పేరు, ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, చిరునామాతో రిజిస్టర్ చేసుకోవాలి. సాధారణ విద్యారుణం అప్లికేషన్ ఫారం పూర్తి చేయాలి. అవసరమైన ధ్రువపత్రాలను అప్లోడ్ చేయాలి. అర్హతల మేరకు మంజూరుకు అవకాశం ఉంటుంది. రూ.4 లక్షల్లోపు మొదటి, రూ.4 లక్షలు- రూ.7.5 లక్షలు రెండో, రూ.7.5 లక్షలకు పైగా మూడో విభాగంలో అందిస్తారు. వివరాలు ఫోన్, ఈ-మెయిల్కు ఎప్పటికప్పుడు మెసేజ్ రూపంలో వస్తుంటాయి. అందుకు అనుగుణంగా ముందుకు సాగాల్సి ఉంటుంది.పూచీకత్తు అవసరం లేదు : రూ.7.5 లక్షల్లోపు ఎలాంటి పూచీకత్తు లేకుండా అందిస్తారు. అంతకంటే ఎక్కువ పొందాలంటే తప్పనిసరిగా సెక్యూరిటీ చూపించాలి.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రుణాలు ఇస్తారు.15 రోజుల్లో రుణం మంజూరు : విద్యాలక్ష్మి పోర్టల్లో అప్లై చేసుకున్న 15 రోజుల్లో రుణం మంజూరు చేస్తారు. చదువుకు అయ్యే ఖర్చులతోపాటు ట్యూషన్ ఫీజు, వసతి, రవాణా ఖర్చులను కలిపి రుణం పొందే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎలాంటి ప్రాసెసింగ్ ఛార్జీలు వసూలు చేయరు.భారత విద్యార్థులకు ఈ దేశాల్లో ఫుల్ స్కాలర్షిప్స్- ఖర్చుల బాధ్యత ప్రభుత్వాలదే!

# ఖైరతాబాద్‌లో గణనాథుడు

## శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతిగా దర్శనం

## భారీగా ఏర్పాట్లు చేసిన ఉత్సవ సమితి



**భాగ్యనగరంలో ఏటా అంగరంగ వైభవంగా జరిగే గణేష్ ఉత్సవాలకు కేంద్ర బిందువైన ఖైరతాబాద్ గణపతి భారీ విగ్రహం రూపంలో మరోసారి భక్తులను దీవించడానికి సిద్ధమవుతున్నాడు. ఈ సంవత్సరం ఖైరతాబాద్ మహాగణపతి భక్తులకు 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. ఈసారి గణపతి రూపాన్ని శ్రీ విశ్వశాంతి మహా శక్తిగా రూపొందిస్తున్నారు. మహాగణపతికి కుడి వైప ు శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి దర్శనమిస్తే, ఎడమవైపు లలిత త్రిపురసుందరి మరియు శ్రీ గజ్జలమ్మ దేవి కూడా కొలువై ఉంటారు. ఉత్సవ సమితి సభ్యులు ఈ ఏడాది గణపతి రూపాన్ని అధికారికంగా విడుదల చేశారు. భక్తులకు విశేషంగా ఆకర్షించే విధంగా రూపొందించారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఉత్సవ కమిటీలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ గణేష్ చరిత్ర గురించి తెలుసుకుందాం..**

హైదరాబాద్ లో ఖైరతాబాద్ గణేష్ ముస్తాబయ్యాడు. ఈ ఏడాది (2025) అంటే 71వ సంవత్సరం 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా విఘ్నేశ్వరుడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. స్వామి వారికి ఇరువైపులా కుడి పక్కన శ్రీజగన్నాథ స్వామి, శ్రీ లక్ష్మీసమేత హయగ్రీవ స్వామి వారు.. ఎడమవైపు లలిత త్రిపుర సుందరి, శ్రీ గజ్జలమ్మ దేవి ఉండేలా రూపకల్పన చేపారురు. ప్రతియేటా అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకల కోసం ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

### ఒక్క అడుగుతో ప్రారంభమై..

ఖైరతాబాద్ గణనాథుడికి దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది. 1954 నుంచి ఖైరతాబాద్లో గణేశ్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ప్రముఖ ఉద్యమకారుడు బాల గంగాధర్ తిలక్ ఆదర్శంగా హైదరాబాద్ నగరానికి చెందిన సింగరి శంకరయ్య 1954వ సంవత్సరంలో మొట్టమొదటి సారి ఖైరతాబాద్లో ఒక్క అడుగుతో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెబుతారు. అలా ఒక్కో అడుగు పెరుగుతూ ఈ ఏడాదికి 71 ఏళ్లు అయ్యాయి. ఎత్తు సైతం 69 అడుగులకు చేరింది. అలా మొదలైన ఈ ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది భక్తులను ఆకర్షిస్తాయి. ఈసారి కూడా శాంతి, సామరస్యం, భక్తిని పెంపొందించేలా ఉత్సవాలు నిర్వహించడానికి కమిటీ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.

హైదరాబాద్ నగరంలో వినాయక చవితి అంటేనే ప్రత్యేక గుర్తింపు ఉన్నది ఖైరతాబాద్ గణేష్ కే. దశాబ్దాలుగా భక్తులను తన వైపుకు ఆకర్షించుకుంటూ వస్తున్న ఈ గణేశుడు.. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక ఇతివృత్తం ఆధారంగా రూపుదిద్దుకుంటూ వస్తున్నాడు. ఇక 2025 వినాయక చవితికి ఆయన సరికొత్త అర్థంతో, దేశభక్తి సందేశంతో, మట్టితో తయారవుతున్నాడు.

### దశాబ్దాల చరిత్ర

ఈ ఖైరతాబాద్ వినాయకుడికి దశాబ్దాల చరిత్ర ఉంది. గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ ప్రతి సంవత్సరం సుమారు 10 రోజుల పాటు హైదరాబాద్ మహా నగరం ముఖ్యంగా ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలు మారుమోగిపోతాయి. లక్షల సంఖ్యలో భక్తులు ఖైరతాబాద్ గణేష్ దర్శనానికి విచ్చేస్తారు. ప్రతియేటా ఈ సంఖ్య పెరుగుతూనే ఉంది

### ఈ ఏడాది సరికొత్తగా..

ఈ ఏడాది ఖైరతాబాద్ గణేష్ ఆపరేషన్ సింధూర్ అనే జాతీయ స్థాయి థీమ్తో రూపుదిద్దుకుంటున్నాడు. దేశమంతా గర్వపడే విధంగా రూపొందించే ఈ విగ్రహం మానవాళి క్షేమం కోసం గణపతి జోక్యాన్ని సూచించేలా ఉంటుంది. శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి అనే పేరుతో ఉన్న ఈ రూపం దేశానికి శాంతిని, భద్రతను తీసుకురావాలన్న ఆకాంక్షను ప్రతిబింబిస్తుందని భక్తులు అంటున్నారు.

### 200 మంది కళాకారుల బృందం

విగ్రహం తయారీ కోసం దాదాపు 200 మంది కళాకారుల బృందం నిరంతరం శ్రమిస్తోంది. ఇందులో చెన్నై నుంచి వచ్చిన 40 మంది శిల్పులు, ఒడిశా నుంచి వచ్చిన మట్టి కళాకారులు, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వెల్డింగ్ బృందం, ఆదిలాబాద్కు చెందిన కళాకారులు ఉన్నారు. ఒడిశాకు చెందిన మట్టి కళాకారుడు జోగారావు మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా ఖైరతాబాద్ గణపతి విగ్రహం తయారీలో తాను భాగస్వామిగా ఉన్నానని చెప్పారు.



### ఈ ఏడాది ప్రత్యేకతలు ఇవే

ఈ సంవత్సరం వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్ గణనాథుడు 69 అడుగుల ఎత్తుతో ఉంటాడు. శ్రీవిశ్వశాంతి మహాశక్తి గణపతిగా కొలువుదీరనున్నాడు. అలాగే.. గణనాథుడి విగ్రహం 3 తలలతో నిల్చున్న భంగిమలో ఉంటుంది. అలాగే.. తలపై పడగవిప్పిన 5 సర్పాలు, మొత్తం 8 చేతులు ఉంటాయి. కుడివైపు చేతుల్లో పైనుంచి ఆయుధం, సుదర్శన చక్రం, అభయహస్తం, రుద్రాక్షమాల చూపుతూ ఉంటుంది.

### విగ్రహం దిగువ భాగంలో..

ఇక ఎడమవైపు చేతుల్లో పైనుంచి పద్మం, శంఖం, లడ్డూ ఉండనున్నాయి. అలాగే.. విగ్రహం దిగువ కుడివైపు పూరీ జగన్నాథ స్వామి, ఎడమవైపు శ్రీలలితా త్రిపురసుందరి విగ్రహాలు రూపుదిద్దుకోనున్నాయి. అంతే కాకుండా గణనాథుడి మండపానికి కుడివైపున ఉండే మండపంలో దాదాపు 25 అడుగుల ఎత్తులో శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామివారు, ఎడమవైపు ఉన్న మండపంలో శ్రీగజ్జలమ్మ కొలువు దీరనున్నారు.

### ఖైరత్నాబాద్ృ గణేష్ లడ్డూ కూడా ఘనంగానే

వినాయక చవితి లేదా గణేష్ చతుర్థి అంటే ఊరంతా పండగే. గణనాథుడు అంటే అందరి దేవుడు. విఘ్నాదిపతిగా తొలి పూజలందుకునే విఘ్నేశ్వరుడి పండుగ అంటే మామూలుగా ఉండదు. పండుగ ఎంత ఘనంగా జరుగుతుందో.. లడ్డూ కూడా అంతే ఘనంగా ఉంటుంది. ప్రతి యేటా గణనాథుడి కోసం భారీ లడ్డూను చేయిస్తారు నిర్వాహకులు. 2021 వరకు తూర్పుగోదావరి జిల్లా తాపేశ్వరం నుంచి ఖైరతాబాద్ వినాయకుడి కోసం లడ్డూను తీసుకొచ్చేవాళ్లు. ఈ లడ్డూ అనేక సార్లు గిన్నిస్ బుక్లోనూ చోటు దక్కించుకుంది. కానీ ఆ తర్వాత నుంచి స్థానికంగానే లడ్డూ తయారు చేయిస్తున్నారు.




## పర్యావరణహిత విగ్రహం.. ప్రత్యేక ఆకర్షణ



ఈసారి ఖైరతాబాద్ గణపతి విగ్రహం పూర్తిగా మట్టితో తయా రవు తోంది. ఈసారి మాత్రం పర్యావరణాన్ని దృష్టిలో ఉంచు కొని గుజరాత్ రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా తెచ్చిన బంకమట్టితో గణేశుడిని తీర్చిదిద్దుతు న్నారు. ఇప్పటికే 1,000 సంచుల మట్టి ఆర్డర్ చేశారు. ఒక్కో సంచి బరు వు 35 కిలోలు. దీనికితోడు విగ్ర హ నిర్మాణానికి 20 టన్నుల ఇను ము, వరిపొట్టు పొడి, ఇనుప మెష్, వాటర్ కలర్స్ వంటి పదార్థా లు వాడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల మాదిరిగానే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను పూర్తిగా పక్కన పెట్టారు. గుజరాత్ నుంచి తెప్పించిన మట్టి, జనపనార పొడి, గడ్డి, ఇసుక వంటి పర్యావరణహిత ముడిసరుకులను మాత్రమే ఉపయోగిస్తున్నారు. అలాగే, విగ్రహానికి రంగులద్దడానికి నీటిలో కరిగిపోయే ప్రత్యేక పెయింట్లు వాడుతున్నారు. దీనివల్ల నిమజ్జనం సమయంలో ఎలాంటి పర్యావరణ సమస్యలు తలెత్తవు.



## నిమజ్జనం సైతం భారీ స్థాయిలోనే

ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం సాధారణంగా ప్రతి ఏడాది వినాయక చవితి పండుగ తర్వాత 11వ రోజు అంటే అనంత చతుర్ధశి రోజు నిమజ్జనం చేస్తారు. ఈ సంప్రదాయం ప్రకారం చూస్తే.. 2025 సెప్టెంబర్ 6వ తేదీ అనంత చతుర్ధశి ఉంది. కాబట్టి ఆరోజే నిమజ్జనం చేసే అవకాశం ఉంది. అయితే.. ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. త్వరలో ఈ నిమజ్జన తేదీ అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది. ఈ గణేష్ నిమజ్జనం ఉత్సవాన్ని వీక్షించడానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు.

# టీమ్ ఇండియా జెర్సీ స్పాన్సర్ షిప్ నుంచి డ్రీమ్ 11 ఔట్

## ఆన్ లైన్ గేమింగ్ బ్యాన్ ఎఫెక్ట్!



భారత ప్రభుత్వం రీసెంట్గా నగదుతో ముడిపడిన ఆన్లైన్ గేమింగ్కు అడ్డుకట్ట వేసేందుకు చట్టం తీసుకొచ్చింది. అయితే ఇది క్రికెట్పైనా ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది. ప్రస్తుతం టీమ్ఇండియాకు జెర్సీ స్పాన్సర్గా ఉన్న డ్రీమ్ 11( అగ్రిమెంట్ను్సిల్ చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో టీమ్ఇండియా కొత్త స్పాన్సర్ను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మరో రెండు వారాల్లో ఆసియా కప్ టోర్నమెంట్ ప్రారంభం కావాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో డ్రీమ్ 11 ఒప్పందం నుంచి తప్పుకుంటే, ఈ గ్యాప్లోనే బీసీసీఐ కొత్త స్పాన్సర్ను నియమించుకోవాల్సి ఉంటుంది. ఆసియా కప్లో కొత్త స్పాన్సర్ పేరునే జెర్సీపై ముద్రించాల్సి ఉంటుంది. అందుకే ఈ గ్యాప్లోనే కొత్త స్పాన్సర్లకు టెండర్లు పిలవాల్సి ఉంటుంది.

అయితే టైమ్ తక్కువగా ఉన్నందున, ఆసియా కప్లోపు నయా స్పాన్సర్ దొరక్కపోతే, భారత్ స్పాన్సరర్ లేకుండానే ఆడే అవకాశం ఉంది. కానీ, దాదాపు టీమ్ఇండియాకు అలాంటి పరిస్థితి ఏర్పాడే ఛాన్సు చాలా తక్కువ. ఎందుకంటే భారత్కు స్పాన్సర్షిప్ అనగానే దేశంలోని పెద్ద పెద్ద కంపెనీలు బిడ్డింగ్ వేసేందుకు క్యూ కడతాయి. అందుకే అటు బీసీసీఐ కూడా త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు తెలుస్తోంది.

**తంలో టీమ్ఇండియా స్పాన్సర్స్**

టీమ్ఇండియాకు ఇప్పటిదాకా అనేక పెద్ద పెద్ద కంపెనీలు జెర్సీ స్పాన్సర్లుగా వ్యవహరించాయి. 2001 నుంచి 2013 ఓ దశాబ్దంపైగా 'సహారా' టీమ్ఇండియాకు స్పాన్సర్గా ఉంది

ఆ తర్వాత 2014 నుంచి 2017 దాకా 'స్టార్ ఇండియా' స్పాన్సర్గా వ్యవహరించింది2017 నుంచి 2020 మధ్యలో ప్రముఖ మొబైల్ కంపెనీ ఒప్పో స్పాన్సర్షిప్ హక్కులు దక్కించుకుంది 2020 నుంచి 2022 రెండేళ్లపాటు బైజ్యూస్ ఉండగా, 2023 నుంచి డ్రీమ్ 11 కొనసాగుతోంది

**ఆసక్తి చూపించే కంపెనీలు ఇవే!**

డ్రీమ్ 11 స్థానాన్ని భర్తీ చేసేందుకు దేశంలోని పలు బడా కంపెనీలు ఆసక్తి చూపించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆటోమొబైల్ కంపెనీలు, %ఖీవీజ+% రంగాలు టీమ్ఇండియా స్పాన్సర్షిప్ తీసుకునేందుకు ఆసక్తి చూపించవచ్చు. జెరోధా, ఏంజెల్ వన్, గ్రో వంటి ఫిన్టెక్ సంస్థలు కూడా తమ వ్యాపారన్ని విస్తరించుకునేందుకు స్పాన్సర్షిప్ రేసులోకి రావొచ్చు.

**అంబానీ, అదానీ సంస్థలు కూడా!**

వీటితోపాటు ఇక దిగ్గజ సంస్థలు రిలయన్స్, అదానీ గ్రూప్ల కూడా బిడ్డింగ్ రేస్లో పాల్గొనే ఛాన్స్ ఉంది. డ్రీమ్ 11 నిష్క్రమణను వారు ఓ అవకాశంగా ఉపయోగించుకోవచ్చు. అలాగే ఈ సంస్థలు ఇప్పటికే ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ లీగ్లో పెట్టుబడులు సైతం పెట్టాయి. ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్లోనూ తమ బ్రాండ్ పేరు వినిపించేలా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. కాగా, టాటా గ్రూప్ సంస్థ ఐపీఎల్కు మెయిన్ స్పాన్సరర్గా వ్యవహరిస్తోంది.

అయితే ఈ స్పాన్సర్షిప్ డీల్పై బీసీసీఐ నుంచి ఇప్పటిదాకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ, భారత పార్లమెంట్ చేసిన చట్టాలకు కట్టుబడి ఉంటామని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే డ్రీమ్ 11 స్థానంలో కొత్త స్పాన్సర్ వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కానీ, ఇంకా దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ రావాల్సి ఉంది.

### ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ రౌండ్ 2లో

# కోల్‌కతా రాయల్ టైగర్స్ అద్భుత విజయం

### జోరు చూపించిన సోహిల్ షా పోల్



చెన్నై : చెన్నైలో 1వ రోజు మనం కొద్దిగా మేఘావృతమైన ఆకాశాన్ని చూసినప్పటికీ, 2వ రోజు సూర్యరశ్మి తప్ప మరేమీ రాలేదు. ట్రాక్ ఉష్ణోగ్రతలు ఇప్పటికే ఎక్కువగా ఉండటంతో, డ్రైవర్లు తమ టైర్లను వేడెక్కించడం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వాటిని వేడెక్కకుండా నిరోధించడమే నిజమైన సవాలు. చెన్నైలో జరిగిన రెండవ రోజు రేసింగ్‌లో మొత్తం నాలుగు ఈవెంట్‌లతో నిండిన షెడ్యూల్ ఉంది: ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ కోసం మూడు రేసులు మరియు ఐఆర్ ఎల్ గ్రూప్ %దీ% డ్రైవర్లకు ఒకటి.

వారాంతంలో జరిగిన చివరి ఐఆర్ ఎల్ రేసులో, సౌరవ్ గంగూలీ కోల్‌కతా రాయల్ టైగర్స్‌కు డ్రైవింగ్ చేస్తున్న సోహిల్ షా, తన అద్భుతమైన పోల్ పొజిషన్‌ను కమాండింగ్ విజయంగా మార్చుకున్నాడు. ప్రారంభంలో, అతను అక్షయ్ బోహ్రా (హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్) నుండి ప్రారంభ ఒత్తిడిని తట్టుకున్నాడు. రెండు సేఫ్టీ కార్లు మరియు రెడ్ ఫ్లాగ్ ఉన్నప్పటికీ, షా ఒక లయలో స్థిరపడి, గీసిన జెండా వరకు వేగాన్ని నియంత్రించగలిగాడు. బోహ్రా అతని తర్వాత రెండవ స్థానంలో నిలిచాడు, అయితే జోన్ లాంకాస్టర్ కోయంబత్తూర్‌లో జరిగిన కఠినమైన ప్రారంభ రౌండ్ నుండి తిరిగి పుంజుకుని హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్‌కు 2–3తో తుది పోడియం స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

**ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ (ఎఫ్ 4 ఇండియన్)**

చెన్నైలో జరిగిన రౌండ్ 2 రేసులో, ఇషాన్ మాదేష్ (కోల్‌కతా రాయల్ టైగర్స్) కఠినమైన పోరాటం తర్వాత విజయానికి దూసుకెళ్లాడు. 8వ స్థానంలో తిరిగి ప్రారంభించిన ఇషాన్, అద్భుతమైన ప్రారంభంతో లైన్ నుండి బయటపడి, ప్రారంభ ల్యాప్‌లో 2వ స్థానానికి చేరుకున్నాడు. అక్కడి నుండి, అతని వేగం చాలా బలంగా ఉంది మరియు కోల్‌కతా రాయల్ టైగర్స్ డ్రైవర్ ఆధిక్యాన్ని చేజిక్కించుకోవడానికి ఎక్కువ సమయం పట్టలేదు. కానీ పోరాటం ఇంకా ముగియలేదు. వెనుక నుండి దూసుకుపోతున్న ఘాజీ మోట్లేకర్ (కోల్‌కతా రాయల్ టైగర్స్) మరియు సాచెల్ రోట్జ్ (కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు) %లా%2 కోసం పోరాడుతున్నారు. తరువాత తీవ్రమైన పోరాటం జరిగింది, ఇద్దరు డ్రైవర్లు రెండవ స్థానం కోసం తమ ప్రయత్నాలలో పరస్పరం దెబ్బలు తిన్నారు. చివరికి, రోట్జ్ సాహసోపేతమైన ఎత్తుగడ వేసి, షీర్ రేస్ క్రాఫ్ట్ ఉపయోగించి రెండవ స్థానంలో నిలిచాడు, కోల్‌కతా రాయల్ టైగర్స్‌కు 1%-%2తో ఆధిపత్యం చెలాయించేది లేదని నిరూపించాడు.

రేస్ 3లో, చెన్నై టర్బో రైడర్స్‌కు చెందిన షేన్ చందారియా పోల్ నుండి అద్భుతమైన విజయాన్ని అందించాడు. అతని వెనుక, సైశివ శంకరన్ (స్పీడ్ డెమన్స్ ఢిల్లీ) ఇషాన్ మాదేష్ (కోల్‌కతా రాయల్ టైగర్స్) నుండి నిరంతర ఒత్తిడిని తట్టుకుని రెండవ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఇషాన్ రోజులో తన రెండవ పోడియంను కైవసం చేసుకోవడంతో, అతను ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ డ్రైవర్లలో ఒకరిగా తనను తాను స్థిరపరుచుకుంటున్నాడు. పోడియం వెలుపల, సాచెల్ రోట్జ్ (కిచ్చా కింగ్స్ బెంగళూరు) జకారియా మొహమ్మద్ (గాడ్‌స్పీడ్ కొచ్చి) నుండి పి4ను లాక్కోవడానికి మునుపటి రేసులో తన ఎత్తుగడను గుర్తుకు తెచ్చే మరో ఉత్కంఠభరితమైన ఓవర్‌టేక్‌ను సాధించాడు.

వారాంతంలో చివరి ఫార్ములా 4 రేసు మరోసారి సాచెల్ రోట్జ్ సొంతం. ఫ్రెంచ్ వ్యక్తి వారాంతం అంతా తన పేస్ మరియు రేస్‌క్రాఫ్ట్‌ను ప్రదర్శించాడు మరియు రేస్ 4 కూడా దీనికి మినహాయింపు కాదు. పి%లా%3 నుండి ప్రారంభించి, రోట్జ్ ముందున్న రెండు కార్లను దాటి విజయాన్ని సాధించడానికి త్వరగా పనిచేశాడు. రోట్జ్‌ను నిలబెట్టడానికి లువివే సంబుద్ధా బలమైన పోరాటం చేసాడు కానీ చివరికి రెండవ స్థానంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. వారి వెనుక, సైశివ శంకరన్ పోడియం యొక్క చివరి దశను భద్రపరచడానికి ఒక స్వరంతో కూడిన డ్రైవ్‌ను అందించాడు.

చెన్నైలో జరిగిన రౌండ్ 2 ముగియడంతో, ఇప్పుడు దృష్టి కోయంబత్తూర్ మరియు రౌండ్ 3 కోసం కారి మోటార్ స్పీడ్‌వే వైపు మళ్లింది. స్పీడ్ డెమన్స్ ఢిల్లీ త్వరగా ఇండియన్ రేసింగ్ లీగ్‌లో ఓడించిన జట్లలో ఒకటిగా స్థిరపడింది, ప్రారంభ 2 రౌండ్లలో రెండు విజయాలు సాధించింది. అదే సమయంలో, గోవా ఏసెస్, కోయంబత్తూరులో యాక్షన్ తిరిగి ప్రారంభమైనప్పుడు బలమైన సవాలును ఎదుర్కోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో, సాచెల్ రోట్జ్ కోయంబత్తూరులో జరిగిన తీపి చేదు వారాంతం నుండి తిరిగి పుంజుకుని చెన్నైలో పోడియం యొక్క అగ్ర దశను పొందాడు. ఆ ఊపును రౌండ్ 3లోకి తీసుకెళ్లడానికి అతను ఆసక్తిగా ఉంటాడు. 2025 ఎఫ్ 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లోని మొదటి 2 రౌండ్లలో ఇషాన్ మాదేష్ ఇప్పటికే 2 రేసులను గెలుచుకున్నాడు. మొదటి 2 రౌండ్లలో మనం చూసిన దాని ప్రకారం, ఈ సీజన్‌లో ఛాంపియన్‌షిప్ కోసం పోరాడుతున్న డ్రైవర్లుగా సాచెల్ రోట్జ్ మరియు ఇషాన్ మాదేష్ ఉంటారు.

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ నుండి అన్ని ఉత్తేజకరమైన యాక్షన్‌లను మీరు జియో హాట్‌స్టార్ మరియు స్టార్ స్పోర్ట్స్ సెలెక్ట్ 2లో ప్రత్యక్ష ప్రసారంలో చూడవచ్చు.

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2025 జెకె టైర్స్, ఇంధన భాగస్వామి – నయారా ఎనర్జీ, మొబిల్1 ద్వారా పెర్ఫార్మెన్స్ మరియు బిస్లెరీ ద్వారా హైడ్రేటెడ్ ద్వారా అందించబడుతుంది.

**రౌండ్ 2 మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ – డే 1 ఫలితాలు**

కేటగిరీ విజేత రన్నరప్ 2వ రన్నరప్

ఐఆర్ ఎల్ రేస్ 1 షహాన్ అలీ మొహ్సిన్ అకిల్ అలిభాయ్ అలిస్టర్ యూంగ్

ఎఫ్ 4 ఇండియన్ రేస్ 1 సాచెల్ రోట్జే ఘూజీ మోట్లేకర్ అన్నాబెల్ కెన్నెడీ

**రౌండ్ 2 మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ – డే 2 ఫలితాలు**

కేటగిరీ విజేత రన్నరప్ 2వ రన్నరప్

ఐఆర్ఎల్ రేస్ 2 సోహిల్ షా అక్షయ్ బోహ్రా జాన్ లాంకాస్టర్

ఎఫ్ 4 ఇండియన్ రేస్ 2 ఇషాన్ మాదేష్ సాచెల్ రోట్జే ఘూజీ మోట్లేకర్

ఎఫ్ 4 ఇండియన్ రేస్ 3 షేన్ చందారియా సైశివ శంకరన్ ఇషాన్ మాదేష్

ఎఫ్ 4 ఇండియన్ రేస్ 4 సాచెల్ రోట్జే లువివే సంబుద్ధ సైశివ శంకరన్




# క్రీడా హబ్‌గా తిరుపతి

### రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చడమే లక్ష్యం.... చంద్రబాబు ప్రభుత్వంలో క్రీడా రంగానికి మంచి రోజులు.... తిరుపతిలో రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం...



తిరుమల, మేజర్ న్యూస్, ఆగస్టు 24: రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. తారకరామా స్టేడియంలో ఆదివారం అమరావతి ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. మంత్రి, శాప్ చైర్మన్ రవి నాయుడు, సినీ హీరో నారా రోహిత్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు జాతీయ జెండాతో పాటు క్రీడా జెండాను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన జాతీయ స్పోర్ట్స్ డే ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయి పోటీలను మొదటగా తిరుపతిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడారంగంలో ఎన్నో మార్పులను తీసుకురావడం జరిగిందన్నారు. క్రీడాకారులకు క్రీడా రంగానికి గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో మబ్బు దినాలు ఉండేవని కూటమి ప్రభుత్వం వచ్చాక మంచి రోజులు వచ్చాయని చెప్పారు. చంద్రబాబు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్రీడా ప్రపంచం నివేద పోయేలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ క్రీడారంగంలోనూ చాలామంది క్రీడాకారులు రాణించగలుగుతున్నారంటే ఆ రోజుల్లో చంద్రబాబు ముందు చూపు నిర్ణయాలేనని చెప్పారు. రాష్ట్రం నుండి విడిపోయిన తర్వాత క్రీడా శాఖలో అన్ని సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తిరుపతిలో క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు 30 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో తిరుపతిని క్రీడా హబ్ గా మారనున్నదని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇటీవల క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాలతో అకాడమినీ స్టేడియంలో ప్రారంభించారని గుర్తు చేశారు. గ్రామీణ స్థాయి నుండి హైస్కూల్ స్థాయి వరకు విద్యతో పాటు క్రీడలపై విద్యార్థులు ఆసక్తి కరపరిచేలా వారంతా క్రీడల్లో రాణించే అభివృద్ధి చెందేలా దృష్టి సారించాలని ప్రతి ఒక్క గ్రామంలో క్రీడా మైదానాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆగస్టు 29వ తేదీన ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ కి గుర్తుగా జాతీయ క్రీడా దినోత్సవం మన దేశంలో నిర్వహించుకోవడం జరుగుతోందని చెప్పారు. క్రీడాకారులను రాష్ట్రంలో ప్రోత్సహించేందుకు తిరుపతి నుండి రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్షిప్ పోటీలను క్రీడల శాఖ మంత్రి ఆధ్వర్యంలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్గా మార్చాలని దురసంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని మొదటగా విజయవాడ విశాఖపట్నంలో నిర్వహించాలని అనుకున్నామని అయితే క్రీడాకారులకు వసతి కల్పించడంలో ఇబ్బందులు ఉన్నందున తిరుపతి జిల్లా కలెక్టర్ ఎండి సహకారంతో తిరుపతిలో రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించుకోవడం జరుగుతోందని తమకు పూర్తి సహకారం అందిస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సినీ హీరో నారా రోహిత్ మాట్లాడుతూ మంత్రితో పాటు శాప్ చైర్మన్ ఇద్దరూ క్రీడలకు అత్యంత ప్రదరి తీస్తున్నారని, క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి పథకాలు సాధించాలని కోరారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలను తిరుపతిలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో రాష్ట్రస్థాయి కార్యక్రమాలు మాత్రమే జరిగేవని ప్రస్తుతం మన తిరుపతి జిల్లాలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ కార్యక్రమాలకు తిరుపతి వేదిక కావడం మంచి శుభ పరిణామమని పేర్కొన్నారు. పది రకాల క్రీడా ఈవిట్లను నిర్వహించబడతాయని, నూతన స్పోర్ట్స్ పాలసీని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొని వచ్చారని ఒలంపిక్స్ కామన్వెల్త్ గేమ్స్ నేషనల్ స్పోర్ట్స్ అన్నిటికీ కూడా మంచి ప్రోత్సాహకాలను అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో భాగంగా నేడు ఈ క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తోందని చెప్పారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ప్రతిభ కనపరచాలని కోరారు. శాప్ యండి గిరీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి 1300 మంది బాలబాలికల క్రీడాకారులు వివిధ జోలర్ నుంచి వచ్చారని 10 రకాల కేటగిరీలలో క్రీడాకారులు పోటీలు పడతారని గుర్తు చేశారు. ఇక్కడ విచిత్రంగా నిలిచిన క్రీడాకారులందరికి ఎప్పుడూ లేనివిధంగా ప్రైజ్ మనీ కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు అందరూ కూడా కష్టపడి ఆడాలని ప్రతి సంవత్సరం కూడా ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని స్పోర్ట్స్ పాలసీలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, శాప్ డైరెక్టర్ రజిని, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు శశిధర్, బాలాజీ, జిల్లా రవాణా శాఖ అధికారి మురళి, సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, స్విమ్మింగ్ కోచ్ ఆది, స్కేటింగ్ కోచ్ ప్రేమ్ నాథ్, నలుమూల నుండి వచ్చిన ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్ లు పాల్గొన్నారు.



సూర్య
హైదరాబాద్
సోమవారం
25 ఆగస్ట్ 2025


suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

## 'జటాధర' నుంచి సితారగా దివ్య ఖోస్లా



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అం దించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెం కట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిం చారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తా లతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటివల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. మేకర్స్ సితారగా దివ్య ఖోస్లాను పరిచయం చేశారు. బ్యూటీఫుల్ అండ్ క్లాసిక్‌గా కనిపించిన దివ్య ఖోస్లా ఫస్ట్ లుక్ అదిరిపోయింది. జీ స్టూడియోస్, ప్రేర్ణా అరోరా ప్రెజెంట్ చేస్తున్న ఈ సినిమాను ఉమే ష్ కుమార్ బన్సాల్, ప్రేర్ణా అరోరా ప్రొడ్యూ స్ చేస్తున్నారు. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో., క్రియేటివ్ డైరెక్షన్ దివ్య విజయ్. జీ స్టూడి యోస్ స్ట్రాటజిక్ విజనరీ ఉమేష్ కుమార్ బన్సాల్ మద్ద తుతో, ప్రొడ్యూసర్స్ శివిన్ నారంగ్, నిఖిల్ నందా, అర్రుణ అగర్వాల్, శిల్ప సింగాల్, కో-ప్రొడ్యూసర్స్ అక్షయ్ కేజ్రివాల్, కుస్సుం అరోరా ఈ ప్రాజెక్ట్ కు మద్దత్తు ఇస్తున్నారు. టాయిలెట్: ఎక్ ప్రేమ్ కథ, ప్యాడ్‌మాన్, పరి వంటి హిట్స్ ఇచ్చిన ప్రేర్ణా అరోరా మళ్లీ హై-కాన్సెప్ట్ సినిమాను రూపొందిస్తున్నారు. విజనరీ టీమ్, జానర్ బౌండరీలు చెరిపేసే కాన్సెప్ట్‌తో, 'జటాధర' ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ థియేట్రికల్ రిలీజ్‌లలో ఒకటిగా వస్తోంది. దేశవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న 'జటాధర' ఇండియా సినిమాలో నెక్ష్ట్ మైథాలజికల్ ఎపిక్‌గా మారబోతోంది.

## "ది గర్ల్ ఫ్రెండ్" లిరికల్ సాంగ్




నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహి స్తున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి సెకండ్ సింగిల్ అనౌన్స్ మెంట్ చేశారు. 'ఏం జరుగుతోంది...' లిరికల్ సాంగ్‌ను ఈ నెల 26న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా, చిన్మయి పాడారు. ఫీల్ గుడ్ లవ్ సాంగ్‌గా 'ఏం జరుగుతోంది...' రూపొందించారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు.

## కంటెంట్ బేస్డ్ చిత్రాలు చాలా అరుదుగా వస్తాయి -కుశేందర్ రమేష్ రెడ్డి

పొలిమేర, రజాకార్ వంటి చిత్రాలతో జాతీయ స్థాయిలో కెమెరామెన్‌గా కుశేందర్ రమేష్ రెడ్డికి గుర్తింపు వచ్చింది. ఆయన సినిమాటోగ్రఫర్‌గా పని చేసిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రం ఆగస్ట్ 29న రాబోతోంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన ఈ 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌లు మూవీపై అంచనాలు పెంచేశాయి. మరీ ముఖ్యంగా విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో కుశేందర్ రమేష్ రెడ్డి ఈ మూవీకి సంబంధించిన విశేషాలను పంచుకున్నారు.

'త్రిబాణధారి బార్బరిక్' ప్రయాణం ఎలా మొదలైంది?

'రజాకార్' చివరి షెడ్యూల్‌లో ఉన్నప్పుడు దర్శకుడు మోహన్ ఈ కథ గురించి చెప్పారు. కథ విన్న వెంటనే నాకు చాలా నచ్చింది. కథ విన్న తరువాత నా సలహాలు, సూచనలు చెప్పాను. ఎలాంటి కలర్ గ్రేడింగ్, ప్యాట్రన్ వాడితే బాగుంటుందనే రిఫరెన్సులు కూడా ఇచ్చాను. అవన్నీ కూడా మారుతి గారికి చాలా నచ్చాయి. దీంతో దర్శకుడు మోహన్, నిర్మాత విజయ్, నేను కలిసి ఈ ప్రాజెక్ట్‌ని అలా మొదలు పెట్టాం.



'త్రిబాణధారి బార్బరిక్' చిత్రీకరణ సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?

'త్రిబాణధారి బార్బరిక్' మూవీ ఎక్కువగా రాత్రి పూట, రెయిన్ ఎఫెక్ట్స్ లోనే షూటింగ్ చేశాం. వేసవి కాలంలో రెయిన్ సీజన్ ఎఫెక్ట్‌ను చూపించడం అంత సులభం కాదు. అదే మాకు పెద్ద ఛాలెంజింగ్. ఎండాకాలంలో వానాకాలాన్ని సృష్టించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది. ఈ విషయంలో మాత్రం నిర్మాత విజయ్ డేరింగ్ స్టెప్ తీసుకు న్నారు. కథ కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. మొదటి సినిమా అయినా కూడా కథ మీద నమ్మకంతో ఆయన భారీ బడ్జెట్‌ను పెట్టారు.

'త్రిబాణధారి బార్బరిక్'లో చిత్రంలోని ప్రత్యేకతలు ఏంటి?

'త్రిబాణధారి బార్బరిక్' సినిమాలో ప్రతీ పాత్రకు ఓ ప్రత్యేకత ఉంటుంది. ఒక్కో పాత్రకు సపరేట్ కలర్ గ్రేడింగ్ వాడాము. ఒక్కో పాత్ర రూపాంతరం చెందుతున్న తీరుకి తగ్గట్టుగా కలర్ గ్రేడింగ్ మారుతుంది. ఇక రెయిన్ ఎఫెక్ట్ సీన్లను చూస్తే ఎంతో సహజంగా అనిపిస్తాయి. 'తుంబాడ్', '2018' చిత్రాలకు ఏ మాత్రం తగ్గకుండా ఎంతో నేచురల్‌గా కనిపిస్తుంది.

'త్రిబాణధారి బార్బరిక్' ప్రధాన బలం ఏంటి?

'త్రిబాణధారి బార్బరిక్' మూవీకి ప్రధాన బలం కథ. స్క్రిప్ట్ విన్నప్పుడే ఈ మూవీని చేయాలని ఫిక్స్ అయ్యాను. 'పొలిమేర', 'రజాకార్' కథలు విన్నప్పుడు ఎలాంటి ఫీలింగ్ కలిగిందో.. ఈ మూవీ కథను విన్నప్పుడు కూడా అలాంటి ఫీలింగే కలిగింది. ప్రతీ పాత్రకు ఇంపార్టెన్స్ ఉంటుంది. క్లైమాక్స్‌ని ఎవ్వరూ ఊహించలేరు. ఈ మూవీకి క్లైమాక్స్ అద్భుతంగా సెట్ అయింది.

'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలోని ఆర్టిస్టులతో వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?

'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలో ఉదయ భాను గారి పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది. చాలా ఏళ్ల తరువాత మళ్లీ ఉదయ భాను గారు ఓ అద్భుతమైన పాత్రలో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ చిత్రంలో వశిష్ట గారిని సరికొత్తగా చూస్తారు.

## నాలుగు రోజుల్లో ఓజీ కంప్లీట్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సుజిత్ కాంబినేషన్ లో వస్తున్న ఓజీ సినిమా సెప్టెంబర్ 27న రిలీజ్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాను డివివి దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. పవన్‌కళ్యాణ్ అభిమాని అయిన సుజిత్ ఆయన్ను తన ఫ్యాన్స్ ఎలా చూడాలని అనుకుంటున్నారో అలాంటి సినిమాగా ఓజీ చేస్తున్నారని తెలుస్తుంది. సినిమా మేకింగ్ పరంగా టాప్ క్లాస్ అనేలా ఉంటుందట. గ్యాంగ్ స్టర్ కథతో వస్తున్న ఓజీ సినిమా షూటింగ్ మరో 4 రోజులు మాత్రమే మిగిలి ఉం దట. అది కూడా కొన్ని ప్యాచ్ వర్క్ మాత్రమే అని టాక్. ఓజీ ప్యాచ్ వర్క్.. సినిమాకు సంబందించిన 2 డేస్ కాకినాడలో షూటింగ్.. మరో రెండు రోజులు హైదరాబా ద్‌లో ప్యాచ్ వర్క్ చేస్తే గుమ్మడికాయ కొట్టేయడమే అని తెలుస్తుంది. సిని మా రిలీజ్ ఇంకా నెల్ రోజులు మాత్రమే ఉన్న ఈ టైంలో ప్రమోషన్స్ కూడా మొదలు పెట్టబోతున్నారు మేకర్స్. ఆగష్టు 27 వినాయక చవితి సందర్భంగా సినిమా నుంచి మరో సాంగ్ రిలీజ్ చేయబోతున్నారట. అది కూడా అదిరిపోతుం దని అంటున్నారు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఓజీ సినిమా మ్యూజిక్ పరంగా సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఉంటుం దట. సినిమాలో పవర్ స్టార్ స్టైలిష్ లుక్ ఫ్యాన్స్ కి పూన కాలు తెప్పిస్తుందని అంటున్నారు. ఇప్పటికే పవర్ స్టోర్మ్ సాంగ్ తో సినిమాపై హ్యూజ్ బజ్ పెంచాడు సుజిత్. ఇక నెక్ష్ట్ సినిమాను ఫ్యాన్స్ అంచనాలకు మించి ఉండేలా చేస్తున్నాడట. ఓజీ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా భారీగా జరుగుతుందని తెలుస్తుంది. ఓజీ సినిమా షూటింగ్ పూర్తైతే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా త్వరగా పూర్తి చేసేలా సుజిత్ ప్లాన్ చేస్తున్నాడట. తప్పకుండా సుజిత్ ఈ సినిమాతో తాను ఎంత గొప్ప పవర్ స్టార్ ఫ్యాన్ అని ప్రూవ్ చేసుకోవాలని చూస్తున్నాడు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి రీసెం ట్‌గా హరి హర వీరమల్లు సినిమా వచ్చింది. ఆ సినిమా తర్వాత వస్తున్న ఓజీపై అంచనాలైతే త్రాస్థాయిలో ఉన్నాయి. మరి ఈ అంచనాలను అనుకు నేలా సినిమా ఉంటుందా లేదా అన్నది చూడాలి. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కి జతగా ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తుంది.

## అవార్డ్స్ అనేవి నటీనటులకు మల్టీ విటమిన్ టాబ్లెట్స్ లాంటివి - ఏ కోదండరామిరెడ్డి

ప్రతిష్టాత్మమైన GAMA (Gulf Academy Movie Awards) అవార్డ్స్‌కు టాలీవుడ్‌లో స్పెషల్ క్రేజ్ ఉంది. దుబాయ్‌లో ఇప్పటికే నాలుగు ఎడిషన్లు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇప్పుడు 5వ ఎడిషన్ వేడుకలు ఆగస్ట్ 30న దుబాయ్‌లోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో




గ్రాండ్‌గా జరగనుంది. ఈ అవార్డ్స్ కార్యక్రమానికి టైటిల్స్ స్పాన్సర్ గా వైభవ్ జ్యువెలర్స్ సంస్థ వ్యవహరిస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో కర్టెన్ రైజర్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గామా సీఈవో సౌరబ్ కేసరి, వైభవ్ జ్యువెలర్స్ ఎండి రాఘవ్, జ్యూరీ సభ్యులు, ప్రముఖ దర్శకులు ఏ. కోదండరామిరెడ్డి గారు, బి గోపాల్ గారు, హీరోయిన్స్ ఫరియా అబ్దుల్లా, మానస వారణాసి, దక్షా నాగర్కర్, నటుడు వైవా హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా గామా సీఈవో సౌరబ్ కేసరి మాట్లాడుతూ.. "ఇది కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న ఈవెంట్ కాదు. మా నాన్న (త్రిమూర్తులు) గారికి కళాకారులపై ఉన్న అభిమానం తో గామా అవార్డ్స్ నిర్వహిస్తున్నాం. అందరి సపోర్ట్ తో ముందుకు వెళ్తున్నాం. వచ్చే ఏడాది మరింత గ్రాండ్ గా అవార్డ్స్ ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నాం. అలాగే ఇతర దేశాల్లోను గామా అవార్డ్స్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తున్నాం. దుబాయ్‌లో ఉన్న తెలుగు వారితోపాటు ప్రపంచంలోని తెలుగు వారందరినీ అబ్బురపరి చేలా ఈవెంట్ ను నిర్వహించబోతున్నాం. మా జ్యూరీ సభ్యుల సహకారంతో అవార్డు విజేతలను ఎంపిక చేశాం" అని అన్నారు. జ్యూరీ సభ్యులు, ప్రముఖ దర్శకులు ఏ కోదండ రామిరెడ్డి గారు మాట్లాడుతూ.. "ఈ అవార్డ్స్ లో భాగమైనందుకు చాలా సంతో షంగా ఉంది. నేను, బి గోపాల్, కోటి సహా పలువురు ప్రము ఖులు కూడా జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నాం. ఇలాంటి అవార్డ్స్ నటీనటులకు మల్టీ విటమిన్ టాబ్లెట్స్ లాంటివి. ప్రతి ఒక్కరినీ ఎంకరేజ్ చేసేలా ఉంటాయి. ఆగస్టు 30న దుబాయ్ లో జరగనున్న ఈ గామా అవార్డ్స్ విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నా" అని అన్నారు.

## పాన్-ఇండియా ఎంటర్‌టైనర్ 'కట్టలన్' లాంచ్



క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ మాస్ యాక్షన్ థ్రిల్లర్ మార్కో పాన్ ఇండియా హిట్ అయ్యింది. ఇప్పుడు అదే బ్యానర్‌పై ప్రొడ్యూసర్ షరీఫ్ మహమ్మద్ మరో భారీ ప్రాజెక్ట్ కట్టలన్ ను లాంచ్ చేశారు. మలయాళం, తెలుగు భాషల్లో పాన్ ఇం డియా ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ మూవీ పూజా కార్యక్రమం కొచ్చిలో అద్భుతంగా జరిగింది. బాహుబలిలో కనిపించి ఫేమస్ అయిన చిరక్కల్ కలీదాసన్ ఏనుగు పూజా కార్యక్రమంలో కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లగ్జరీ కార్లు, బైక్‌లు కూడా ఈవెంట్‌ను మరింత స్పెషల్ చేశాయి. సినిమాలోని కథలైన్‌ను దృష్టిలో పెట్టుకుని పూజా ప్రెజెంటేషన్ కూడా డిజైన్ చేశారు. ఈవెంట్‌లో యాంటోని వర్గీస్, కబీర్ దూహన్ సింగ్, రాజిషా విజయన్, హనన్ షా, జగదీష్, సిద్దిక్, పార్త్ తివారీ లాంటి స్టార్‌లు హాజరై గ్లామర్‌ని మరింత పెంచారు. సుమారు ?45 కోట్లు బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ పాన్-ఇండియన్ యాక్షన్ థ్రిల్లర్ టైటిల్ పోస్టర్ ఇప్పటికే వైరల్ అయ్యింది. డెబ్యూ డైరెక్టర్ పాల్ జార్జ్ దర్శకత్వం వహిస్తుండగా, కాంతార, మహారాజా సిని మాలతో సౌత్‌లో సంచలనం సృష్టించిన కన్నడ మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. 'మార్కో' కోసం కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్‌ని తీసుకొచ్చిన క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఇప్పుడు మరో బిగ్ కంపో జర్‌ని పరిచయం చేస్తోంది. టైటిల్ డిజైన్ కోసం జైలర్, లియో, జవాన్, కూలీ సినిమాలకు పనిచేసిన ఐడెంట్ లాబ్స్‌ని తీసుకున్నారు. హీరోయిన్‌గా రాజిషా విజయన్ నటించనున్నారు. నటీనటుల్లో తెలుగు నటుడు సునీల్, 'మార్కో'తో మలయాళంలో పాపులర్ అయిన కబీర్ దూహన్ సింగ్, వ్లాగర్-సింగర్ హనన్ షా, ర్యాపర్ బేబీ జీన్, తెలుగు నటుడు రాజ్ తిరందాసు, అలాగే సీనియర్ నటులు జగదీష్, సిద్దిక్‌లు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'ఈటీవీ విన్' హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్

'ఈటీవీ విన్' లో విడుదలైన కానిస్టేబుల్ కనకం, ఆల్ ఇండియా ర్యాంకర్స్, అనగనగా చిత్రాలు అద్భుతమైన విజయంతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ అందుకున్నాయి. ప్రతి చిత్రం రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ తో టాప్ ట్రెండింగ్ లో స్ట్రీమ్ అవుతున్నాయి. ఈ సందర్భంగా మేకర్స్ తెలుగు వినోదోత్సవం హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ని గ్రాండ్ గా నిర్వహించారు. తెలుగు వినోదోత్సవం హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ లో హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఆల్ ఇండియా ర్యాంకర్స్, అనగనగా టీమ్స్ కి అభినందనలు. కానిస్టేబుల్ కనకంతో ఈటీవీ విన్ లో భాగం కావడం ఆనందంగా వుంది. నిర్మాత సాయి బాబా గారు చాలా సపోర్ట్ చేశారు. నితిన్, సాయి గారికి థాంక్ యూ. ఒక ట్రూ ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్ తీశారు. సురేష్ బొబ్బిలి గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. డైరెక్టర్ ప్రశాంత్ గారికి థాంక్ యూ. సిరీస్ కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. పార్ట్ 2 కూడా రాబోతుంది. నెలకి 29 రూపాయిలు మాత్రమే. తపకుండా తప్పకుండా సబ్స్క్రైబ్ చేసుకోండి. ఈ సిరీస్ కి మీరు ఇచ్చిన సపోర్ట్ కి థాంక్యూ సో మచ్. ఈటీవీ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ.. హ్యాట్రిక్ సక్సెస్ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆగస్టు 29 ప్రపంచ తెలుగు దినోత్సవం. దీన్ని ఎవరు జరుపుకోవడం లేదు. ఈటీవీ విన్ సైడ్ నుంచి మేము దీనికి శ్రీకారం చుడుతున్నాం. ఇది తెలుగు వినోదోత్సవం. ఆగస్టు 23 నుంచి 29 వరకు ఈటీవీ విని కేవలం 29 రూపాయలకే సబ్స్క్రిప్షన్ చేసుకోండి. కానిస్టేబుల్ కనకం, ఆల్ ఇండియా ర్యాంకర్స్, అనగనగా ఈ సినిమాల విజయాల క్రెడిట్ దర్శక రచయితలకు నటీనటులకు, ఈ విన్ టీంకు దక్కుతుంది. ఫైర సీపై మా ఫైట్ కంటిన్యూ అవుతూనే ఉంటుంది. న్యాయంగా చూడండి. అందరి జీవితాల్ని బాగు చేసిన వాళ్ళు అవుతారు



## 'మకుటం' టైటిల్ టీజర్



వెర్సటైల్ హీరో విశాల్ ప్రస్తుతం 35వ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అప్డేట్ వచ్చింది. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి 99వ చిత్రానికి రవి అరసు దర్శక త్వం వహించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఇంత వరకు విశాల్35 అంటూ ఈ ప్రాజె క్ట్‌కు వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఇక కాసేపటి క్రితమే ఈ ప్రాజెక్ట్ టైటి ల్‌ను రివీల్ చేస్తూ టీజర్‌ను విడు దల చేశారు. విశాల్, అంజలి, దుషార విజయన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి 'మకుటం' అనే టైటిల్‌ను పెట్టారు. ఈ మేరకు వదిలిన టీజర్‌ను గమనిస్తే.. ఇది సముద్రం నేపథ్యంలో నడిచే ఓ మాఫియా కథ అని అర్థం అవు తోంది. సముద్రం లోపలి జీవరాశు ల్ని చూపిస్తూ.. చివరగా విశాల్‌ను బ్యాక్ సైడ్ నుంచి చూపించారు. 'మకుటం' చిత్రంలో విశాల్‌ను సరికొత్తగా చూపించబోతోన్నారని అర్థం అవుతోంది. 'మకుటం' టైటిల్ టీజర్‌లో జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన ఆర్ఆర్ అద్భుతంగా ఉంది. ఈ మూవీకి ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తు న్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరి స్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇతర వివరాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు.

## 'బ్యాడ్ గాళ్స్' నుంచి పాట విడుదల

నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్ ముఖ్య తారాగణం తో '30 రోజుల్లో ప్రేమించడం



ఎలా' సినిమా తో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ మున్నా ధులిపూడి దర్శకత్వంలో వస్తున్న మరో ఎంటర్టైనర్ చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మాతలు. 'బ్యాడ్ గాళ్స్' చిత్రం నుంచి 'ఇలా చూసుకుంటానే' మెలోడీ పాటను రానా దగ్గుబాటి తన సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా విడుదల చేశారు. పాట విని అద్భుతంగా ఉంది అని కొని యాడారు. అనూప్ రూబెన్స్ సంగీతంలో విడుదల అయినా 'ఇలా చూసుకుం టానే' పాటను ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందించగా సిద్ శ్రీరామ్ పాడారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ... "మా 'బ్యాడ్ గాళ్స్' చిత్రంలో మొదటి పాట 'ఇలా చూసుకుంటానే' ను రానా దగ్గుబాటిగారు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది అద్భుత మైన మెలోడీ పాట. 'నీలి నీలి ఆకాశం' పాట సీక్వెల్ గా అంతకన్నా గొప్పగా ఉంటుంది. ఈ పాట అంతా జమ్మూ కాశ్మీర్ మరియు మలేషియా ప్రకృతి అం దాలలో చిత్రీకరించాము. అనూప్ రూబెన్స్ అద్భుతమైన భాణీ అందిస్తే సిద్ శ్రీరామ్ తన గాత్రంతో ప్రాణం పోశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044